శ్రీవేమన గ్రంథాలయము
తేలప్రోలు

రాజ్యాంగకరదీపిక.

శ్రీ వేమన గ్రంథాలయము,
తేలప్రోలు.

అనువాదకుడు:
మల్లాది శివరామశాస్త్రి.

1935

సౌభాగ్య ముద్రాక్షరశాల, బెజవాడ.

సర్వస్వామ్య సంకలితము. రు 0–10–0

ఈ గ్రంథములకు:

మల్లాది రామచంద్రశాస్త్రి,

కనకవల్లి

పెనమకూరుపోస్టు, (Via) వుయ్యూరు,

(కృష్ణాజిల్లా)

అని వ్రాయవలయును.

మొదటికూర్పు

1000 ప్రతులు.

TPLA 129 B113

III

తొలిపలుకు.

రాజ్యాంగ కరదీపిక అను నీ గ్రంథము తొలుత గుజరాతీ భాషయందు "ఆటలుంతో జాణజో" అను పేరున శ్రీయుత నరహరిదాస్ పరీఖుగారిచే రచింపంబడినది. దానిని సుప్రసిద్ధ హిందీ కవిపుంగవులును బహుగ్రంథ రచయితలును అగు పండిత రామనరేశ త్రిపాఠీగారు హిందీలోనికి తర్జుమా చేసిరి. హిందీయందీ గ్రంథమునకు "ఇత్ నా తో జానో" అను నామకరణము చేయంబడినది.

రాజ్యాంగ కరదీపిక పై గ్రంథమునకు ఆంధ్రానువాదము. జనసామాన్యమునకు సాధారణ రాజ్యాంగ జ్ఞానము నొదవించు పెక్కు హంశము లిందుండుటచే "రాజ్యాంగకరదీపిక" అను పేరెంతయు యీ చిన్నిపొత్తమునకు తగియుండు నను కొందరు పెద్దల సూచనపై దీనికీ పే రుంచితిని.

సుప్రసిద్ధులగు శ్రీ దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారెంతయు దయతో పీఠికను వ్రాసి నా యీ గ్రంథమునకు మిక్కిలి గౌరవమును కలుగంజేసినారు. వారికి మిగుల కృతజ్ఞతతో వినయ వినమిత ప్రణుతు లర్పించుచున్నాను.

నాయందలి ప్రేమాతిశయమున నీ గ్రంథ ప్రకటనకు తోడ్పడిన వారికిని, ముద్రణశాలాధిపతులగు శ్రీ దేశరాజు సూర్యనారాయణ పంతులుగారికిని మిక్కిలి కృతజ్ఞుడను.

కనకవల్లి,
8—8—35. } మల్లాది శివరామశాస్త్రి.

అభిప్రాయములు.

—:0:—

"చి॥ మల్లాది శివరామశాస్త్రి వ్రాసిన "రాజ్యాంగ కరదీపిక" అను ఆంధ్రీకరణమును చదివితిని. ఇది హిందీ నుండి అనువాదితమైనను భాషాంతరీకరణము భావము, సాంప్రదాయము చెడకుండ భవ్యముగా చేయఁబడినది. పాఠకులకీపుస్తకము స్వతంత్రరచనగా కన్పట్టును. పదమూడుసంవత్సరముల ప్రాయముగల ఆంధ్రబాలుఁడు భారతజాతీయ భాషయగు హిందీని నేర్చుకొని అనువాదము నాంధ్రసాంప్రదాయానుగుణ్యముగా వ్రాయఁగల్గుటవలన హిందీభాష యెంత తేలికైనదో తెలుఁగువారలకు తేటతెల్లము కాఁగలదు.

ఈ బాలగ్రంథకర్త హిందీనుండి ఉచ్చభావములుఁగల గ్రంథములను ఆంధ్రీకరించుటయేగాక తెలుఁగుభాషయందలి మాధుర్యమునుసైతము హిందీవారలకు రుచిఁజూపి ఆంధ్రమాతకు సేవచేయ భగవంతుడు ఆయురారోగ్యైశ్వర్యముల నిచ్చి బ్రోచుగాక!"

బెజవాడ, గాంధినగరము, హిందీవీధి ౧౬-3-3౫ } పీసపాటి వెంకటసుబ్బారావు, హిందీ ప్రచారకుడు.

"శ్రీ వల్లాది శివరామశాస్త్రిగారు రచియించిన "రాజ్యాంగకరదీపిక" అను చిన్నపుస్తకము చదివితిని. చక్కగానున్నది. ఇట్టి గ్రంథములు తెనుగుననుండుట అత్యంతావశ్యకము. ఇంకను ఇట్టి గ్రంథములు తెనుగున అనువదించి భాషాసేవచేయుటకు ఈశ్వరుడు వీరికి ఆయురారోగ్యముల నిచ్చుగాక!"

బెజవాడ,
4—3—35

దిగవల్లి వేంకటశివరావు.

2A



శ్రీయుత మల్లాది శివరామశాస్త్రి

20



బ్రహ్మశ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు.

వీరికి యీకృతి

భక్తిపూర్వకసమర్పణము.

2D

౧

పీఠిక.

"వర్తమానయుగము రాజ్యాంగయుగము. సకలవ్యవహారములు రాజ్యాంగాధీనములు. చదువులు, వృత్తులు, వ్యాపారము, పరిశ్రమలు, సాంఘికాచారములు, పాడిపంటలు, మతవ్యవహారములు రాజ్యాంగాధీనములు. ఒక కాలమునందు మతాధీనములైన మానవధర్మ స్వాతంత్ర్య వ్యవహారము లన్నియును వర్తమానమున రాజ్యాధీనములైనవి. మతములకును, రాజ్యాంగములకును ప్రవర్ధమానమైన ఘోరసంరంభమునందు మొదటను మతములకు విజయము కలిగినను కాలక్రమమున మతములకు పరాజయము రాజ్యాంగములకు విజయము సమకూరినది. మతావేశమునను మతాచార్యులు, రాజ్యాధికారులు మానవధర్మమునకు కలుగజేసిన క్రూరకార్యములు మానవధర్మాభ్యుదయమునందు విషాదాధ్యాయములు. పూర్వము మతాధికారములకు నిలయములైన రష్యా, జర్మని, ఇటలి, తుర్కీ మొదలగు రాజ్యములందు వర్తమానకాలమున మతాధికారధ్వజమున కవరోహణమును, రాజ్యాధికారధ్వజమున కారోహణమును కలిగినది. ప్రజా స్వపరిపాలనము, వోటుల హక్కు, వోటుల వ్యాపకము సామాన్యప్రజలకును రాజ్యాంగ పరిజ్ఞానము నవసరముచేసినవి. అజ్ఞాతమైన మత మీమాంసకన్నను, సుజ్ఞాతమైన రాజ్యాంగ

మీమాంస వర్తమాన ప్రపంచ పరిస్థితులందు సకలజనుల కును అత్యంతావసరము.

మల్లాది శివరామశాస్త్రిగారి హిందీభాషానువాద గ్రంథ మగు రాజ్యాంగకరదీపిక కొంతవరకీ ప్రయోజనమును సమకూర్చగలదు.

సుపరిపాల నము-స్వప రిపాలనము

రాజ్యాంగములందు రాజ్యసిద్ధాంత ప్రయోగ విచారము గహనవిషయము. ప్రపంచమునందు ధర్మరక్షణమునకు సకలవిధ రాజ్యాంగములందును దండనీతి సాధనముగ పరిణమించినది. రాజ్యాధికార నిర్వాహకులు నియంతలైనను, ప్రజాప్రతినిధులైనను, నిరంకుశులైనను స్వాధికార నిర్వహణమునకు దండనీతి శరణ్యముగానున్నది.

నిరంకుశాధికారము సుపరిపాలనస్వరూపమును దాల్చుటకును, సుపరిపాలనము స్వపరిపాలన పరిణామమును పొందుటకును స్వపరిపాలనము ప్రజాసత్వ పరిపాలనరూపమును దాల్చుటకును సంప్రాప్తములైన సమరవిప్లవములు వర్ణనాతీతములు. రాజ్యాధికారు లధికారరక్షణమున కాయుధధారణమును, తన్మూలమున ప్రజాపీడనను వ్యాపింపజేయుచు దేశభక్తి వ్యాజమున వర్తమానకాలమున కలుగజేయుచున్న సంక్షోభము భయంకరమై ప్రళయరూపమును దాల్చుచున్నది. స్వాతంత్ర్యములేని పరాధీన రాజ్యములందీప్రళయమున కాద్యంత

ములు కనుపడకున్నవి. భరతవర్షమును పారతంత్ర్య దుఃఖ వేదననుండి కాపాడుటకు జాతీయమహాసభ స్థాపింపబడినది. గతించిన 50 రేండ్ల నుండియును భరతవర్ష స్వాతంత్ర్య సంరంభమునందు భారతీయ నాయకానుచరు లనుభవించిన కష్టము లీగ్రంథమునందు తెలుపబడినవి. సుప్రసిద్ధ దేశభక్తులు దాదాభాయి, తిలకు, గోఖలే, సి.ఆర్. దాసు, బిసెంటు, నెహ్రూ మొదలగు మహానుభావులు దేశమోక్షమునకై చేసిన సేవను దేశసేవా పరాయణులందరు ననువర్తించుట ధర్మము. కాంగ్రెసు 1885 వ సంవత్సరమున ప్రారంభమై చిరకాలము సక్రమాందోళన సాధనమున సంరంభముసలిపి నిరాశను చెందినది. గతకాలమునందు మార్లే- మింటో, మాంటుఫర్డు, హోరు, విల్లింగ్డను సంస్కరణములు జరిగినను నిరంకుశ ప్రభుత్వమునందు మాత్రము పరివర్తనము కలుగ లేదు. కాంగ్రెసుచరిత్రయందును, భరతవర్ష చరిత్రయందును గాంధియుగము నవయుగము. గాంధి నాయకత్వము క్రింద కాంగ్రెసు కార్యవిధానము సక్రమాందోళనమునుండి ప్రత్యక్షాచరణమునకు మరలినది. గాంధి సంకల్పించిన సహాయనిరాకరణోద్యమము స్వరాజ్యమును సాధ్యముచేయకపోయినను ప్రజలకాత్మశక్తి, విశ్వాస, గౌరవములను కలుగజేసినది.

సహాయ నిరాకరణము

బ్రిటిషుప్రభుత్వము భరతవర్షమునందు స్థాపించిన భావదాస్యమును క్రియాదాస్యమును ప్రజలను నిర్వీర్యులను చేసినది. పండితపామరులకు జీవయాత్రకు పరావలంబనము శరణ్యమైనది. ...

ములు, న్యాయస్థానములు, శాసనసభలు, ఉద్యోగములు, బిరుదములు ప్రజలను పరధర్మావలంబులను చేసినవి. ప్రజల కాత్మశక్తి యడుగంటినది. నిర్మాణశక్తి నశించినది. సకలవ్యవహారములందును పరావలంబనము శరణ్యమైనది. ప్రజల నావరించిన విషాదస్థితియందు స్వయంసహాయము ప్రజాప్రబోధమునకు శరణ్యమైనది. గాంధిమహాత్ము డుపక్రమించిన సహాయనిరాకరణోద్యమమునకు స్వయంసహాయము కీలకము. ధర్మారసిద్ధికి సత్య, సంయోగ, సాహచర్య, సహాయములు సాధనములు. సత్యాధారమైన సహాయ నిరాకరణ యోగము సహజముగ నసత్యనిరాకరణమునందు పరిణమించుట ప్రకృతిధర్మము. అసహజమైన పారతంత్ర్య పాశబంధములను నిర్మించి రక్షించిన నిరంకుశ ప్రభుత్వమునకును, స్వాతంత్ర్య ప్రియత్వమునకును సత్యమైన సహాయ మసాధ్యము. గాంధిమహాత్ముడు నిత్యమైన ప్రకృతిధర్మమును ప్రకృతి వ్యవహారములందు బ్రయోగించి మానవజీవితమునందు ధర్మప్రతిష్ఠకు అపూర్వమైన శక్తిని కల్పించి భారతీయుల కాత్మవిశ్వాసమును కలుగజేసెను. ప్రపంచపరిణామమునందు ధర్మాధర్మ సంరంభమునందు హింసాత్మకమైన పశుబలసాధనమునకు బదులు, అహింసాత్మకమైన ధర్మబలసాధనమును సాధ్యము చేసినవిధము ధర్మపరిణామమునందు దివ్యపర్వము.

త్యాగసాధ్యమైన సహాయనిరాకరణోద్యమము బ్రిటిషుప్రభుత్వమునకు సంభ్రమమును కలుగజేసినది. వేలమంది స్త్రీ[illegible]లు వృత్తులను, బిరుదములను, విద్యాలయము

లను, భోగములను విసర్జించి త్యాగపరాయణులై కారా గృహవాసమును స్వీకరించిరి. భారతీయులవలంబించిన ధర్మ ప్రవృత్తి బ్రిటిషుప్రభుత్వమునకేగాక ప్రపంచమునకంతకును పరమాశ్చర్యమును కలుగజేసినది. భారతీయులవలంబించిన సహాయనిరాకరణ సాధనము ప్రపంచమునందు పరదేశపండితులకును, ప్రశంసాపాత్రమైనది. మానవస్వాతంత్ర్య సంరంభమునందు సహాయనిరాకరణము నవీనప్రతిష్ఠను బడసినది. కాంగ్రెసుచరిత్రయందు గాంధీయుగము ప్రజలకపూర్వమైన శక్తి, విశ్వాసములను సమకూర్చినది. భారతీయుల శక్తి, సామర్థ్యములు నిర్మాణకార్య విధానమునకు వినియోగపడినవి.

నిర్మాణకార్య విధానము

హిందూస్థానము నావరించిన పారతంత్ర్యము భారతీయులకు సకలవిధముల నిరర్థకులను చేసినది. దేశమునందు హిందూమహమ్మదీయ మత భేదములు, వర్ణాశ్రమధర్మ భేదములు, నల్ల, తెల్ల జాతిభేదములు, అంటరానితనము ప్రజల సంయోగమును దుర్లభమును చేసినవి. విదేశవ్యాపార పరిశ్రమలు, పారతంత్ర్యము దేశమును దరిద్రగ్రస్తమును చేసినవి. ప్రజలయందు సంయోగ సాహచర్యములును, కార్యపరత్వమును ప్రబలుటకు కాంగ్రెసు నిర్ణయించిన నిర్మాణకార్యవిధానము సకలవిధముల తగియున్నది. స్వదేశదీక్ష, విదేశవస్తు బహిష్కరణము, ఖద్దరు ధారణము, అస్పృశ్యతా నివారణము, హిందూమహమ్మదీయ సంయోగము, కాంగ్రెసు సభ్యత్వము [illegible]నవు.

శ్రీ వేమన గ్రంథ
నిలయము

ధర్మబలమును, అంగబలమును సమకూర్చినవి. భారత రాజ్యాంగ కరదీపికయందీ స్వరాజ్యాది విషయములు చక్కగ చర్చించి వివరింపబడినవి.

ఈ గ్రంథమునందు స్వరాజ్యాంగములైన గ్రామపంచాయతులు, స్థానికసంస్థలు, పురపాలకసంఘములు, న్యాయస్థానములు మొదలగు సంస్థలు స్వరాజ్య సాధనములుగాగల విధము చక్కగ తెలుపజడినది. ప్రజలు పన్నులభారము క్రింద క్రుంగి కృశించుచున్న విధము, కాంగ్రెసుచరిత్రలో స్వరాజ్య సంరంభమునందు ప్రపంచలక్ష్యము నాకర్షించిన సత్యాగ్రహోద్యమ చరిత్ర, యిందు సంక్షేపముగ తెలుపబడినవి.

రాజ్యాంగపరిజ్ఞానమును బడయగోరెడి ప్రజాసామాన్యమునకు రాజ్యాంగకరదీపిక వినియోగపడగలదు. భారత రాజ్యాంగ కరదీపికను హిందీనుండి శ్రీ మల్లాది శివరామ శాస్త్రిగారు ఆంధ్రీకరించిరి. శివరామశాస్త్రిగారు పసివాడయ్యును భక్తిశ్రద్ధలతో రచించిన గ్రంథ మాంధ్రుల యాదరణ పోషణములను బడయుటకు భగవదనుగ్రహము కలుగుగాక!

దుర్గావిలాస్,
బెజవాడ,
31—7—35.

కా. నాగేశ్వరరావు.

VII

విషయసూచిక

1.	పరిపాలనాక్రమ వికాసము	1
2.	పరతంత్ర పరిపాలనము	6
3.	భారతజాతీయ మహాసభ—౧	9
4.	భారతజాతీయ మహాసభ—౨	19
5.	సహాయనిరాకరణము	33
6.	స్వదేశీ	40
7.	జాతీయవిద్య	49
8.	అంటరానితనము	53
9.	హిందూమహమ్మదీ యైక్యత	58
10.	స్వరాజ్యము	65
11.	గ్రామపంచాయతి	69
12.	పురపాలకసంఘములు, స్థానికసంస్థలు	76
13.	పన్ను	85
14.	కోర్టులు పంచాయతీదారులు	98
15.	భారతదేశ దుర్దశకు హేతువేమి?	116
16.	అనుబంధము	
	భారతజాతీయ మహాసభ – 3	

VIII

"సీ॥ దశసింహబలుడైన దౌష్యంతి పేరున
దేశరాజంబునా దేజరిల్లె
హిమగిరి, వింధ్యాద్రి ప్రముఖపర్వతములన్
దుర్గవప్రంబులతో రహించె
భాగీరథీ సింధు ప్రభృతి మహానదీ
పరిఖాసమేతమై పరిఢవిల్లె
చంద్రగుప్తాశోక చక్రవర్తులబోలు
ప్రభువతంసుల యశఃపటిమ జెలగె

గీ॥ రత్నగర్భయై పరదేశరాజ్యతృషిత
జైత్రులకు తావొసగి తాను శ్రమఁకోర్చె
కలిమిలేముల సమ బుద్ధిగాంచనేర్చె
భారతము నీస్వదేశ మీపాటియైన
దేశమునుఁగూర్చి తెలియుమో దేశవాసి."

—శ్రీవతి జ్ఞానాంబ.

(

రాజ్యాంగకరదీపిక.

పరిపాలనాక్రమవికాసము

ఆదిమ మనుష్యు లడవి మృగముల వలె ననా యాసముగా దొరకిన దానితోనే తమ దినముల వెళ్లదీయు చుండెడి వారు. ఇటుల కొంత కాలము జరిగిన పిమ్మట వారు ధాన్యము, కూరలు, ఫలములు, యుత్పత్తిజేయుటకు వ్యవసాయము జేయదొడఁగిరి. వ్యవసాయము జేయుట దెలిసికొన్నదాదిగ వారు గుంపులు గుంపులుగ నివసింప మొదలిడిరి. వారిటుల సమూహములుగా నుండుటవలన నొకవ్యక్తికి జేయనలవి గానటువంటియు, నొకసంఘముచే చేయబడునటువంటియు పను లనేకములు జేయసాగిరి. సముదాయమున తగవులుపుట్టుట మంచిదిగాదు. కాన తగవులు జనింపకుండుటకును, ఒకివేళ తగవే సంభవించుచో తన్నివారణమునకును, కొన్ని నియమములును, చట్టములును కావలయును. ఈవిధముగ సంఘమును నడపుటకును, అవసరమగు నియమము లొనర్చి అమలుజరిపించుటకును కొన్ని యేర్పాట్లు చేయవలసి వచ్చెను. సాంఘిక కట్టుబాట్ల నొనర్చియమలు జరిపించు యధికారము లచ్చటచ్చట కొందరు పెద్దల కీయబడెను. ఆ యధికారములను పొందినవారే రాజులని

పిలువబడజొచ్చిరి. ఇటులనే కొన్నికొన్నిచోట్ల సంఘమందలి విద్యా వయో వృద్ధులకును, యోగ్యులగువారికిని, సంఘసంరక్షణాట పనులీయఁబడెను. ఈ విధముగ రాజ్యతంత్రము ప్రారంభమయ్యెను.

ఆదిని ప్రజాభిమతముపైననే రాజ్యవ్యవస్థ ప్రారంభమయ్యెను. కాని సంఘాధికారమంతయు నొక్కని జేతనే యుండుచో నాతడు సంఘములోని యందరకంటెను స్వేచ్ఛాచారి యగును. రాజు మంచివాడైనను నాతని కుమారుడసమర్థుడును, యవివేకియు గావచ్చును. అటులనే యగుచో నాతడు రాచకార్యముల జక్కబెట్ట జాలడు. ఒకవేళ రాజు స్వేచ్ఛాచారియే గాక అత్యాచారి గూడనైన యెడల ప్రజాభిమతమునకు విరుద్ధముగ ప్రవర్తింపగలడు. బలముగల ప్రజలు రాజుయొక్క స్వేచ్ఛాచార యత్యాచారములు ప్రబలినపుడు వారల దమయాజ్ఞలలో నుంచుకొన గలిగిరి కాని ప్రజ బలహీనులైనచోట రాజులు వారల నడచిపట్టి రాజ్యాధికారమంతయు తామే యుంచుకొనిరి. ఇట్లే రాజ్యమందనేకులు తమ తమ బల నైపుణ్యాదులచే పెద్దపెద్ద జమీందారులై యల్పమతులగు వారల దమ పొలము పనుల జేయ బలాత్కరింపసాగిరి. జమీందారులవద్ద నీవిధముగ నేర్పడిన పలువురు పనివాం డ్రుండుటచేతను, వారుకూడ నేదోవిధమగు కొంత బలముగలవారగుటచేతను, రాజునకీ జమీందారులతోగలసి ప్రవర్తిపవలసివచ్చెను. ఈ విధముగా మిక్కిలి

యవకాశములు చిక్కుటచే జమీందారులు యుద్ధములలో ప్రవీణులైరి.

రాజునకీ ప్రాకార మొక సేనానాయకసంఘ మేర్పడెను. ఈ జమీందారులు రాజకీయములందు భాగస్వాములై రాజాధికారమునకు బలమునకు నంకుశరూపులైరి. అనేకస్థలములలో కేవలము రాజుయొక్క యధికారమే సాగుచుండెను. రాజు చనిపోయినపిమ్మట వాని పెద్దకుమారుడు రాజగుచుండెను. దీనినే "రాజ పరిపాలన" మందురు. రాజు తన సామంతులతోను, సేనానాయకులతోను, హెచ్చుగా నాలోచించి వారిసలహా ననుసరించియే రాజ్యము జేయుచుండెను.

సేనానాయకు లెల్లరు విరోధులై యెదిరించినయెడల తాను వారల నడపజాలడు. కాన సాధారణముగా రాజు సేనానాయకులకు ప్రీతిపాత్రుడుగా నుండుటకు సదా యత్నించుచుండెను. రాజు స్వేచ్ఛాచారియై యెవరిసలహాను సరకు గొననపుడు దేశమునం దసంతృప్తి గలిగి రాజుయొక్క బలమునకు భంగముకలుగుచుండెను. సామంతులు బలముగలవారగునపుడు వారికి రాజు ప్రభుత్వము స్వీకరింప నవసరము లేకుండెను. సామంతులే, దామందరునుగూడి, రాచకార్యముల జక్కబెట్టుచుండిరి. ఈవిధమగు రాజ్యపాలనమునే "సామంత పరిపాలన" మందురు.

ప్రజలు బలవంతులై యితరుల యధికారమునకు లొంగియుండని స్థానముల, పైన జెప్పినరీతి, సంఘములోని

వివేకయుతులగు విద్యావయోవృద్ధులయు, అనుభవశాలురై నట్టియు పెద్దల హస్తగతమై రాజ్యవ్యవస్థ యుండెడిది. దీనినే "వృద్ధపరిపాలన" మందురు.

కాని కొంతమందికి వృద్ధులు నచ్చరు. రాజ్యపుటేర్పాటులు మన హితముకొరకగుటచేతనే వాని యధీనమున మన ముంటి మనియు మన యిష్టమున్నవానినే రాజ్యపు పనుల చక్కజేయ నియమింప వలెననియు, మనచే నియమితుడైన నియుక్త హస్తగతమై రాజ్యవ్యవస్థ యుండవలెననియు, కొందరుద్దేశపడి యుందురు. ఇందువలన నవసరమైనపుడెల్ల తమలోనుండి యోగ్యుల నెన్నుకొన మొదలిడి వారికి రాచకార్యముల నప్పగించియుందురు. ఈపాలనా విధానమే "ప్రజాపరిపాలన" మని చెప్పబడుచున్నది.

ఈవిధమగు ప్రజాపరిపాలన పద్ధతి అమెరికా సంయుక్త రాష్ట్రములలోను స్విడ్జర్లాండులోను మరికొన్ని విదేశములందును వాడుక యందున్నది. పూర్వము వృద్ధపరిపాలన పద్ధతి గ్రీసుదేశములోని చిన్నచిన్న పట్టణములం దమలులో నుండెను. ఇంగ్లండులో నిప్పటి రాజ్యపరిపాలన విధానము ననుసరించి రాజును (King) సామంతులును (House of Lords)సర్వసాధారణ ప్రజలును (House of Commons) పరిపాలనయందు భాగము తీసికొందురు. కాని యందరి కంటెను సర్వసాధారణ ప్రజల యధికార ప్రభావ మెక్కువ. రాజ్యపరిపాలన పద్ధతికి భరతఖండములోని స్వదేశసంస్థానముల

నుదాహరణముగా తీసుకొనవచ్చును. కొన్ని సంవత్సరముల క్రిందట రష్యాలోకూడ నీరాజ్యపాలన పద్ధతియే యమలునందుండెను. పైన పేర్కొనిన పాలనావిధానములు భారతవర్షమున భిన్నభిన్న స్థానములందమలుపరుపబడుచుండెడివనియు, హిందువులందు మాత్రి మెక్కువగా వృద్ధపరిపాలనమే యాచరణలో నుండెడిదనియు చరిత్రకారులు చెప్పుచున్నారు.

పరతంత్ర పరిపాలనము

భారత వర్షమున పైనజెప్పిన రాజ్యపద్ధతులుగాక మరొక క్రొత్తపద్ధతి యమలు జరుగుచున్నది. భరతఖండ మున నాంగ్లప్రభుత్వ పాలనమున్నదని చెప్పుచున్నాము. రాజు, సామంత, సర్వసాధారణప్రజల వల్ల నింగ్లండు దేశ రాచ కార్యములు చక్కబెట్ట బడుచున్నవని పైన చెప్పబడియున్నది. ఈముగ్గురియొక్క సమ్మిళిత సంస్థయగు పార్లమెంటు ద్వారా నచటి రాచకార్యములు నిర్వహింపబడుచున్నవి. పార్లమెం టునకు రాజుయొక్కయు, సామంతులయొక్కయు, సర్వసా ధారణ ప్రజలయొక్కయు ప్రతినిధులు వత్తురు. ఆంగ్లప్రభు త్వ నామమున నీపార్లమెంటే భారతవర్షమును పాలింపుచున్నది.

భారతదేశ వ్యవహారములను చక్కబెట్టుటకు పార్ల మెంటొక మంత్రిని నియమించును. ఈయనగాక వైస్రాయి, గవర్నరులు, మొదలగు నితర యున్నతోద్యోగులను బ్రిటిషు మంత్రివర్గమువారు నియమింతురు. ఇతర యుద్యోగీయులకు "ఇండియన్ సివిల్ సర్వీసు" యనుపేర నొక నియోజనము కలదు. దీనికి సంబంధించిన పరీక్షలలో నుత్తీర్ణులగువారికి ఉద్యోగములు దొరకును. ఈ యుద్యోగములందు భారతీయుల సంఖ్య మిక్కిలి స్వల్పముగ నుండును. ఈవిధముగ భారత దేశపు రాచకార్యములు బ్రిటిషువారిచే వేతనమునకు నియ మింపబడిన నౌకరులచేతిలో నున్నవి. ఈ యుద్యోగస్తులు [illegible]మున సామంతులుగారు. చాలామంది ఈదేశనివాసు

లుకూడకారు. దేశీయులచే నెన్నుకొనబడిన ప్రతినిధు లసలే గారు. పైగా నీయుద్యోగస్థులను నియమించు పార్లమెంటులో భారతీయుల కొక్కింతయు గౌరవములేదు. భారత దేశపు రాజ్యాంగ పద్ధతులను,పరిస్థితులను, మనకండ్లకు గట్టినట్లు సరిగా తెలుపవలెనని లోకమాన్య బాలగంగాధరతిలకుగారు పరతంత్ర పరిపాలన మను నీపదమును వెదకి దెచ్చిరి. ఈ యుద్యోగీయులలో నెంతోమంది యున్నత వంశీయులును సదయ హృదయులునుకూడ గలరు. న్యాయపూర్వకముగ రాచకార్యములు జరుపుటకు వారికి కొంతవరకు నియమముగలదు. కాని భారతీయుల క్షేమముకోరువారికంటె ఆంగ్లేయుల క్షేమ మాకాంక్షించువారే యీయుద్యోగస్థులలో పెక్కుమందిగలరు. ఆంగ్లేయులు భారతీయుల, నీతి, నియమము, భాష, స్వభావము, నెరుగని పరదేశపు పెరజాతివారు. కాన భారతీయుల హితమన నేమియో వారెరుంగజాలరు. ఒకవేళ కొందరుద్యోగస్థులు మంచివారైనను పరతంత్రపరిపాలన పద్ధతి భారతదేశమున కపాయకరము. అవమానకరముకూడను.

పరతంత్రపరిపాలన యొక్క సృష్టికి మరొక కారణముసైతము గలదు. స్వేచ్ఛాచారియైన రాజు తన రాజ్యము చిన్నదిగ నున్నపుడు మాత్రమే ప్రజలపై తన ప్రతాపము జూపగలడు. రాజెల్లప్పుడును తాను జెప్పిన పని కేమాత్రము నడ్డుచెప్పక శిరసావహించునట్టియు ప్రజలపై రాజువలె నధికారము చలాయించునట్టియు నౌకరులనే కోరుచుండును. ఐకమత్యముగల యిట్టి సేవకసంఘు పరిపాలనమే ...తంత్ర

పరిపాలనము. వారు సేవకులే యైనను రాజాధికారమును చెలా యింపగలరు. ఇందువలననే వారిపరిపాలనమునకు "నౌకరు పాలన" మను పేరుకూడ గలదు. ఈయేర్పాటుచే రాజ్యము చేయుటయం దాసక్తిగల నౌకరుల యుద్దేశ్యము ఫలించును. ప్రజల కోపతాపములకు తాను ప్రత్యక్షముగ బాధ్యుడు గాకుండుటచే రాజునకు కొంతకష్టము తగ్గి విశ్రాంతి లభించును. జార్ పరిపాలన కాలమున రష్యాదేశమునందీ పరతంత్ర పరిపాలనమే యమలున నుండెను. తుదకు ప్రజలు పరతంత్ర పరిపాలనక్రింద నుండ సహింప జాలక నూరుసంవత్సరముల వరకును పోరాడి రాజ పరిపాలనమును, పర తంత్ర పాలనమును తొలగించుకొనిరి.

భారత జాతీయ మహాసభ — ౧

అనుభవజ్ఞులును, నీతినిపుణులును నగు మననాయకు లారంభమునుండియు పరతంత్రపరిపాలనపద్ధతికి విముఖులుగనే యుండిరి. ఉద్యోగస్థులుగా భారతదేశమున కంపబడుచున్న ఆంగ్లేయు లుత్తమ నియమ బద్ధులనియు వారి రాజనీతులు భారత దేశాభివృద్ధిని కోరునవిగ నుండుననియు ప్రథమమున మననాయకులు దలచిరి. కాని వీరు మన భాషను జాతీయతను యెరుగని వారగుటచే మన సుఖదుఃఖముల సరిగా తెలుసుకొన జాలరనియు మనకేమికావలెనో యేయేకష్టముల చే మనము పీడింపబడుచున్నారమో తెలుసుకొనగలిగియుండిన యెడల మనలను దుఃఖదూరుల నొనర్పగలిగియుందురనియు తలచి యీయభిప్రాయముల వల్లనే మన నాయకులు సరియగు నొక మహాసభను స్థాపింప నుద్దేసించిరి. వివిధ ప్రాంతీయ నాయకులెల్లరు సంవత్సరమునకొకతూరి సభకు హాజరై నాయా ప్రాంతపు కష్టములను గురించియు, రాచకీయములలో నొనర్పవలసిన సర్దుబాట్లాదిగాగల విషయములపైనను యాలోచనల జరుపుటయే ఆసభయొక్క ముఖ్యోద్దేశ్యమైయుండెను. ఈ సభనే “ఇండియన్ నేషనల్ కాంగ్రెస్” అందురు.

వివిధరాష్ట్రముల ప్రతినిధు లొక్కచో సమావేశమైనపుడు యేయొక ప్రాంతీయ భాషతోను అచటి కార్యకలాపము జరుగజాలదు. అప్పటికి హిందీ రాష్ట్ర...

దను విషయము మన నాయకులకు దృష్టిగోచరము గాలేదు. కష్టముల నెరుకపరుప వలసిన దాంగ్లేయుల కగుటచే నింగ్లీషులోనే కాంగ్రెసుపని యంతయు జరుగుచుండెను. ఆ సంస్థపేరు గూడ నందులకే "ఇండియన్ నేషనల్ కాంగ్రెసు" అని యాంగ్లమున నుంప బడెను. కాంగ్రెసునం దిపు డెక్కువగా హిందీలోనే మాట్లాడుచున్నారు. దానిపేరు గూడ నిపుడు భారతజాతీయ మహాసభ యని పిలువబడు చున్నది. నానాటికి నీసభ లోకుల కత్యంత ప్రియమైనదై సభజరుగు పట్టణములలో వివిధ ప్రాంతములనుండి విచ్చేయు ప్రతినిధులకును ప్రేక్షకులకును చేయువలసిన యేర్పాట్లు నాలుగునెలల ముందునుంచియే చేయవలసినంత యభివృద్ధికి వచ్చెను. ప్రతినిధులు బసచేయుస్థలమును గూర్చి తక్కువ జెప్పవలయునన్న నదియొకపట్టణసదృశమై యొప్పారును. నాగపురములోను అహమ్మదాబాదునందును వెనుకటి మహాసభలు జరిగిన ప్రదేశములకు "కాంగ్రెసునగర" మనియు "ఖాదీనగరమనియు" పేర్లుపెట్టబడెను. మహాసభా సమావేశమునకు పెద్దపెద్ద మంటపములు నిర్మింపబడెను. సభాకార్యక్రమముతో సంబంధ మిసుమంతయులేక కేవలము దానిని చూచుకొనుటకు మాత్రమే యాతురులై వచ్చు ప్రేక్షకజన సమ్మర్దమునకు మితిలేకుండును

ప్రతిమహాసంస్థయు నల్పారంభముగనే యుండును. ...ంవత్సరమున దేశీయ మహాసభ బొంబాయిలో

ప్రారంభమయ్యెను. భారతదేశపుమొత్తముమీద 72 మంది ప్రతినిధులుమాత్రమేనప్పుడచటికివచ్చియుండిరి. ప్రతిసంవత్సరము ను మనకష్టముల నాంగ్లప్రభుత్వమున కెరుకపరుప వలెననియే తీర్మానములు గావింపబడుచుండెను. మనదేశమునకు ఉద్యోగస్థులుగా వచ్చువారు స్వాతంత్ర్యయుతమును యుదారవంతమును నగు నీమదేశవాతావరణమునుండి వచ్చువారగుటచే మంచివారై యుందురనియు మనయందు సుముఖులే ననియు యిచటికివచ్చినతెరువాత నీప్రభుత్వమునకు లోబడి వివశులై యిచటి పరిస్థితుల ననుసరించిమాత్రమే వారు కఠినచిత్తులగు చున్నారనియు వెనుక మన నాయకులు తలంచిరి. మిగిలిన ఇంగ్లండు దేశవాసులు న్యాయప్రియులేగాక నచటి రాజకీయములలో స్వాతంత్రతగలవారు గాన వారికి తెలియజేసిన మన కష్టముల బాపగలరనియు కొంతవర కిష్టఫలసిద్ధి చులకనగనే కాగలదనియు గూడ మననాయకులు దలచిరి. ఈ పని కాగలందులకు భారతదేశ పరిస్థితుల పరదేశీయుల కెరుకపరుపగల వార్తాపత్రిక యేర్పరుపబడెను. వక్తృత్వనైపుణ్యముగల్గిన సురేంద్రనాధబెనర్జి, ఫిరోజిషాహమెహతా మొదలైనవారింగ్లాండునకువెళ్లి యిచటిపరిస్థితులపై నుపన్యసింపసాగిరి. మనదేశభక్తులును, ప్రాతఃస్మరణీయులును నగు దాదాభాయి నౌరోజీగారుగూడ నచటికి వెళ్లిరి. వారు తమజీవితమును సగమునకుపైగా హిందూదేశ కష్టములను దెల్పుటకు యింగ్లండునందే గడపిరి. పార్లమెంటుద్వారా భారతదేశస్థితిని బాగొనర్పింపవలె నని దలచి యెక్కువ పరిశ్రమ

పార్లమెంటులో గూడ జేరిరి. అచట వారు ధన, మాన, ప్రాణ ములచే మాతృదేశముకొరకు పాటుబడి తుదకు 1906వ సంవత్సరమున భారతదేశమునకు వచ్చిరి. ఆసంవత్సరముననే జరిగిన కలకత్తా కాంగ్రెసులో వారు స్వరాజ్యము తప్ప భారత దేశోద్ధారణమున కింకొక నుపాయములేదని దెల్పిరి. స్వరాజ్యమైనను తిరిగి బ్రిటిషువారినే యర్థింపవలసి వచ్చెను.

దేశమోక్షమునకు హక్కుల నడిగి యడగి సజ్జనులగు మన యతివాదనాయకులు స్వార్థపూర్ణమగు నాంగ్లేయరాజనీతిచే విసిగి వేసారిపోయిరి. రాజద్రోహనెపమున నతివాద నాయక శిరోమణియగు తిలకు మహారాజుగారిని ప్రభుత్వము వారు చెరకంపిరి. తమపక్షమునకు అంకుశ రూపుడగు తిలకుగారు చెర కనుపబడినంతనే నాపతిపుయువకులు కొందరు ప్రభుత్వముపై దెబ్బలాటకు సన్నిద్ధులైరి. శరీరబలముపైనాధారపడియున్న ప్రభుత్వమువారు కోరునది గూడ నదియే. ఈ దెబ్బలాటల నెదుర్కొని యంతమొందించుట కంతులేని బలమున్నది. ఈ స్వల్ప సంఖ్యాకు లగు నిరాయుధయువకుల నణచుట వారికొక లెక్కలోనిది గాదు. ప్రభుత్వమువా రొకవైపున యువజనుల నడచి పట్టిరి. రెండవ వైపున రాజకీయములందు కొంచెపాటి సంస్కరణల నొసగి యల్పసంతుష్టులైన మితవాదుల నోరెత్తకుండ జేసిరి. ఈ సంస్కరణములు, 1909వ సంవత్సరమున జరిగెను. ఆ సమయము న[illegible]వ్య మంత్రి మార్లేప్రభువు. రాజప్రతినిధి మింటో

ప్రభువు. అందువలన నీ సంస్కరణములకు "మాంటేగ్ చెమ్స్‌ఫర్డు సంస్కరణములు" అను పేరు కలిగెను.

మరల 1915 వ సంవత్సరమున దేశమునందు నూతన జాగృతి కలిగెను. శ్రీమతి అనిబిసెంటుగారు "హోమ్‌రూల్" ఆందోళనము సాగించెను. లోకమాన్య తిలకుమహారాజుగారీయుద్యమమున కండగా నిలచి సహకారులై నలుదెసల దీనికీర్తి వ్యాపింపజేసిరి. ఆరోజులలో తిలకుగారు చెరనుండి విముక్తులై వచ్చియుండిరి. అపుడు రాజకీయాందోళన త్వరితగతి సాగుచుండెను. గ్రామగ్రామమునను "హోమ్‌రూల్" ఉద్యమశాఖలు నిర్మాణమయ్యెను. జనులకుతమకష్టములగూర్చి మొరపెట్టుకొనుటకు స్థానము దొరకెను. జనులలో నసంతోషము వ్యాప్తిజేయుటయందీయుద్యమాభిప్రాయము ఫలించెను. కాని యీ యుద్యమమందు వుపన్యాసముల నొసగుట వ్యాపములువ్రాయుట కంటె మరొక నిర్మాణకార్యక్రమము లేకుండెను.

ఈ సమయముననే భారతదేశ వర్తమాన జీవనక్షితిజమున గాంధీరూప నక్షత్రప్రాముఖ్యత వహించెను. దక్షిణాఫ్రికా సత్యాగ్రహాందోళనమున గాంధిగారు విజయ మందికీర్తినిగడించిరి. వంచకునియెడలను శత్రువుపట్లను యెల్లప్పుడును సత్యమునే యాచరణలో నుంచవలెననియు రాజనైతిక విషయములకంటె ధర్మమునకెక్కుడు ప్రాధాన్యత గలదనియు వారు ప్రపంచమునకొక నూతనసందేశమును తెలిపియుండిరి.

అందుచే జనులు వారిని మహాత్ముడని పిలువజొచ్చిరి. భారతీయులు దక్షిణాఫ్రికా సత్యాగ్రహముమాట కేవలము వినిమాత్రమేయున్నారు. కాని గాంధిగారు దాని చమత్కారమును "చమ్పారన్" "ఖేడా" జిల్లాల సత్యాగ్రహసమరమునందు ప్రత్యక్షముగా కనబరచియుండిరి.

చేమ్సుఫర్డుప్రభువు ఖేడాజిల్లా సత్యాగ్రహసమరము పూర్తియగునపుడే యూరపు యుద్ధముకొరకు దేశనాయకులను సహాయము చేయగోరెను. అంతకుముందే భారతవర్షము నుండి యూరపుయుద్ధ సహాయముకొరకు అసంఖ్యజనమును అమితధనమును కొంపోబడెను. కాని భారతదేశీయ ప్రజలును సుశిక్షితులై బ్రిటిషుపరిపాలనమున సమానహక్కుల గోరువారును నగు జనులు యుద్ధమునగూడ సరిసమానత్యాగమును జూపుటకు సిద్ధముగ నున్నారని ప్రకటించి గాంధిగారు యుద్ధదళ సంఘటనమును చేయ ప్రయత్నము జేసిరి. ఈదళము నేర్పరుప పని సాగుచున్నంతలోనే యూరపు యుద్ధము ముగిసెను. ఈ యుద్ధములో తాముజేసిన సహాయమునకు ఆంగ్లేయులు సానుభూతి జూపెదరని భారతీయులు దలచిరి. కాని యాంగ్లేయులు విజయానందరసపానమున మత్తిల్లిరి. రతీయులచే తమకేమాత్రపుయద్దును నాంగ్లప్రభుత్వము సహింపలేకుండెను. ఇందువలన నేరమాపాదింపక యే సందిగ్ధ రాజకీయ వ్యక్తులనుసైతము యేమాత్రపు టడ్డంకియు లేకుండ జైలున క్రుక్కుటకు వీలుగనుండుటకై వారు

"రౌలతు చట్టు" మనుపేర నొక కఠిన నిర్బంధశాసనమును ప్యాసు జేసిరి.

మహాత్మాగాంధిగారు యీ చట్టమునకు విరుద్ధముగా సత్యాగ్రిహము జేసిరి. అందుచే వారిని ప్రిభుత్వము నిర్భంధించెను. సత్యాగ్రిహస్వరూప మెరుగనివారు కొందరు త్వాత మొనర్చిరి. ఈ యుపద్రివముల నడచుటకు ప్రిభుత్వమువారు ఘోరమగు నత్యాచారముల సల్పిరి. పంజాబునందు దారుణ హత్యలు జరిగెను. అమృతసరమునందు జలియన్‌వాలా బాగులో భారతీయు లొక పెద్దసభను జరుపుచుండగా దానిని నలుదెసల నుండి ముట్టడించి హత్యాకాండ కనుజ్ఞ యీయబడెను. అమృతసరపట్టణ సందులలో ప్రిజలను పొట్ట లపై పాకాడించిరి. ప్రిభుత్వోద్యోగులకు సలాముజేయించు టకై పంజాబులో సుకుమారులగు యువకులను రోజునకు పదునారేసి మైళ్ళుచొప్పున నెన్నియోదినములు నడిపించిరి. సైనికులిండ్లలో జొరబడి తెరమరుగునమెలగు [illegible] తామణుల నవమానించిరి. ఈ దురంతము లొనర్చినవారినే [illegible] భుత్వము వారు తమ హితచింతకులుగా నెంచి పొగడిరి. [illegible]రుచేసిన యీ సేవను [దురంతములను] ప్రిశంసించిరి. ఈ ఘోర యత్యాచారములకును యవమానములకును గ[illegible]నవారి మీద విధించిన సుంకములో సగము సైనికులకిచ[illegible]ండిరి. ఇది పెద్దపెద్ద దుర్ఘటనలు జరిగిన కాలముగా చెప్పబడు చున్నది.

శ్రీ వేమన గ్రంథ
తేలప్రోలు

ఖాలతుచట్టము ప్యాసగుటకుముందే యూరపుయుద్ధము ముగిసెనని చెప్పియుంటిమి. ఆయుద్ధమున మహమ్మదీయుల ఖలీఫాయగు టర్కీదేశపు సుల్తాను జర్మనుదేశ పక్షమున నుండి యాంగ్లేయులకు విరుద్ధముగా పోరియుండెను. భారతీయ మునల్మానులు తమ ఖలీఫాయగు టర్కీసుల్తానుకు విరుద్ధముగా పోరాడుటకు సంకోచించిరి. అందుమీాద నింగ్లాండు ప్రధానమంత్రి తుర్కీస్థానమునందు సూదిమొనమోపజాలి నంత భూమినికూడ తీసుకొనవలెనను యిచ్ఛ తమకు లేదని వచన మిచ్చెను. ఆ యాశ్వాసమును విశ్వసించి భారతీయ మునల్మానులు ధర్మబందుగులగు స్వమతస్థులతో పోరాడిరి. కాని యుద్ధమున జయమొందినపిమ్మట బ్రిటిషువారు తమ వాగ్దానమును పాటింపక సుల్తానురాజ్యమును లోలోపలనే యపహ్నవైచిరి. ఈ యమ్మడువోయిన భూభాగములందు మహమ్మదీయుల చేతనే పరిపాలనమొనర్పబడవలెనను ధార్మిక నియమముగల వారి పవిత్రక్షేత్రములు కొన్నిగలవు. మహమ్మదీయేతరు లెవరైనను నా రాజ్యము లోబరచుకొన్నయెడల వారిబారినుండి వానిని తొలగించి వశపరచుకొనుటయే ప్రపంచములోని మహమ్మదీయు లందరి కర్తవ్యము. ఈవిధముగా పంజాబు, ఖిలా ల విషయమున భారతీయులపై చాల నన్యాయము గెను.

ఈ సమయమున భారతవర్షమున రాజకీయసంస్కరణలు జరుగుచుండెను. ఇందువలన భారతదేశమంత్రియగు గారు స్వయముగ నిచటకువచ్చి చూచిపోయిరి.

హా రిచటి రాజప్రతినిధి యగు చేమ్సుఫర్డు ప్రభువుగారితో కలిసి కొన్ని సంస్కరణల యోజనను తయారుగావించిరి. ఇవి 1919 వ సంవత్సరమునజరిగి "మాంటెగ్యూ ఛేమ్సుఫర్డు రిఫారమ్సుస్కీమ్"అనుపేర ప్రసిద్ధములయ్యెను. ఈసంస్కరణ ములవలన భారతీయులకు కేంద్రశాసనసభయందు హక్కు లీయబడెను. కాని ముఖ్యవిషయములగు సేన, ఖజానా మొద లగునవిమాత్రము వీరికప్పగింపబడక పరతంత్ర పరిపాలనవారి హస్తగతములై యుండెను. ఈమాత్రపు హక్కులచే నతివా దులగు భారతీయులు సంతృప్తినందక యింకను యెక్కువయధి కారములగోరుచుండిరి. కాని యాంగ్లప్రభుత్వ మిన్ని యత్యా చారము లొనర్చినపిమ్మటగూడ గాంధిమహాత్ముని కాంగ్రె యులు న్యాయబుద్ధిగలవారను విశ్వాసముండెను. ఇందువలన వారమృతసరపు మహాసభచే యథాతథముగ సంస్కరణముల నంగీకరింపజేసిరి. ఆసంస్కరణముల నమలుజరిపి సఫలమొనర్చు టకు ప్రభుత్వమువారి సహాయమునుగూడ కోరిరి. పంజాబు యల్లరుల సంక్షోభము కొంత మరుగుపడినతరువా ప్రధాన మంత్రి ఖిలాఫతువిషయమున తానుజేసిన ప నతిక్ర మించుట చూచినతదుపరి యాచర్యలు గాంధిగారి యార్ద్ర హృదయమున కసహ్యకరములై, జనుల దుఃఖదూ నొన ర్చుటకును యీఘోరయత్యాచారములనుండి రక్షిం కను సంకల్పించి, వారు హైందవ ప్రజానాయకత్వమును చిరి.

మనము తెగపడి కొట్లాడి యీయన్యాయము కారి కృతమొనర్పగలముగాని పరిపాలనావిధానమున మార

నంతవరకు యీవిధమగునన్యాయములు రాగల యవకాశము లుండనే యుండును. స్వరాజ్యము కానంతవరకును యీ యన్యాయములు కలుగకుండునను విశ్వాసము మనకు కుదుర జాలదు. కావున నీ సమరమునందు పంజాబు ఖిలాఫతు సమస్యలతోటి స్వరాజ్యోద్దేశముగూడ జతపరుపబడెను. మనము పంజాబు, ఖిలాఫతు, స్వరాజ్యము నను నీ మూడుద్దేశ్యముల కొరకు పోరాడుచుంటిమని దీని తాత్పర్యము. ఈ సమరమున మనము మారణయంత్రముల కొట్లాటలను జరుపక గాంధిగారుపదేశించిన నూతన సహాయనిరాకరణాస్త్రమును ప్రయోగింపుచున్నాము.

ఈ సహాయనిరాకరణము తీవ్రముగ సాగినది. ఈ సమరము నణచుటకును అహమ్మదాబాదు కాంగ్రెసుమహాసభయందు పాల్గొనకుండ జేయుటకును ప్రభుత్వమువారు లాలా లజపతిరాయి, పండిత మోతీలాలునెహ్రూ, దేశబంధు చిత్తరంజనద్దాసు, మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్, సి. రాజగోపాలాచా[illegible] ప్రభృతులగు మన ముఖ్యనాయకుల నపుడు పట్టుకొని[illegible] కాని ప్రజలు లొంగలేదు. గాంధిమహాత్ముని కూడ కా[illegible]గారవాసిగా నొనర్చిరి. ఈసమర మత్యుత్సాహముతో [illegible]పబడినది.

భారత జాతీయ మహాసభ—౨

మహాసభ 1885 వ సంవత్సరమున స్థాపింపబడినదని వెనుకటిప్రకరణమున జెప్పబడియున్నది. ప్రథమమున మహాసభా సమావేశము పూనానగరమున జరుగవలసి యుండెను. కాని యచట కలరా వ్యాపించుటచే బొంబాయిలో గోకులదాస్ తేజపాల్ సంస్కృతకళాశాలాభవనమున జరుపబడెను. అచటి కపుడు వివిధరాష్ట్రములనుండియు 72 మంది ప్రతినిధులు వచ్చియుండిరి. వీరుగాక ప్రభుత్వోద్యోగియులగు 30 మంది రాచకీయములందు పాల్గొనలేమిచే మిత్రులుగా వచ్చియుండిరి. వీరిలో నున్నతన్యాయాధీశపదవి నందగలవారును ప్రఖ్యాతవిద్యా విచారశీలురును, భారతసేవకులగు గోఖలేగారి గురువర్యులును నైన మహాదేవ గోవిందరానడే (పూనా), సుప్రసిద్ధ సంఘసంస్కర్తయగు దివాన్‌బహదూర్ రఘునాథరావు [మద్రాసు], విద్యావంతులును యుత్తమచరిత్రకారులును నగు బైజనాథ్ (ఆగ్రా) సంస్కృతభాష ందపారపాండిత్యగలిగిన రామకృష్ణగోపాల్ భాండార్కరుగ ముఖ్యులు. ప్రతినిధులలో కాంగ్రెసు మహాసభా స్థాపన ప్రేరకులైనట్టియు కాంగ్రెసుపితయను పేర్వడసినట్టియు ఏ.ఓ హ్యూమ్ గారును, కలకత్తానివాసులగు ఉమేశచంద్రబెన గారును, పూనానివాసులైన వామన శివరామఆప్టే, ఆగర్కర్ ర్లును, బొంబాయిమొక్క దాదాభాయినౌరోజీ, కాశీనాథ ంబక తైలంగ్, ఫిరోజిశాహ మెహతా, దీనశాహ యిదు గార్లును, మద్రాసువారగు సుబ్రహ్మణ్య అయ్య

ముఖ్యులు. మొదటి మహాసభాధ్యక్షుడుగా నుమేశ చంద్రి బెనర్జీగా రెన్నుకొనబడిరి.

ప్రారంభికమహాసభలో తీర్మానింపబడిన విషయముల యధికాంశముయొక్క వినుపేమియు కలుగలేదు. ముఖ్యతీర్మానము లివియై యుండెను.

I భారతవర్షపు కలెక్టర్లు,కమీషనర్లు మొదలగు యధికారులగుట కీయబడుచున్న "యిండియన్ సివిల్సర్వీసు" పరీక్ష యింగ్లండులోను భారతదేశములోను గూడ నుండవలెను.

II అనావశ్యకమగు సైనికవ్యయము తగ్గింపవలెను.

III భారతదేశ రక్షణకొరకై స్వయంసేవకసేన యేర్పడవలెను.

IV ఆయుధధారణ నిరోధమును తొలగింపవలెను.

V న్యాయశాఖయు శాసనశాఖయు (లా అండ్ ఆర్డర్) [illegible]గింపబడవలెను.

VI [illegible]్యగసంబంధమగు శిక్షణకు తగిన యేర్పాట్లు [illegible]డువలెను.

VII [illegible]రక పెరిగిపోవుచున్న పన్నులవిషయమై సంస్కరణ [illegible]డుగవలెను.

VIII [illegible]్రిటిషు యధినివేశములయందు భారతీయుల స్థితి బాగుచేయబడవలెను.

[illegible]ప్రకారమగు ననేకకోర్కెలను మహాసభ ప్రారం[illegible]ుం గోరుచున్నది. తుద కీవిధముగా నర్థించిన

మాత్రమున లాభములేదని తెలిసికొని మహాసభ స్వరాజ్య స్థాపనకొఱకు ఉద్యుక్తమాయెను.

పైన పేర్కొనబడిన పెద్దమనుష్యులకు బ్రిటిషుప్రజల మీదను పార్లమెంటుపైనను యవిచలితమగువిశ్వాసముండెను. అందువలన వారధికారముల యాచించుచుండిరి. వారి యాచనలవలన మనకేమియు ఫలితము కలుగకపోయినను వారి యమూల్యమగు సేవను కొద్దియని చెప్పజాలము. వారేభారత వర్షమున స్వరాజ్యమునకు పునాదుల వేసియుండిరి. ఒకవైపున ప్రభుత్వమువారు మా పాలనమువచ్చినతరువాత మేము మీదేశములోని యంతఃకలహముల బాపితిమనియు దొంగల వలన, దోపిడిగాండ్రవలన, మోసగాండ్రగు థగ్గులవలన కలుగు బాధలు తప్పించితి మనియు విదేశీయుల యాక్రమణాల నుండి రక్షించి శాంతి నెలకొల్పితిమనియునిష్పక్ష న్యాయమును చిరస్థాయి చేసితి మనియు బాలుర విద్య కొరకై తగిన యేర్పాట్లు గావించితిమనియు ప్ర కు చెప్పచుండిరి. అందరకును తమ స్వధర్మపాలనమునంద రాటంకముగనుండు నీతియుత న్యాయమొనరించితిమని రాజుల చేతను నవాబులచేతను కొల్లగొట్టబడుచున్న వారి ల నుద్ధరించి జమాబంది నిశ్చితమొనర్చి తలిదండ్రులవ వారిని సంభావించితిమనియు కూడ ప్రభుత్వమువారు చెప ండిరి. మరొకవైపున మహాసభనాయకులు దేశములోని నమంతయు ప్రవాహముగా నింగ్లండునకు కొట్టుకొనిపో న్నదనియు యీ విదేశీయపరిపాలన వ్యవస్థకగు ఖర్చ

యున్నదనియు సైనికవ్యయ మంతులేకుండ పెరిగిపోవుచున్న దనియు, భారతీయుల వృత్తియుద్యోగములన్నియు తలక్రిందులై చెడుచున్నవనియు, భూమిపన్ను దినదినమునకు హెచ్చిపోవు చున్నదనియు, పన్నులిచ్చుటలో రైతులశ్రమ కంతులేక వారు దరిద్రులుగను అస్థిపంజరమాత్ర శరీరధారులుగను నైపోయి రనియు యీ దీనస్థితి యేయితర దేశములందును లేదనియు జనులకు ప్రబోధించుచుండిరి. భారతవర్షపు రాబడి వృద్ధి చెంది దేశము సుభిక్షముగానున్నదని ప్రభుత్వము వారెంత సమర్థింపబూనుకొన్నను కడకు భారతీయుల రక్తమాంసములు సైతము వారికి మిగులకుండుట మనకు ప్రత్యక్షముగ గన్పడు చునేయున్నది. ఇదంతయు ప్రబోధించి మన నాయకులు స్వరాజ్యావశ్యకత నెట్లు స్థిరీకరించిరో యారీతిగనే స్వరాజ్యమున మనకేమేమి కావలసినదిగూడ తెలిపియుండిరి.

ఈవిధముగ కాంగ్రెసు కార్యక్రమము కొన్నిసంవత్స రములవర[illegible] జరిగినపిమ్మట నందులో రెండుకక్షలు బయలు దేరెను. [illegible]కక్షీయుల కాంగ్లేయులపై నిసుమంతయు విశ్వాసము లేక[illegible]ను. వారువర్తకులై యుండి వర్తకులుగనే వ్యాపారము జే[illegible] నిచటికివచ్చి స్వార్థమునకై మాత్రమే భారతదేశమును [illegible]లించుచున్నారనియు, వారితో సంబంధము తెగింపు కొనని[illegible]కోద్ధరణ యసంభవమనియు నీకక్షి వారి యభిప్రాయ[illegible]యుండెను. రెండవ కక్షి దారులకు యింగ్లండుతో భా[illegible]ము సంబంధముంచుకొనుట ఈశ్వరేచ్ఛగా కన్పించు [illegible]కండు మనల నజ్ఞానాంధకారమునుండి వెలువడించె

సరియు, స్వతంత్రౌదార్యపారముల నేర్పినదనియు, దాని సంరక్ష కత్వముననే సక్రియూందోళనను జరిపి మనము ప్రజాస్వామికము స్థాపించుకొనవచ్చుననియు, నింగ్లండుతో నిప్పుడే సంబంధము త్రెంపుకొనవలసినయవసరము భారతవర్షమునకు లేదనియు, మన మప్పుడే ప్రజాస్వామికమున కర్హులము గాలేదనియు, నాంగ్లసామ్రాజ్యాధీనముననే శిక్షణనొంది దీనియందే స్వరాజ్యమనుభవింతమనియు నీకక్ష వారు జెప్పుచుండిరి. మహాసభా చరిత్రమున నాకస్మిక చమత్కారమెద్దియున నీ రెండుకక్షుల యందును మెక్కువగా పాల్గొనువారును నద్వితీయ దేశసేవకులును నయిన లోకమాన్య బాలగంగాధర తిలకు, మహామాన్య గోఖలేగార్లు, 1889 వ సంవత్సరమున బొంబాయిలో జరిగిన మహాసభయందు యిరువురు నేకకాలమున నుపన్యసించి యుండిరి. ఈకక్షలు తరువాత నేర్పడెను. "వ్యవస్థాపకసభయందు ప్రజలచే నెన్నుకొనబడవలసిన ప్రతినిధు లెక్కువమంది ప్రభుత్వముహారిచే నెన్నుకొన బడుచున్నారు. వీరుప్రజలవల్లనే యెన్నుకొన బడవలెను." అను ప్రస్తావనను తిల[illegible]రు ఉపపాదింపగా గోఖలేగారు సమర్థించిరి.

ఈ రెండుకక్షులవారును మహాసభను తమ[illegible] యభిప్రాయానుసారముగా నడుపవలెనని చాలకాలము [illegible]ప్రయత్నించిరి. కాని మహాసభలో ప్రథమమున మి[illegible]ల ప్రభావ మెక్కుడై యుండెను. సురేంద్రనాథబెన[illegible] ఫిరోజిశాహా మెహతా మున్నగువారు మహాసభయె[illegible]లత్రత లై యుండిరి. వారు మహాసభను తమ యాధీన

కొనిరి. కాని బంగాళా విభజన నాటినుండియు, నతివాదుల పక్షము ప్రబలమాయెను. అతివాదుల బల మతిశయింప దొడగిన దాదిగ వారు మహాసభను తమయాజ్ఞానువర్తినిగ చేసుకొన ప్రయత్నించుచుండిరి. 1906వ సంవత్సరపు కలకత్తా కాంగ్రెసు మహాసభకు అతివాదులు తమకక్షీయు నొకని నధ్యక్షునిగాజేయ ప్రయత్నించుచుండగా మితవాదులు రెండు పక్షములకును మాన్యులును, భారత ఋషికల్పులును నగు దాదాభాయి నౌరోజీగారిని పేర్కొని యతివాదుల మిన్నకుండునట్లు జేసిరి. దేశముయొక్క ప్రబలమగు కోర్కెనెరిగి నౌరోజీగారు మహాసభకు స్వరాజ్యమంత్రోపదేశము గావించిరి. అత్యుత్సాహముతో నతివాదులుస్వరాజ్యము, బహిష్కరణము, స్వదేసి, జాతీయవిద్య, యను నీనాల్గింటిని ప్రజలయెదుట నుపస్థితమొనర్చిరి. ఈనాలుగు తీర్మానములును మహాసభయందు నెగ్గి మహాసభా కార్యక్రమము శాంతియుతముగా పూర్తియయ్యెను. 1907వ సంవత్సరమున తమనాయకు లెవరైన మహ[illegible]భా ప్రముఖులు గావలెనన్న గోర్కె యతివాదులలోగలి[illegible] కాని మితవాదులు వారి యిచ్ఛా పరిపూర్తి కానీయు[illegible]. ఈవత్సరమున సూరతు పట్టణమందు మహాసభ విచ్ఛిన్న[illegible]యెను. ఇంతవరకు మహా సభానిర్మాణము సరియగురీ[illegible] జరిగియుండలేదు. ఈకొట్లాట జరిగినతదుపరి మహాసభకు[illegible]యగు నేర్పాట్లొనరింప ముఖ్యావశ్యకత కలిగెను. సూరత్[illegible]హాసభ విచ్ఛిన్నమైనపిమ్మట మితవాదులొకసభ జేసి మ[illegible] సంఘటనముకొరకొక సమితి నిర్మాణము జేసిరి.

ఈసమితియొక్క యోజన ననుసరించిమహాసభా కార్యక్రమము నడుప తీర్మానించిరి. అలహాబాదునం దీసమితి సమావేశమై మహాసభా నిర్మాణమును నిశ్చితమొనర్చెను. అందు రెండు విధానము లత్యావశ్యకములగుటచే క్రింద పొందుపరుప బడు చున్నవి.

I. బ్రిటిషుసామ్రాజ్యమున స్వతంత్రము ననుభవించు చున్న యధినివేశముల రాజ్యపద్ధతియే భారత దేశమునకు కూడ నుండవలెననియు, భారతవర్షమునకుకూడ యధినివేశ ములతో సరిసమానములగు యధికారములుండ వలయుననియు సామ్రాజ్యపు హక్కులలోను ఉత్తరాధికారములందును భారతీయులకు కూడ భాగములుండవలయుననియు, దేశీయ మహాసభయొక్క ఆశయము. సక్రమాందోళనమువల్ల నీ యుద్దేశ్యములు భారతదేశరాజ్యాంగ పద్ధతులలో సంస్కరణల గావించియు దేశీయైకమత్యమును పెంపొందించియు, అభివృ ద్ధియగుచున్న యావేశమును చక్కబెట్టుకొనుచు దేశము యొక్క మానసిక, ఆర్థిక, నైతిక, పారిశ్రామి[illegible] క్తుల వికసింప జేసియు యింకను తగునేర్పాట్లుగావించియు [illegible]యుద్దేశ్య ముల నెరవేర్చుకొనవలయును.

II. ప్రథమమునగల విధానము ననుసరించి [illegible]సభ యొక్క ప్రతి ప్రతినిధియును మహాసభాధ్యేయము[illegible]కరించితిననియు తదనుసారములగు నియమములప్రకారము [illegible]వహరింతుననియు తమతమ లిఖితపూర్వక స్వీకృతిని [illegible]పవలయును.

ఈప్రకారముగా మహాసభా ధ్యేయము నిశ్చితమయ్యెను. ఇందువలన సామ్రాజ్యముతో సంబంధము త్రెంపుకొనవలె నను యభిప్రాయముగలవారికి మహాసభలో తావులేనిస్థితి వచ్చెను. తరువాత వసతికాలమునకు అతివాదనాయకులగు తిలకుమహారాజుగారికి రాజద్రోహమను నపరాధము విధించి యారుసంవత్సరములు శిక్షవిధించిరి. ఇందువలన నతివాదపక్ష బలము తగ్గెను. మహాసభ మితవాదపక్షమువారి హస్తగతమై యుండెను. తిలకుగారు 1914 వ సంవత్సరమున విడుదలైరి. వారు విడుదలై రాగానే యిరుపక్షములవారిని కలుపుటకై తిరిగి సంభాషణలు ప్రారంభమాయెను. కాని 1914, 1915వ సంవత్సరములలోనే కొంచెమును ఫలింపలేదు. 1915 వ సంవత్సరమున మితవాదప్రముఖనాయకులగు సర్ ఫిరోజిశాహ మెహతా, మహాత్మా గోఖలే గార్లు దివంగతులైరి. ఇందుచే మితవాదపక్షముగూడ బిగువులేక బలహీనమైన దయ్యెను. ఈ యిరువ[illegible] ప్రముఖనాయకుల మరణముచే దేశమునకు పెద్ద [illegible]గిలెను. ఇరుపక్షములవారును యీ సంకట సమయమ[illegible] కలసి పనిజేయుటయే మంచిదని గ్రహించిరి. అందుచే [illegible]హమ్మదాబాదు రాష్ట్రీయసభయందు 1916 వ సంవత్[illegible]న రెండుపక్షములును కలిసెను. తిలకుమహారాజు గారికి [illegible] సన్మానమొసగి అహమ్మదాబాదునగరము గౌర వాని[illegible]య్యెను. ప్రభుత్వమువారింతవరకును తమ స్వార్థ మ[illegible] నీతిని తెరమరుగున నుంపగలిగిరి. కానియిపుడా తెర [illegible]గ తనకు దా తొలగిపోజొచ్చెను. ఇంతవరకు

ప్రత్యేకముగా మహారాష్ట్ర ప్రాంతముననే తిలకుగారుపనిజేయుచుండిరి. ఇపుడువారు దేశమునకంతకును తమ ప్రతిభాపరిచయమీాయసాగిరి. చూచుచుండగనే మహాసభ దేశీయపక్షము వారి హస్తగతమయ్యెను. మహాసభ సంపూర్ణముగా దేశీయుల సభయగుటకు మహమ్మదీయుల నిం దెటుల చేర్పనగునను ప్రశ్నయే వారికి పొడమెను. ఈపని సులభముగాకుండెను.

మహాసభ స్థాపింపబడినదాది మహమ్మదీయులు దానియందు బాల్గొనుట కస్వీకృతినే తెలుపుచుండిరి. హిందువులు విద్యాధికులనియు తాము హిందువులతో నేకీభవించిన ప్రభుత్వమువారి కృారదృష్టికి లోనుగావలసి వచ్చుననియు మరొకవంక కొంచెము లాభముగలుగునను సూచనగూడ లేదనియు ప్రభుత్వముతో నేకీభవించి తామున్నతవిద్య నందుచో జాత్యభివృద్ధియు తమకు మంచియు కలదనియు మహ్మాదీయులు తలచిరి. ఈ యభిప్రాయముల మనమున నిడికొని వారు జాతిహితమును యోజించుటకై "ముస్లిమ్‌లీగ్"ను స్థా[illegible]నిరి. హిందువులసంఖ్య యెక్కువగను మహమ్మదీయులు [illegible]క్కువగను నున్నమాత్రమున నేమి? మనము రాజ్యకర్తలమై [illegible]ుంటిమి. పరదేశములందు మహమ్మదీయరాజ్యములుగూడను[illegible]వి. మన సంఖ్యతక్కువైనను మనకు హిందువులతో సరిస[illegible]నమగు ప్రాతినిధ్యముండవలెను. అని మహమ్మదీయులు త[illegible]సాగిరి. ఈవిరోధమువల్ల లాభమునందుటకు ప్రభుత్వమువార[illegible]మ్మదీయులపై వీలయినపుడెల్ల దయాదాక్షిణ్యములను [illegible]పుచుండిరి. మహమ్మదీయజాతినా 'ప్రియమగు రాణి'[illegible]

బంగాళాగవర్నరు జెప్పెను. మహామ్మదీయులలో విద్యాపరిచారమైనకొలదియు ప్రభుత్వమువారి భేదనీతిని (చీలదీసిపాలన జేయుటను) వారు దెలిసికొనసాగిరి. ఇంతకంటెను మహామ్మదీయు లీభేదనీతిరహస్యము నెరుగుటకు మరొక పెద్దకారణము గలదు. ఇటలీ, రూసు దేశములమధ్య యుద్ధముజరిగినపుడు యింగ్లండు పూర్తిగా యిటలీపక్షమునఁ జేరెను. మహామ్మదీయులు కండ్లుతెరచిరి. ఆంగ్లేయు లిస్లాముమత హితచింతకులు కారని వారికి నిశ్చయమేర్పడెను. హిందూమహామ్మదీయు లిరువురు స్థాయిగా నీదేశ నివాసులగుటచే నుభయుల హితమును నొకటియేననియు యీ రెండుజాతులును కలసి పరతంత్రపరిపాలనతో బోరాడినపుడే దాస్యశృంఖలములు విడిపోవుననియు వారాలోచింపసాగిరి.

ఈ సమయముననే ప్రభుత్వమువారు సంస్కరణల నొసగుదుమను యలజడిని కలుగజేసిరి. ఈ సంస్కరణములొసఁగినవి... ...ట హిందువులును మహామ్మదీయులునుకొట్లాడు కొందురని ...భుత్వమువా రాశపడిరి. కాని విసరివేసిన రెండు కోతిపుం... వలె నీ సంస్కరణలకొఱకై మనము పోరాడుట మంచిది... ...ని తిలకుమహాశయుడు యుద్బోధించుటచే పాలకులయా... ...నుడియాసయమ్యెను. లక్నోలో మహాసభాసమావేశము... ముస్లిమ్‌లీగు సమావేశమును, యొకదానితరువాత నొకట... ...మ్యెను. సంస్కరణములందు హిందూమహామ్మదీయు... ...యేపరిమాణముల నుండవలెనో యచట నిశ్చయ... ...తిరిగి యిరుజాతుల యైక్యతాశక్తితో దేశీయకార్య

క్రిమము ప్రారంభమయ్యెను. సంస్కరణల చర్చ జరుగుచున్న పుడు హిందూమహమ్మదీయులు కలసి వారివారి ప్రత్యేకాభిప్రాయముల (యోజనల) తేల్చుకొని వానిని మహాసభయందును ముస్లిమ్‌లీగునందును నుద్బోధించిరి. ఈవిధముగా నిరుజాతులవారును నొండొరుల వాదవివాదముల త్యజించి స్వరాజ్యబాటను బాగుపరచిరి. దేశమునందంతటను ఘంటాపథముగ "స్వరాజ్యము మన జన్మహక్కు" అని తిలకుమహారాజుగారు చాటిచెప్పిరి. ప్రజలకీ జన్మసిద్ధ యధికారజ్ఞానమును కలిగించుటకు విదుషీమణియగు అనిబిసెంటును లోకమాన్య తిలకుగారును స్వరాజ్యసంఘమును స్థాపించిరి. ఇంతలో యూరపుసంగ్రామము సమాప్తమయ్యెను. రౌలతు చట్టము, పంజాబుహత్యలు, ఖిలాఫతునకు విరుద్ధముగా నన్యాయము, రాజకీయరంగమునకు తన సత్యాగ్రహాస్త్ర సహితముగా సహాయనిరాకరణోద్యమములో గాంధిగారేతెంచుట లాదిగాగల విషయములగురించి క్రిందటిప్రకరణములో చర్చింపబడినది. దేశమునందీసమయమున కలిగి [illegible]ంచలనమును జూచినచో పురాతనములును, సంకుచితము [illegible] నగు మహాసభ పూర్వోద్దేశములు స్వీకరించి దేశీయులూ [illegible] కూరుచుండుట యసంభవము. నాగపురమున నూతనరీతి [illegible] కాంగ్రెసుమహాసభ యేర్పరుపబడెను. అందు స్వరాజ [illegible]నకు పునాదులు వేయబడెను.

ఇంతవర కాంగ్లేయ ప్రభుత్వరాష్ట్ర విభజ[illegible] [illegible]ంస రించియే మహాసభాకార్యక్రిమము నడుప[illegible]

ఇపుడు నాగపురమున జరిగిన కాంగ్రెసుయేర్పాట్ల ననుసరించి భాషాప్రయుక్తరాష్ట్రము లేర్పరుపబడి నాయూరాష్ట్రములకు స్వీయకార్య నిర్వహణ స్వతంత్రత లీయబడెను. భారత వర్ష మేయొక కేంద్రమునుండియు శాసింప ననువుకానంతటి పెద్దదేశము. ప్రతిరాష్ట్రమును స్వీయకార్య నిర్వహణ మొనర్చుకొనుచో దేశీయకార్యక్రమమంతయు నతి సులభమగును. రాష్ట్రసంఘములన్నియు పెక్కువిషయములందు స్వతంత్రత కలిగియుండి మహాసభకు లోబడియుండుటకు నిశ్చయింపబడి రాష్ట్రీయప్రతినిధులకై యొక పెద్దసంఘ మేర్పాటుజేయబడెను. మహాసభయందుగూడ నధికసంఖ్యాకులుండగూడదు. ప్రస్తుతము దేశము సమరసన్నాహమునసుండుటచే నావశ్యకమగు పనులకు ప్రతిసమయమునను నందరు కలియుటకు వీలుండదు. అందుచే 15 మంది వ్యక్తులతోగూడిన కార్యనిర్వాహకవర్గమొక టేర్పాటుచేయబడెను. మనలక్ష్యము గ్రామపంచాయతులవరకును జేరునదిగనుక, జిల్లా, తాలూకా, గ్రామ సంఘ[illegible]లాయాప్రదేశములం దేర్పరుపబడెను. స్వరాజ్యసాధన[illegible]కు వలయు ద్రవ్యమునకు "తిలకుస్వరాజ్యనిధి" యేర్పా[illegible]గావింపబడెను. ఈ సంవత్సరమున నేగ్రామమున వసూలై[illegible]ధి నాగ్రామముననే యధికాంశమును ఖర్చుపెట్టునట్లేరా[illegible]గావింపబడెను. ఆ నిధినుండి 500 రూపాయలు తాలు[illegible] సంఘమునకును 1000 రూపాయలు జిల్లాసంఘమునకు[illegible] 1000 రూపాయలు రాష్ట్రీయసంఘమునకును 500 [illegible]లు దేశీయమహాసభకును పంపబడవలెను. ఈద్రవ్య

మునుండియే నాయీసంఘములు తమతమ ఖర్చులను జరుపు కొని నిధి వసూలై యుండని గ్రామములకు సహాయము జేయ వలెను. ఇపుడు తిలకుస్వరాజ్యనిధి యెక్కువగా స్వదేశీ ప్రచారమునందును, జాతీయవిద్యాలయములకొరకును వ్యయ పరుపబడినది.

ప్రప్రథమమున మహాసభయొక్క స్వీకృతిని బడసిన యే సంఘమైనను మహాసభకు ప్రతినిధుల నెన్నుకొనగలిగి యుండెను. కాని యీ ప్రతినిధులకు హద్దులేకుండెను. ఇపుడు రాష్ట్రీయసభ, జిల్లా తాలూకా సంఘములద్వారా, తన ప్రతి నిధుల నెన్నుకొనుచున్నది. ఈవిధముగా మహాసభకు 50000 ప్రజలకొక ప్రతినిధివంతున నెన్నుకొనబడుటకు నిశ్చయపరుప బడెను. నాల్గణాలనిచ్చి మహాసభాధ్యేయము నంగీకరించిన ప్రతివ్యక్తియు సభాసదుడగును. ఆతడితరకాంగ్రెసు సంఘము లకును, మహాసభకును ప్రతినిధుల నెన్నుకొనగలడు. ఈ విధముగ స్వరాజ్యమునకు భావి బాధ్యతాయు సంఘము తయారగుచున్నది. సూరతు కాంగ్రెసునకు పిమ్మ మహా సభాధ్యేయము సరిగా నియతమొనర్పబడినదని మన గియు న్నను నది సంకుచితమని చెప్పకతప్పదు. 4, 5 వేల వత్సర ములు అవిచ్ఛిన్నముగ స్వరాజ్యమనుభవించిన శము యొక్క జాతీయమహాసభ బ్రిటిషుసామ్రాజ్యాధిపత్య ంద స్వరాజ్యమునందవలెనను కోర్కెయందు బందీకృత నో నది సంకుచితత్వముమాత్రమే యగును. (సక్రమము శాంతియుతములును, నగు సమస్తసాధనలద్వారా

మున సత్వర స్వరాజ్యస్థాపన మొనర్చుటయే దేశీయమహా సభాధ్యేయముగ నాగపురమున జరిగిన కాంగ్రెసుమహాసభ యందు నిర్వచింపబడెను.

మన యిష్టమగుచో బ్రిటిషు సామ్రాజ్యాంతర్గత స్వరాజ్యముస్థాపించుకొనవచ్చును. లేకున్నచో స్వతంత్రరాజ్య స్థాపన జేసుకొనగల్గుదుము. దేశీయపక్షమువారును, మిత వాదులును, స్వతంత్రవాదులును గూడ నిందులో గలసి పని చేయుట కనువుగానుండునట్లు దేశీయమహాసభాధ్యేయము సువిశాలమైయున్నది.

సహాయ నిరాకరణము

దుష్టునకు దూరముగ నుండవలెనని భక్తకవియగు తులసీదాసు చెప్పియున్నాడు. ఇటులనే దుష్టునకు దూరమున నుండియే నమస్కరింప వలెనను లోకోక్తికూడ గలదు. భారత వర్షమున నాంగ్లేయ ప్రభుత్వ మొకవేళ ప్రజల కనుకూలముగ నుండని చోదానికికూడ సుదూరనమస్కార మొనర్చి యాప్రభుత్వముతో నేవిధమగు సంబంధమును యుంచుకొనగూడదు. ప్రజలులేనియడల ప్రభుత్వముగాని పాలనముగాని యొకనిమేష మైనను మనియుండజాలదు. ప్రజలయస్తిత్వము వల్లనే రాజుండుట గల్గుచున్నది. మనము రాజ్యప్రజలుగానుండ నిష్టపడనిచో రాజెవ్వరిపై పాలన మొనర్చును? రాచకార్యనిర్వహణమునకు ప్రజలలో యోగ్యులగువారు రాజునకు కావలసియే యుందురు. ఇందువల్లనే ప్రభుత్వము వారల నుద్యోగులుగా నుంచుకొనుచున్నది. ప్రజాహితైషులై జనులు రాజకీయోద్యోగములు జేయకుండిన రాచకార్యనిర్వహణ ... కాజాలదు సరిగదా రాజ్యము దుష్టతనుగూడ చేయజా... ఈవిధముగ నెవరితోనైనను సంబంధము వదలుకొని ...జనులందు నయమునగాని భయమునగాని జోక్యము కలిగిం...కొనకుండుటయే సహాయనిరాకరణ మొనర్చుటయని చెప్ప...చున్నది.

సహాయనిరాకరణ మొనర్చుటలో మనమం... మెరుగవలసిన యొక ప్రత్యేకవిషయమునకు గాంధి ...క్కువ ప్రాముఖ్యత నిచ్చుచున్నారు. మనము ప్రభుత్వ... ...తో

నొనర్చుచున్న సహాయనిరాకరణముయొక్క తాత్పర్యము వారినిగాని, వారి రాచకార్యముల నిర్వహించు యుద్యోగీయులనుగాని ద్వేషించుటగాదు. దురంతములగాపించుచున్న రాజ్యపద్ధతులపైనను, నా దుష్కార్యములపైనను, మనకు ద్వేషము గలదు. ప్రభుత్వము సంస్కరింపబడి యొకవేళ ప్రజానురంజకమగుచో తిరిగి మనము సహాయముజేసి దానితో గలిసియుండవచ్చును. సహాయనిరాకరణ స్వభావమును గుర్తింపకయే దాని మూలమున [పాదున] విషమున్నదనియు, ద్వేషముకలదనియు నాక్షేపణజేయువా రనేకులు గలరు. ఈ చేయబడుచున్న సహాయనిరాకరణమందును తదితరమగు పనియందును గల వ్యత్యాసము నారయుచో నా యాక్షేపణ లెంత వ్యర్థమైనవో స్పష్టపరుపవచ్చును.

సహాయనిరాకరణ ముధృతముగా సాగినది. ఈ యాందోళనయం దెక్కువ ప్రాముఖ్యతబడసిన విషయము లీక్రింద నుదహరింపబడుచున్నవి.

1. [illegible] భుత్వశాసనసభా బహిష్కరణము, 2. ప్రభుత్వోద్యో[illegible]ల బహిష్కరించుట, 3. ప్రభుత్వపాఠశాలల బహిష్కా[illegible]ము, 4. ప్రభుత్వపు కచ్చేరీల కరుగకుండుట, 5. ప్రభు[illegible]నువారిచ్చు బిరుదుల త్యజించుట,

[illegible] ప్రభుత్వము భారతదేశమును స్వయముగ పాలించుచున[illegible] కాని రాచకార్య నిర్వహణయందు భారతీయుల యభిప్రా[illegible] ములనుగూడ దీసికొనుచుంటిమని జెప్పుటకు రావ[illegible] కొక్కకరాష్ట్రీయ శాసనసభయును దేశమున

కంతకును కేంద్రశాసన సభయును, ప్రభుత్వమువారు స్థాపించియున్నారు. ఈ శాసనసభలలో భారతీయుల యధికారము పూర్ణానుస్వార సదృశము. ఇంతవరకుగల శాసన సభాచరిత్ర సాక్ష్యమునుబట్టి శాసనసభలకు వెళ్ళి భారతీయప్రతినిధులేమియు చేయజాలకపోయిరని జెప్పవచ్చును. ఈశాసనసభలద్వారా నెక్కువ యధికారములు ప్రాప్తించునను యాశచే గౌరవనీయులగు మన నాయకులు వారి యమూల్య సమయమును వీనియందు వెచ్చించుచున్నారు. పై నుల్లేఖింప బడిన దురంతముల పిమ్మట నిన్నిసంవత్సరముల యనుభవమున కుపరి వీరిం కను శాసనసభలకు వెళ్ళుట ప్రభుత్వమువారొనర్చు పాపకార్యముల భాగస్వాములగుటతో సమానమైయున్నది. భారతీయప్రతినిధులు శాసనసభలకు వెళ్ళుచుండునంతవరకాంగ్లేయులు ప్రపంచమునకు హైందవుల యిచ్ఛానుసంతసములతోనే [illegible]యా పనుల నొనర్చితిమని జెప్పగల్గుదురు. బాధ్యతయంత[illegible] కేవలము తమమీదనే లేదని మనస్సమాధానమును [illegible] వారు పొందగలరు. దీనినంతయు నిరోధించుటకు శాసన[illegible]ల పరిత్యజించు టావశ్యకము.

ప్రజల నవమానించుచుండు ప్రభుత్[illegible]ద్వారా లభించు సన్మానములు, బిరుదులు, గూడ నన్ని[illegible]ములను నవమానకరము లేయగును.

ప్రభుత్వోద్యోగముల పరిత్యజింపవలసిన [illegible] పైన జెప్పబడియున్నది. పాఠశాలలయొక్క[illegible]

యొక్కయు త్యాగరహస్యము "జాతీయవిద్య, కోర్టులు, పంచాయతులు" అను ప్రకరణములలో దెలుపబడును.

నిజమగు సహాయనిరాకరణమున ప్రభుత్వముతో నెవ్విధమగు సంబంధము నుంచుకొనగూడదు. నీతియుతములును, సదాచారములును నగు శాసనములకు మాత్రమే బద్ధులమై యుండవలయును. ఈ శాసనోల్లంఘనోద్యమ పరిణామ ముపద్రవముగాకుండ ప్రతివ్యక్తియు జాగరూకతకలిగి యుండవలయును. ఇందువల్లనే యీసహాయనిరాకరణము సత్యాగ్రహమని చెప్పబడినది. మనము సహాయనిరాకరణ మొనర్చినపుడు దాని పరిణామము ప్రజల నుపద్రవమునకు దింపుటయు మనము వారల స్వాధీనములో నుంచుకొనలేకపోవుటయు నగుచో నది (సత్యాగ్రహవిరుద్ధమని) దురాగ్రహమని చెప్పబడును. మనము ప్రభుత్వమువారి వస్తువుల ముట్టు[illegible]నరాదనియు వారినౌకర్ల ద్వేషింపరాదనియు ధ్యానము[illegible]లెను. రాచకార్యములందుదప్ప నితరపనులన్నిటియందున[illegible] వారికి సహాయపడుదుము. రోగగ్రస్తులగుచో వారిని పే[illegible]ంచి సేవాసుశ్రూషలొనర్చి వశపరచుకొందుము.

[illegible]వులను బలముచే జయించిన యుదాహరణములు చరిత్ర[illegible]దనేకములు గలవు. కాని వారి దుండగముల సహి[illegible]మచే వారల వశమొనర్చుకొనిన ప్రమాణములు [illegible]. ఒకవేళ నొకానొకవ్యక్తితో మరొకరి యుపా

యము నుపయోగించిన యుదాహరణములు దొరకినను యీ సహనోపాయముచే పాదుకొనిన గొప్ప ప్రభుత్వమును గెలువ వలెనన్న ప్రయత్నము ప్రపంచములోనికెల్ల భారతదేశమే ప్రప్రథమమున జేసియున్నందున దీనినిగురించి యధికముగా స్పష్టీకరింపవలసిన యవసరముగలదు.

అనుభవజ్ఞులగు పెద్దమనుష్యులు శరీరబలముతో దుష్టు నెదిరించునెడల నాతని దుష్టత్వ మతిశయించుననియే నెల్లపుడును చెప్పుచున్నారు. వైరమువలన వైర మినుమడించుచునే యుండును. కాని క్షమవలన వైరము నశించును. దుష్టునకు వశపడకుండ నాతని దుండగముల సహించుచో వాడు తన దౌష్ట్యమునకు సిగ్గుజెంది పశ్చాత్తాపబడుటయేగాక తన స్వభావమునుగూడ మార్చుకొనును. ఈ సిద్ధాంతము ననుసరించియే మహాత్మాగాంధిగారు సహాయనిరాకరణమునకు "శాంతియుత" మను పదమును జేర్చియున్నారు. ప్రపంచమున మనుష్యులొండొరులతో కొట్లాడి యొకరినొకరెంత సంహారణ [illegible]నర్చుకొనిరో యంత మరియేయితర ప్రాణియు తమజాతిని [illegible]త్యు ముఖమున కనిపి యుండలేదు.

సంస్కరణయు, విజ్ఞానమును, సాధనలును, [illegible]గు చున్నకొలది వానివెనువెంటనే హత్యాపరిమాణ [illegible]ద్ధి యైనటుల దోచుచున్నది. మనుష్యునివద్ద సాధన[illegible]గ్రి తక్కువై నాగరికతా వికసనముగాని దశయం దొక్క[illegible]ను ష్యుడొకేసమయమున మరొకనినిమాత్రమే మారణ[illegible]

కలుగుచుండెను. ఇపుడొకవ్యక్తి, బాంబు ఫిరంగులచేతను విషవాయువులజేతను, వందలకొలది మనుజుల నొకే సమయమున సంహరింప గలుగుచున్నాడు. ఇది సంస్కరణ నొందిన కాలముగా చెప్పబడినమీాదటకూడ ననాగరికమును వినాశకరములునునగు నీసంహారణములు గతయూరపు యుద్ధమునందు ప్రపంచమునకు ప్రత్యక్ష దృగ్గోచరములయ్యెను. వాని విషఫలితముల ప్రపంచ మింతవరకును యనుభవించుచునే యున్నది. అప్పుడే యాకాశము నైర్మల్యము నొందలేదు. ప్రపంచాకాశమున యుద్ధమేఘములు క్రమ్ముచునే యున్నవి. ఈసమయమున శాంతిమయ సత్యాగ్రహ సమరము ప్రపంచమున కాశీర్వాద సదృశమై వెలయగలదు. మెల్లమెల్లగా ప్రపంచమునందు హింసాత్మకయుద్ధమును దొలగించుటయే దీని యుత్తమగుణమైయున్నది. యుగధర్మానుసారముగ నీ శాంతియుత సహాయనిరాకరణమును మహాత్మాగాంధిగారు ప్రపంచ[illegible] మ్ముఖమున నుంచినారు. వారికి దీనియం దవిచలితమగు [illegible]్వసము గలదు. భారతవర్షముద్వారా వారీగుణపాఠవ[illegible] ప్రపంచమున కంతకును నేర్పగోరుచున్నారు.

[illegible]దితర కారణములవలనగూడ నహింసాత్మక యుద్ధాను సర[illegible]ననే భారతదేశ కల్యాణ మిమిడియున్నది. ప్రస్తుత[illegible] శాంతిసత్యాగ్రహ సమరమునకు మినహా మన[illegible]ము జేయజాలని స్థితియందున్నాము. మనమస్త్రబల ముప[illegible]రుచో మనవద్ద తగినసాధనములు లేకున్నవి.

అస్త్రబలమున శతృవుల జయింపగలుగుటకు కనీసమొక శతాబ్దమైన పట్టును. అంతవరకును మనమీస్థితియందుండజాలము. ఈ శతాబ్దము పూర్తియగుచుండగనే మనపేరూరులు తొలగి పోవునంతటి దుస్థితియందు ప్రస్తుతము మనముంటిమి. ఇందు వలన నహింసను తన ధర్మమని తలుప నతడుసహిత మిపుడైన నహింసాశ్రయము దీసికొనుటుచితమగును. దీనిని ధర్మమార్గ మని తలపనివా రనుభవమార్గమనియైనను యెంచవలెను. ధార్మికదృష్టితో చూచినను వ్యావహారికదృష్టి నీక్షించినను యీ సమయమున నహింసాత్మక శాంతియుత సహాయనిరాకరణమే భారత దేశోద్ధరణమొనర్చు మూల మంత్రము.

స్వదేశీ

అసహాయవాది తన మనోమాలిన్యతను బాపుకొనక మనసున ద్వేష ముంచుకొని యుండు నంతవర కతడు బాహ్యమున కనబరచు యహింసానటనలవలన వాని సహాయనిరాకరణ మహింసాత్మకమనిగాని, శాంతియుతమనిగాని, పిలువబడజాలదు. అన్యాయపరులతో సహాయనిరాకరణ మొనర్చునతడు స్వయముగ తాను న్యాయానువర్తియై యుండవలయును. ఇతరులవలన చెడినస్థితిని బాగుచేయుటకు ముందు తనవలన సంభవించిన దుస్థితిని సంస్కరింపవలెను. విదేశవస్త్రములపై నాధారపడియుండి మనస్థితి నధోగతిపాలు జేసికొనుటలో మన మతిశయ ఘోరాపరాధ మొనర్చితిమి.

మనుష్యునకు శారీరకావసరములలో ముఖ్యమైనవి అన్నవస్త్రములు రెండు. ఈ రెంటికొరకితరులపై నాధారపడువారు పెరవారి దాసత్వమునకొడబడి తీరవలెను. స్వతంత్రముగ [illegible]నుండగోరు దేశ మీరెండు ముఖ్యావసరములకొరకును [illegible]శ్రితమై యుండగూడదు. కడచిన మహాయుద్ధమున ఖాద్య[illegible]ర్థములకొరకితరులపై నాధారపడియుండు యింగ్లండు[illegible]ము తనకనేకానేక సాధనములుండియు పడిన కష్టముల[illegible]లకించినమన మందువలన కలిగిన యనుభవములో లా[illegible]నందవలయును.

మనకు అన్నముకొరకితరులపై నాధాపడవలసినయగత్య[illegible] వస్త్రముకొరకు పరావలంబులమగుటకు మన యవివే

కమేగాని వేరొండుకారణముగూడ లేదు. మనదేశమున వలసి నంత ప్రత్తి యుత్పత్తియగుచున్నది. కాని మనముధరించువస్త్ర ములకై దూది విదేశములకు వెళ్ళుచున్నది. వెళ్ళుటకగు రైలు ఖర్చులు, ఓడఖర్చులును, విదేశములలో దానిని యేకుటకును, నూలుతీయుటకును, నేతనేయుటకును పట్టు యెక్కువకూలియు, తిరిగి వీనిని మనదేశమునకంపుటకగు నోడఖర్చులు, రైలుఖర్చు లును యీవస్త్రములపై బడుచున్నవి. ఈ రాకపోకలఖర్చు వృథాగా నెక్కువ యగుచుండుట ప్రత్యక్షమై యున్నది. ఎక్కువకూలివలన గుడ్డఖరీదుసైత మెక్కుడగుటయేగాక మన సోదరులు కూలినుండి వంచింపబడుచున్నారు. ఇది "తనకుమాలిన ధర్మము" అన్నసామెత యయ్యెను. సంవత్సరమునకు నాల్గు నెల లూరకపనిలేక నింటకూరుచుండు మనరైతులు యేకుట యం దును వడుకుటయందును నాసమయమునుగడపినయెడల మనకు నూలునకే కొదువయు లేకుండును. రైతులు తమవస్త్రముల స్వయముగా నేసికొన్నను లేక సాలెవానిచే నేయి చుకొన్నను కూడ చవుకలో లభించును ప్రస్తుత మరువదికో రూపా యలకు పైగా విలువగల విదేశవస్త్రములు భా దేశమున దిగుమతి యగుచున్నవి. ఈ ప్రవాహము నరికట్టి దీనినుండి మనము రక్షింపబడునెడల నీ ధనము రైతులయిం ను నేత వాండ్ర గృహములను జేరి వారల దారిద్రిత నె యంశ ముల దూరమొనర్పగలదు. ఇది మనచేతిలోని పనియై న్నది. మనము స్వలాభమును మరచి యీ ప్రస్థుతస్థితికి యు న్నాము. రాజకీయ పారతంత్ర్యమునకు మరిక్కొన్ని

ణములు కూడ కలవు. కాని వాటికి మన ప్రమత్తతయే ముఖ్యకారణము.

తెలుగునాటియందెంతో ప్రయాసమున కొంచెము సన్నని గుడ్డ తయారగుచున్నది. తెలుగుసీమవంటి దాని యందే ననధికమగు గుడ్డ తయారగుచో భారతదేశమందంతటను యెల్లవారికిని యెక్కువ పరిమాణమున గుడ్డ యేరీతి నుత్పత్తికాగలుగును? కాన యంత్రములులేకుండ భారతదేశమున పని జరుగజాలదను సందేహము సహజముగనే కలుగ వచ్చును. కాని యీ సందేహము సరియైనదికాదు. ఆంధ్రదేశమున నుత్పత్తియగు వస్త్రములవంటి వస్త్రములు దేశమునందన్నిప్రాంతములందును వలయునన్ని, మిల్లువస్త్రములకంటె కూడ చవుకగా, నుత్పత్తియగుచుండెను. మిల్లుయజమానులు దానితో సక్రమమగు పోటీచేయజాలకపోయిరి. ఇందువల్ల వారు దానిని నిరాకరించి యెదుర్కొనిరి. దీని విస్తృతవర్ణన మును "[illegible]రతదేశమున కెటుల నష్టము కలిగె"నను వ్యాసము నందు [illegible] వుడు.

[illegible]ది కేవలము భారతదేశవిషయమైనది. అహింస,
శాంతి [illegible] దేశము లొక్క భారతదేశమునకేగాక సమస్త ప్రపం
చమ[illegible] [illegible]క్కైన రీతినే స్వదేశీ సందేశముకూడ విశ్వమంతకు
నై[illegible] [illegible]వ్నది. అత్యధిక వస్తూత్పత్తియే వర్తమాన ప్రపంచా
చా[illegible] [illegible]ంనది. యంత్రముల సహాయమున తమ యవసరముల
[illegible]కెక్కువ వస్తూత్పత్తిజేయు దేశములు సరుకు విడుదల

కొఱకై విదేశీయ విపణివీధుల కరుగవలసి వచ్చుచున్నది. ఇందుకు భిన్నముగా నా బౌజారులపై నధికారమును స్థిరీకరించుకొనిన వారుండుటవలన నే దేశప్రభుత్వాధికారముగల బజారున నా దేశవాక్యము పరిపాటియగుచున్నది. యూరపు ఖండదేశములు తమ సరకు నిడుకలకొరకై విదేశ వర్తకవీధులను వశపరచుకొనుటతోపాటు తమ రాజకీయాధికారమును పరదేశముల పాదుకొల్పు దృష్టితో కూడ నుండుచున్నవి. గత యూరపు మహా సంగ్రామమునకును, యిపుడావరించియున్న యుద్ధమేఘ మాలికకును యిదియే కారణము.

ఈ తరువాత నెక్కుడు భారీగా వస్తువుల నుత్పత్తి చేయు ఆచారమువలన మిల్లుయజమానులయొక్కయు, మిల్లు కూలివారలయొక్కయు రెండు పెద్ద సంఘములేర్పడెను. పెట్టుబడివల్లను, బుద్ధిబలమువల్లను మిల్లుయజమానులశేష ధనవంతులైరి. ఈ ధనార్జనమున తాము చెమటోడ్చుచుంటిమని కూలీలనుచున్నారు. "ఉదయము మొదలు సాయంత్రమువరకు వాయుసంచారమైన సరిగాలేక కుళ్ళుచు, [illegible]ద్ధివిధ్వంసకారక యంత్రధ్వనియందు మేము పనిచేయవలసి వచ్చుచున్నది. పశువువలె యంత్రాగార పరిసర దుర్వాసనాయుత అపరిశుద్ధ ప్రదేశమున రాత్రినంతయు మాకు గ[illegible]పవలసి వచ్చుచున్నది. భార్య, పిల్లల సుఖమును మేము పరిత్యజింపవలసినవార మగుచుంటిమి. ఇంతశ్రమ [illegible]గంవి చినను కూడ యుపాధి నిల్పుకొనుట కింత ప్రసాదవ[illegible]

కేమియు దొరకకున్నదని" వారనుచున్నారు. కూలివాండ్ర స్థితి సహింపరానిది. వారి యసంతోషము సరియైనది. ఈ యసంతోషము ప్రపంచమునందంతటను వ్యాపించుచున్నది. దీని యునికి సర్వత్ర నన్నిపనులందును కూలీల సమ్మెకట్టుల వలన నెరుకపడుచున్నది. ఈ యసంతోష మతి తీవ్రరూపమును దాల్చినచోట సమ్మెకట్టుల (హరతాళముల) వంటి వక్రపద్ధతుల వీడి కూలివాండ్రు "బోల్షవిజము" అనునొక విధానము ననుసరించిరి. ఇపు డిట్టి పద్ధతిరష్యాయందు కలదు.

స్వదేశీయందీ యన్నిదుఃఖములకు నివారణోపాయము గలదు. మన ముఖ్యావసరములకు స్వగ్రామమునందుగాని పరిసరములగాని నిర్మింపబడు వస్తువుల వాడుటయే స్వదేశీయనబడును. ఒక వస్తువులేకుండ పనిజరుగుచున్నను ఆవస్తువు దొరకిన పని తేలికయగుచో దాని నితరులవలన తీసుకొనుటయందేదోషమును లేదు. కాని నేను తేలికయని పనికుపయోగించుచున్న వస్తువు రేపు ముఖ్యావసరమగుచున్నది. ఇందువలన దూరమున దొరకునట్టియు, యితరులపై నాధారపడవలసి వచ్చునట్టియు వస్తువుల వాడుటయందు వివేకమును నిగ్రహమును నుపయోగింపవలెను. ఇదియే "స్వదేశీ" ధర్మమై యున్నది.

రముసదొరకు వస్తువులు మరొక కారణమునగూడ మునకు తేబడకూడదు. పరిశుభ్రత నెక్కడను కోరు

వారు బజారు తినుబండారపు వస్తువుల ముట్టుకొనరని యందరకు తెలియును. ఖాద్యపదార్థముల నుంచవలసినంత శుభ్రతగా మిఠాయి వగైరాల నుత్పత్తి జేయు వర్తకులుంచుదురో లేదో మనకు తెలియదు. కాని దుకాణదారులు సాధారణముగా వస్తువులను శుభ్రతగా నుంచకపోవు టనుభవమై యున్నది. దూరమున, సహకారమైనను త్వరలో చేరజాలని దృష్టిబాహ్యమున, నుత్పత్తియగు వస్తువులుగూడ నిటువంటివేయై యున్నవి. హైందవులు తేనీరును చాలకాలమునుండి త్రాగుచున్నారు. కాని తేయాకుతోటల కూలీలపై జరుపబడు యత్యాచారములిపుడు తెల్లమైనవి. అస్సాము మొదలగు ప్రాంతములందు తేయాకుతోటల కూలీలపై జరుపబడు దురంతరములం జూచినవారును, వినినవారును తేనీరు త్రాగుట కూలీల రుధిరపానమొనర్చుటతో సమమని చెప్పుచున్నారు. విదేశపంచదారయం దెముకలపొడి కలుపబడుచున్నదను విషయ మందర మెరింగినదే. మనముపయోగించు రబ్బరు ఆఫ్రికాయందలి కాంగోయను రాజ్యమున తయారగుచున్నది. దానియందు పనిచేయు కూలీలపై జరుగు దురంతములు వినినపుడు హృదయము చలించి ద్రవీభూతమగుచున్నది. మనము తమలపాకులయందుపయోగించు కాచు మాండవీ పరిసరప్రాంతపు టడవులయందు తయారగుచున్నది. దానిని తయారుచేయు మనుష్యులు కోతిమాంసమును తినుచున్నారు. వారు మ[illegible]ము వండుకొనిన పాత్రలను శుభ్రపరుపకయే వాటియం[illegible]

ను సైతము శిక్షించుచున్నారు. ఈపని కండ్లార గాంచినచో తిరిగి యెప్పుడైన కాచము నుపయోగింప మనసొప్పుకొనునా? మనముపయోగించు వస్తునిర్మాణమునందు జరుగు పాపముల కును, దురంతములకును, యశుభ్రతకును, మనము భాగస్తుల మైయే యుండవలయును. ఈ హేతువులచే మనకు తెలిసి యుండి పరిసరముల తయారగు పరికరములనే యుపయోగించుట ధర్మాచరణ, సదృశము. *

---

* విదేశ వస్త్రముల నుపయోగించుట మతరీత్యా హిందూమహమ్మదీయులిద్దరకు పాపకార్యమై యున్నది. "పాయొనియ"రను పేరుగల పత్రికయందు విదేశ వస్త్రములలో ఆవుకొవ్వు కలుపబడునని ప్రకటింపబడెను. సాధు మహాసభా (బీహారు) కార్యదర్శియగు శ్రీ పరమహంస జగదీశ్వరానంద స్వాములవారు (పాట్నా) 1922 వ సంవత్సరము జూన్ 26 వ తేదీగల "వర్తమాన"యను పత్రికయందు పాయొనియర్ పత్రిక విలేఖరియొక్క కొవ్వు కలుపరను వార యబద్ధమని ఖండనచేసి యున్నాడు. "యచ్ నస్పేట్ థ్యోరీ ఆఫ్ సాయిజింగ్" అను నాంగ్లేయ గ్రంథమును చూచిన మాంచెస్టరునందు తయారగు గుడ్డలలో విషమును, కొవ్వును కలుపబడుచున్నదని విశదమగుచున్నది. ఈపుస్తకము 1922వ సంవత్సరము జనవరి నెలలో ముద్రింపబడినది. ఈ పుస్తకము మాంచెస్టరుయిన్ ప్రింటింగ్ కంపెని, 65 కింగ్ స్ట్రీటు లో దొరకును. పుస్తకమునందు 7, 9 పేజీలలో కొవ్వుకలుపు విషయమై వ్రాసియున్నది. 11, 13, 32 పేజీలలో గేదెల యొక్కయు, ఆవులయొక్కయు కొవ్వు కలుపబడునను మాట విశదముగా వ్రాయబడియున్నది. "కోర్బాలు అండ్ హబ్యామ్ గారి పుస్తకములలో విదేశపు రంగుబట్టలకు రంగు పక్కాగానుండుటకై 900 గాలనులకు 300 గాలనుల చొప్పున ఆవుల యొక్కయు పందు[illegible]యొక్కయు నెత్తురు పోయబడుచున్నదని వ్రాయబడియున్నది. వి[illegible]కారణ మన మత విరుద్ధమగుటచే వానిని బహిష్కరించుట [illegible]యున్నది.

జనులయందు ప్రతివారును యీధర్మము నాచరించు నెడల లోభులు తమ వస్తువుల నుత్పత్తిగాని వినియోగము గాని చేయజాలరు. కాన వారికి విదేశములకుం జని యచట తమ రాజ్యాధికారము నెలకొలుపవలెనను దురాశకూడ నుండ జాలదు. ఈ పిసినిగొట్టువారియందు లోలోపల జరుగుచున్న వాదవివాదములు, కొట్లాటలు, యధికారాంశము నివారణ మైపోవును. ప్రజలు తమతమ వస్తువులనుగాని సమీప మున తయారగు వస్తువులనుగాని, యుపయోగించుటకలవాటు పడినచో, పెద్దపెద్ద యంత్రాగారముల యవసరముకూడ నుండజాలదు. అందువలన మిల్లు యజమానులయొక్కయు కూలీలయొక్కయు సమస్యకే తావులేకుండును.

స్వదేశిధర్మము నాచరించు ప్రజలు విదేశములతో నే వ్యాపార సంబంధము నుంచుకొనగూడదని మేము చెప్పుట లేదు. మనవద్ద తయారు కాజాలనటువంటియు, అదిలేనియడల మనము పనిని సరిపెట్టుకొనలేనటువంటియు, వస్తువును పరదేశ ములనుండి యైనను మనము తప్పక కోరవలయును. కాని విదేశవ్యాపారులు వారివస్తువులచే మన యంగడివీధుల నింపి నిరాటంకముగ జరుగుచున్న మనవ్యాపారముల నష్టపరచుచో నటుల కానీయరాదు. జీవనసుఖముకొరకును, సదుపాయముల కొరకును, విదేశములతో వ్యాపార మంచుకొనగలుగుదుము. కాని జీవితమును నిస్సారమొనర్చుకొనుటకు పరదేశ సంబంధ ముంచుకొనజాలము.

వర్తమానమున భారతదేశ మెల్లెడలనుండియు కొల్లగొట్టబడుచున్నది. వెరవుండియు తిండిలేక ప్రజ లాకలిచే మలమల మాడుచున్నారు. ఇపుడు వారి జ్ఞాననేత్రములు తెరువబడినవి. ఈజాగృతియందు భారతీయులు తమ పురుషార్థముల ప్రకటించుకొనగల్గిన వారల కల్యాణమై తీరును. దానితోబాటు ప్రపంచమునకుకూడ ననేక సంకటములనుండి విడివడి యౌన్నత్యత నందుటకు మార్గము లభించును.

49

జాతీయవిద్య

పూర్వకాలమున భారతవర్షము స్వదేశీ ధర్మరూపమును గుర్తించినట్లును, దానిని తన జీవితాచరణతో సమన్వయించుకొని వృద్ధిపరచినట్లును, ప్రపంచములో తనకు మహాదృష్టమున్న నేదేశమయినను జేసియుండవచ్చును. అటువంటి స్థితియందు సైతము వర్తమానమున భారతదేశ మాధర్మమున కొనర్చుచున్న యుపకృతి- విరుద్ధప్రవర్తనము, బహుశా నేయితర దేశమైనను, జరుపుచుండ వచ్చునుగూడ. భారతదేశము విదేశీయ సరకులనేగాక విజాతీయ విద్యనుకూడ స్వీకరించెను.

దేశీయ పరిస్థితుల ననుసరించి దాని విద్యావిధానముండవలయును. పరిస్థితుల నుచితరీతి నుపయోగ పరచుకొని జీవనమును విజ్ఞానమయముగను, సుఖాన్వితముగను రొనర్చుకొనుటే విద్యాదర్శకమై యుండవలయును. మనుష్యుల సర్వేంద్రియములు, సర్వశక్తులు, వికాసమును పొందుటే విద్యాభిప్రాయమై యుండవలయును. కాని యాంగ్లేయులు భారతదేశమునకువచ్చి జరిపిన విద్యావిధానమున దానియొక్క యుద్దేశాదర్శములు రాలేదు. ఎక్కువమంది యాంగ్లేయులీదేశభాషల నెరుగరు. ఇందుచే రాజ్యతంత్రము నడపుటకు వారికిని ప్రజలకును మధ్య రెండుభాషల నెరిగినవారి సంఘమొక టవసరమయ్యెను. ఇంత పెద్ద దేశపురాజ్య వ్యవ నడుపు కొరకు వారింగ్లాండునుండి గుమాస్తాలను తీసికొని ...రు.

దేశభాషలనెఱుఁగని యీ శ్వేతముఖు లిచటికివచ్చిమాత్ర మేమిజేయుగలరు? వారేమియు చేయఁజాలరు. కనుక నే వారికి భారతీయ గుమాస్తాల యావశ్యకత కలిగెను. చదువుటను, వ్రాయుటను నేర్చుకొని జనులు నౌకరీ చేయదగియుండవల యునను మహోద్దేశముతో వారిచే భారతదేశమున విద్యా పునాది యేర్పరుపబడెను. ఈయభిమత సాఫల్యము కొరకే పూర్తియగు విద్యాప్రణాళిక తయారుజేయుబడెను. ఈవిధా నాను సరణముగ విద్యనొందిన వారికి వెంటనే యుద్యోగములు దొరుక సాగెను. ఉద్యోగవాంఛాప్రేరితులై ప్రజలు లోభ మునజిక్కి నెమ్మది నెమ్మదిగా తమప్రాచీన విద్యాపద్ధతినిగూడ మరచిపోయిరి. నూతన విద్యాగౌరవ మెక్కుడయ్యెను.

నౌకరీచేయగల యోగ్యతనందిన విద్యావంతులు ప్రతి సంవత్సరమును పెరిగిపోవుచున్నారు. కాని గుమస్తాలసంఖ్య హద్దు గలదై మితముగా నుండుటచే నూతన విద్యావంతు లెందరో నిరుద్యోగులుగ నిలచిపోవుచున్నారు. ఇది సత్యమును సారగర్భితమును నగు విద్యయగుచో దేశమున నౌకరీగూడ నొకవృత్తి గాజాలదు. విద్యాధికు లేవృత్తినైనను జేయగలరు. కాని యీ నూతనవిద్యాపారంగతులు సర్కారునౌకరియును ప్రభుత్వసంబంధములగు న్యాయవాదిత్వ మాదిగాగల పను లనుదప్ప మరేమియు జేయఁజాలరు.

...ది యార్థికసంబంధమగు మాట. ఇదిగాక జీవనము త్త మ... పవిత్రముగను యుంచుకొనవలయునను లక్ష్యము

మరపింపబడియే యున్నట్లున్నది. విజాతీయ విద్యాపద్ధతులపై శిక్షితులైన భారతీయులకు తమ ధర్మముయొక్కయు గౌరవాన్వితమగు తమ పూర్వులచరిత్రయొక్కయు తమ దేశప్రాచీనాదర్శములయొక్కయుజాడ దెలియకబోవుటటుండ భారతదేశ భూగోళచరిత్రగూడ నెరుగలేనంతటి దుస్థితివచ్చెను. భారతీయుల యాచారనియమములు వారు మోటుగ భావించుచున్నారు. ఈ విద్యాధికులు భారతదేశమున సర్థశాస్త్రము లేనేలేదని నేర్చుకొని పశ్చిమదేశ శాస్త్రములనే యాతురతతో పఠించుచున్నారు. స్వదేశివస్త్రముల ధరించిన పని చేయుటలో నాటంక మొదవునని వారిదేశపు వేడిగాలిలో యుడికిపోవుటకు విదేశవస్త్రముల ధరించుచున్నారు. దేశభాషలందు తమ యభిప్రాయముల ప్రకటింపదగిన శబ్దజాలము, పటుత్వము, లేదని వా రింగ్లీషు నుపయోగించుచున్నారు. సర్వసాధారణ విషయములుసహితము తమ మాతృభాషయందు మాట్లాడజాలని స్థితికివారు వచ్చియున్నారు. కేవల బాహ్యస్వరూపముమాత్రమే విదేశీయమగుచో దానిని సులభముగనే తొలగింపవచ్చును. కాని ప్రజల యభిప్రాయములుగూడ విదేశీయములే యగునెడల స్వదేశోన్నతి కష్టసాధ్యమగుచున్నది.

ఇందువలన సహాయనిరాకరణమునకేగాక వేరు కారణమువలనకూడ ప్రభుత్వపాఠశాలల బహిష్కరింపసిన యావసరముగలదు. సహాయనిరాకరణ మున్నను

భారతదేశ విద్యావిధానము బాలకులలో తమ దేశీయభావనల పురికొల్పునదిగను, స్వదేశప్రేమ నొడగూర్చునదిగను, స్వాశ్రియులై మనునట్లొనర్చునదిగను, తేజోవంతులగునట్లు చేయునదిగను యుండవలయును. ఇది విద్యావిధాన నిర్ణయాధికారము మన హస్తగతమైనపుడుమాత్రమే కాగలుగును. ఇందుకొరకే జాతీయవిద్యాలయములు స్థాపింపబడినవి. మన విద్యాలయములందొసగు శిక్షణయంతయు మాతృభాషయందే నీయబడుచున్నది. ముఖ్యముగా జాతీయభాషయగు హిందీ భాషాజ్ఞానము కలుగజేయబడుచున్నది. అనుదినాభివృద్ధియగుచున్న దేశదారిద్ర్యము నడ్డగించుటకై రాట్నమువడకుటలాదిగాగల వృత్తి విద్యాభ్యాసమొనర్చుట విద్యార్థుల ధర్మకార్యమగుచున్నది. వారికి దేశీయ మహిమాజ్ఞానము కలుగజేయబడుచున్నది. మనుష్యునకెప్పుడును బీదతనమునం దనహ్యముగ నుండకుండునంతటి క్లుప్తముగ జీవితముంచుకొనునట్లును, పాపమొనర్చి భాగ్యము ననుభవింపవలెనను కోర్కెయొదవకుండునట్లును విద్య గరపంబడుచున్నది.

శ్రీ వేమన గ్రంథాలయము,
తేలప్రోలు.

అంటరానితనము

ప్రస్తుతము మనమొనర్చుచున్న యీ స్వరాజ్యయుద్ధమాంగ్లేయుల నీదేశమునుండి వెడలనడుపవలయునను యభిప్రాయముతోగాదని దెలిసికొను టత్యవసరము. భారతదేశము చిరకాలమునుండియు ననేకమంది ప్రజల కాశ్రయమొసగియుండెను. బయటనుండి వచ్చు ప్రజలిచట విజయమునందిన వారివలె నుండక యిచటివారితో కలసిమెలసియుండి యీదేశమునే తమ మాతృదేశముగ నెంచుచో వారికొరకెపుడును భారతదేశ కవాటము తెరువబడియేయుండును. కాని యాంగ్లేయులిచట యజమానులుగ నుండగోరుచున్నారు. వారు మన మిత్రులవలె నుండగోరినయెడల వారికి స్వాగతము. ఆంగ్లేయులు మనతో మిత్రభావమున మెలగరు సరిగదా సమానత్వమునగూడ నుండనొల్లరు. మనమొకచో నేరారోపణ జేయుచు మరొకవైపున మనము మన జాతివారియందుగూడ సమానత్వమును జూపుటలేదు. వారిని మనకంటె తక్కువగ నెన్నుచుండుటయు మన లోలోపల నుండనీయకుండుటయు, వారిచే పూర్తిగా సేవజేయించుకొనిగూడ, యంటరానివారని వారి నంటకుండుటయు నెంతో దురన్యాయము. మనము పాకీవాండ్రను, మాలమాదిగలను, అంటరానివారనిజెప్పుచు, దీనికి గారణము వారి నీచవృత్త్యవలంబనమే యనుచున్నాము. కాని దీనినొకింత విస్తృతముగా నాలోచించుచో నిందినుమంతయు సత్యమగుపడదు. మాలవాండ్రు ముఖ్యముగా [illegible]తపని జేయుచున్నారు. ఈ వృత్తివలన మనుష్యశరీరములు

మానసంరక్షణమగుచున్నది. ఇది నీచవృత్తియనియు మురికిపని యనియు నెటుల చెప్పబడగలదో తెలియకున్నది. పాకీ వాండ్రు గ్రామములనూడ్చి పరిశుభ్రపరచుచున్నారు. పట్టణములలో జనుల యశుభ్రతను దూరముగావించి నివాసస్థలములబాగుపరచుచున్నారు. ఈవృత్తినీచమనియెట్లుజెప్పబడును? ఈవృత్తి నేకును యవలంబింపకున్న జనులు కుళ్ళికుళ్ళి చనిపోవుదురుగదా? ఈపని నీచమనిచెప్పబడజాలదు. పాకీవాండ్రశుభ్రముగనుండుచో వారికి శుభ్రముగానుండుట నేర్పవలెను. వారితో గలసిమెలసి స్నేహసంబంధ ముంచుకొన్న వారుతప్పక శుభ్రముగ నుందురు. తల్లిగూడ తనపిల్లల యశుభ్రతను తొలగించును. దానిని నీచపుపనియనిగాని మురికిపనియనిగాని యెవరైన యనగలరా? శునకాదు లశుద్ధము తినుచున్నవిగదా! వాని నంటుకొనుటకంటె పాకీవాండ్ర నంటుకొనుట తప్పుగా నున్నదా? విచారింపుడు! వారు మనుష్యులుగదా! అందునను సేవజేయువారు. ఆ సేవమాత్రము సామాన్యమైనదా! కాని మాటటుండ, నదిలేక సేవనియు జరుగజాలదే! వారిని పశువుకంటే హీనముగాచూచి యన్యాయమొనర్చు టుచితమగునా?

భారతదేశమున వేనవేలు సంవత్సరములనుండి హిందువు లీ యన్యాయము నొనర్చుచు వచ్చుచుండుట చాల విచారకరమును దుర్భరమును నగు విషయమై యున్నది. ఆపాపఫలమునే మనమిపు డనుభవించుచున్నాము.

మనదేశమునగాని, వెలుపలగాని భారతీయులెందెందు నండెల్ల యాంగ్లేయులు మనల నంత్యజులుగ నెంచు

చున్నారు. వారున్నతావున భారతీయు లుండజాలరు. తెల్ల వారు నడచు త్రోవల మనదేశీయు లడుగిడనుగూడలేరు. వారు వెచ్చములగొను దుకాణములందు భారతదేశీయు లేసరకును కొనవీలులేదు. శ్వేతముఖు లాసీనులగు శకటము లందు సయితము మనదేశీయులు కూర్చొన వీలులేదు. ఈప్రకారముగు నన్యాయములనే మనము పంచమ సోదరులయెడ జేయుచున్నాము. కాన నీశ్వరుడు మనయార్తధ్వని నాలకింప జాలడు. హిందూమతమున కెన్నియో శతాబ్దములనుండి కళంకముగ నున్న నీయంటరాని తనమును మనము తొలగింప వలెను.

ఈవిషయమునందుగల విచిత్రమెద్దియనవారినస్పృశ్యులుగనెన్నుపావమునకుమనముధర్మస్వరూప మిచ్చియున్నాము. వారిని తాకుట అధర్మమనియు, పాపమనియు మనము వప్పుకొనియున్నాము. సాధారణముగా సాధువృత్తి నవలంబించి రాగద్వేషాదుల విడనాడిన జనులుగూడ నంత్యజులను స్పృశించుట పాపమని యెంచుచున్నారు. ఇందువల్లనే మనపని యసంపూర్ణముగా నున్నది. అయినను నిట్టివారుగూడ ధర్మస్వరూపము నెరుగనివారనియే చెప్పబడుదురు. నిజమైన ధర్మస్వరూప మెరిగినవా రంత్యజుల నంటరానివారిగ నెంచరు. నరసింహ మెహతాగారిని మనము భక్తశ్రేష్ఠులని పూజించు చున్నాము. వారు మనకంటె నధిక నాగరికశ్రేణిలోవారు. ఐనను పంచములు వారియొద్దకరిగి భజనచేయుచును స్వాద

మునుపొందుచును యుండిరి. భక్త నరసింహమెహతాగారిని వారిజాతివారు తొలుత తిరస్కరింపుచుండెడివారు. కానివారు సహించి ధీరతతో నూరకుండిరి. చివరకు నరసింహమెహతాగారి నసడ్డజేసిన యానాగరికజాతివారే యా మహానుభావుడు తమజాతియం దుద్భవించుటవల్ల తాము ధన్యులమైతిమని జాతీయాభిమానమును జూపుచున్నారు.

మహారాష్ట్రమునందు ఏకనాధుడను నొక మహాసాధుపురుషుడుండెను. ఉదయస్నానమునకై వారొకదినమున నదికి వెళ్లుచుండిరి. నదియుండలియిసుక యెండచే మిక్కిలి వేడిగానుండెను. ఒక యంత్యజ బాలకుడు యెండవలన కాళ్ళుకాలుచుండుటచే నేడ్చుచు నచటనుండియే వెళ్ళుచుండెను. ఏకనాధుడా పంచమబాలుని భుజముపై నిడుకొని వానియింటికిజేర్చెను. పంచమ సంస్పర్శనమున యేకనాధునిమహిమ తరిగెనో, దయనీయ కార్యాచరణచే నాతని పవిత్రత పెరిగెనో యాలోచింపవలసియున్నది. ఏకనాధుని పుత్రుడు కర్మకాండలయం దంధవిశ్వాసముగల పండితుడై యుండుటచే తండ్రి యాచరణ మాతనికి సహింపరానిదిగా నుండెను. ఇంతలో నేకనాధుని తండ్రి తద్దినమువచ్చెను. భోక్తలకగువంట సిద్ధపరుపబడుచుండెను. ఎందరో యంత్యజులు వారి గుమ్మముగుండా నరుగుచుండిరి. వంటకముల కమ్మనివాసన వారి కనుభవమైనంతనే వహ్వా! ఈ వంటనుండియే యింత కమ్మనివాసన వచ్చుచున్నది. పదార్థము లింత రుచ్యములై యుండునోగదా! యని వారనుకొనిరి. ఏకనాధు డిది విని యా పంచమ కులజుల పిలిపించి సోదరు

లారా ! భోజనము చేయువలయుననుకోర్కె మీకొదవినచో రండు. వచ్చి భుజింపుడనుచు వారికి తానే స్వహస్తములతో నొడ్డించి విందుజేసెను. తద్దినమునాటి భోక్తలకై జేసినవంటతో నంత్యజులకు విందుజేసినందున బ్రాహ్మణులుజెందిన యాగ్రహామునకు జెప్పవలసిన దేమున్నది. ఏకనాథుడు వారికొరకై మరల నింకొక వంట జేయింతునని జెప్పెనుగాని బ్రాహ్మణు లందరు కుపితులై యధికముగ నేకనాథుని తిరస్కరించి వారి యింటికి భోజనమున కరుగలేదు. ఇది యంటరానితనమునం దస్నేహముగాక అంత్యజులయందలి ప్రేమకారణముననే వారీ తిరస్కారమును సహింపవలసివచ్చెను. కాని వర్తమాన మన మహారాష్ట్రమందు బ్రాహ్మణ బ్రాహ్మణేతరు లందరు యేకనాథుని పూజింపుచున్నారు.

గాంధిగారిని మనము మహాత్మునిగానెరిగి పూజింపుచున్నాము. వారి పవిత్రతను, యనుభవమును, మనమెంతో నాదరించుచున్నాము. వారిదర్శనముననే మనము పవిత్రుల మగుదుమనియు, నిజమగు వైష్ణవు డామహాత్ముడే ననియు కూడ నెంచు చున్నాము. వారుసహిత మంత్యజుల నంట రానివారుగ నెంచవలదనియు నంటరానితనము తొలగ నంత వరకు భారతవర్షమునకు స్వరాజ్యప్రాప్తి కానేరదనియు యెలుగెత్తి చాటుచున్నారు.

---

(8)

హిందూ మహమ్మదీ యైక్యత

ఇద్దరుమనుష్యు లిరుగుపొరుగున నివాసము జేయునపు డొకరినొకరు తెలసికొని కలసిమెలసి యొండొరులయందు సాయమొనర్చుకొనుచు, యేదైన ఘనకార్య ముదవినపు డిరువురు నేకమగుచు నుండవలెను. ఇది యిరుగుపొరుగు ధర్మమని చెప్పబడుచున్నది. హిందూ మహమ్మదీయు లిరువురును యిరుగుపొరుగువారు. ఇరుగుపొరుగున ద్వేషముగాని, అవిశ్వాసముగాని యున్నచో మనుష్యులు సుఖులై యుండజాలరు. పొరుగువాని కపకృతి నొనర్చి తనకామనల నీడేర్చుకొనదలచు స్వార్థపరునితో నిరువురును స్వనాశము గానంతవరకు పోరాడవలసియుందురు.

మహమ్మదీయ మతము స్థాపితమై సుమారు 13 వందల సంవత్సరములైనది. హిందూమత మెపుడు స్థాపింపబడెనో చెప్పజాలము. దానిచరిత్ర 5, 6 వేల సంవత్సరములకు పూర్వపుదై యున్నది. ఇందువలన హిందూమతమగ్రసోదరుడని జెప్పబడును. హిందూమతము స్వదేశమునందుమాత్రమే నివాసమేర్పరచుకొని యుండెనుగాని మహమ్మదీయమత మట్లుగాక ప్రారంభమునుండియు నధిక ప్రచారమొంద ప్రయత్నించుచున్నది. భారతవర్షమునకీ మతావలంబకు లరుదెంచి 12 శతాబ్దములకు పైగా నైననుగూడ నీ మతసంబంధమై సవిస్తరముగ మన మెరుగకుండు టెంతయు విచారకరము. సహచర [illegible]నుసరించి వారిసిద్ధాంతములునుకార్యకలాపములును

ఆచార వ్యవహారములును మనకు దెలసియుండ వలయును. భగవద్గీతయందేమికలదో రామాయణకథనుండి పొందదగిన యుపదేశమెద్దియో యమ నియమములని వేనినందురో మహమ్మదీయులుకూడ నెరుగవలెను. ఈ విధమగు ప్రయత్నములు అక్బరు పరిపాలనకాలమందు జరిగియున్నందున జనులవుసు సుఖయుతులై మనుచుండిరి.

హిందూ మహమ్మదీయుల మతసిద్ధాంతములు పరస్పర భిన్నములై యున్నవి. ప్రతిమార్చన (విగ్రహారాధన) పాపమని మహమ్మదీయు లెంచుచున్నారు. గోవధ నతిపాపముగ హిందువులు తలంచుచున్నారు. కాని రెండుమతములందును ఈశ్వరభక్తి, దయ, ధైర్యము, సత్యము, సంతోష మాదిగా గల విషయముల తత్వరీతి యొకటియే. మన మొకరిదోసగుల నొకరు విమర్శించుకొనుచు చిరకాలము కొట్లాడుకొని వేరువే రుగనుంటిమి. ఒకరినొకరు గుర్తించుకొని మన మిరుగు పొరుగు ధర్మానుసరణిని పరస్పర ప్రేమముతో మెలగియుండిన యీ భిన్నత్వము దొలగి యొండొరులయందైక్యత కుదురుట కింత కాలము పట్టకయే యుండెడిది.

మన మింతవరకును కలహించుచునే వచ్చినామని దీని యర్థముగాదు. అనేకానేక విషయములలో మన మొండొరు లముకలసియేయుంటిమికూడను. బాబరు భారతవర్షముపైదం డెత్తివచ్చినపుడు రాణాసాంగా యనుక్షత్రియులో దీసోదరుడగు మహమ్మదుశాహాను కలసి వానికి విరుద్ధముగా బోరియుండిరి

అహమ్మదు షాహ అబ్దాలీ యాక్రమణచేసినపుడు ఢిల్లీపాదుషా యును దాక్షిణాత్యుడగు పీష్వాయును గలసి పోరాడియుండిరి. అక్బరు పరిపాలనకాలమున సంస్కృతగ్రంథములు ఫారసీలోని కనువదింపబడెను. హిందూవిద్వాంసులు ఖురానునుచదువుచు ఫారసీభాషయందు కవిత్వమల్లుచుండిరి. అబుల్ ఫజల్, ఫైజీ లను సోదరు లిరువురు సంస్కృతమున మహా విద్వాంసులై యుండిరి. బాణభట్టుని కాదంబరికావ్యమున కక్బరు టీక వ్రా యించెను. షహజహాను కొమరుడగు దారా యుపనిషత్తుల సారమును ఫారసీయందు లిఖించెను. తైమూర్ లంగ్ (కుంటి తైమూరు) మనుమడు హిందూ జ్యోతిషము నభ్యసించి యుం డెను. అగ్బరు మతసంస్కర్తయై "దీన్ ఇలాహి"యను నూతన సాంప్రదాయమును నడపినరీతిని హిందూమతమందు సైతము "సిక్కు" "కబీరు" ధర్మము లుత్పన్నమయ్యెను.

మనము ముఖ్యముగా నజ్ఞాన, స్వార్థ,లోభములవల్లనే పోరాడితిమి. ఉన్మత్తు లెన్నియోమారులు దానికి మతయుద్ధ స్వరూప మొసగియుండిరి. కాని యిరుజాతులమధ్య నంత యతి శయ వైరభావ మెద్దియు లేకుండెను. మహమ్మదీయుల ప్రబల విరోధియు, మహారాష్ట్రాధీశుడును నగు ఛత్రపతి శివాజీ కూడ తనసైన్యమున పఠానులను సైనికోద్యోగులుగ నుంచు చుండెను. దోపిడులందెచటగాని ఖురాన్ శరీఫ్ హస్తగతమైన పుడు గౌరవపూర్వకముగా దానిని తిరిగియిచ్చుచుండిరి. ముస ల్మానులు పీరులకు వారుమ్రొక్కుచుండిరిగూడను. ఇస్లాముధర్మ

ముతో నెన్నడును శివాజీమహారాజు విరోధించి యుండలేదు. వారు హిందువుల ధార్మికస్వాతంత్ర్యముకొరకును, వారిపై జరుగు యన్యాయముల రూపుమాపుటకును మాత్రమే పోరియుండిరి. దక్షిణదేశమున హిందువులే మహమ్మదీయ ప్రభువులకు మంత్రులుగ నుండుచుండిరి. 1857 వ సంవత్సరమున సిపాయిల తిరుగుబాటు జరిగినపుడు హిందూ మహమ్మదీయు లిర్వురు నేకమైరి.

ఎవరిమతము వారికి సరియైనదను విషయమును గ్రహించుస్థితికి మన మిదివరకే వచ్చియుంటిమి. ఇపుడీమహమ్మదీయ మతమునుండి హిందువులు చాలనేర్చుకొనిరి. హిందువుల యునికియొక్కయు ఆచారవిచారములయొక్కయు ప్రభావము కూడ మహమ్మదీయుల నెక్కుడాకర్షించినది.

కాని సమూలముగ పూర్వ వైరనాశనము కాగలుగుటకుముందే యాంగ్లేయులు తమభేదనీతి నుపయోగించి యిరుజాతుల కొట్లాడజేయవలెననియు యీ యంతఃకలహములొదవి పరస్పర మీరెండుజాతులయం దుదయించు పోరాటములలో కోతిపిల్లులసామ్యమున తమయాశయ మీడేర్చుకొనవలెననియు యుక్తిబన్నిరి. మొదటినుండియు నెడముఖ పెడముఖులముగా నుండుటవలన మన మొండొరులయం దవిశ్వాసముకలవారమై సందేహింపజొచ్చితిమి. చరిత్రచిత్రణమందుసయిత మాంగ్లేయులపక్షి యొకమహా విచిత్రము. ఏవిధమగు కక్షయునులేని

యీయెడ వారొక నూతనపక్షము లేవనెత్తిరి. ఆంగ్ల విద్యా వ్యామోహమున జిక్కి స్వధర్మమును మరచి పాత పౌరాణిక కత్పృత్వగాధల త్రవ్వికొని తిరిగి మనము కొట్లాడసాగితిమి.

కలహమునకు మూలకారణము మతవిషయక ధర్మవిశ్వాసములేగాన నా ధర్మనిర్మూలనమొనర్చుచో కొట్లాటలంతరింపగలవనియు దానంతనదే యైక్యత కుదురుననియు చాల మందిసూచించిరి. కాని స్వధర్మమునే విడనాడుచో మిగులున దేమున్నది? అచ్చనగు స్వార్థపరత. హద్దులేని నిరంకుశత! ఐక్యతావృక్షమున కివి వేరుపురుగులేకదా! వీనివల్ల నెన్నటికిని మానవసంఘైక్యత కలుగజాలదు. ఇందుచే నిరుజాతులయందవిశ్వాసము హెచ్చి "హిందూముస్లిమ్" సమస్యయేర్పడెను.

ప్రప్రథమమునుండియు నీరెండుజాతులయందును స్నేహసంబంధముల నొడగూర్ప దేశీయమహాసభ ప్రయత్నించుచునే యున్నది. లోకమాన్య బాలగంగాధర తిలకుగారి యసామాన్యప్రయత్నము వలన లక్నోమహాసభలో దీని సమాధానమయ్యెను. హిందూమహమ్మదీయైక్యత కుదురనిదే స్వరాజ్యము లభించుట యసంభవమని వారెరిగియుండిరి. కాననే వారు హిందువుల హక్కులకొరకొక్కింతయు నాగ్రహపడక లక్నోయందీ నిర్ణయము గావించిరి. "మహమ్మదీయసోదరులు మన మిచ్చినదానికంటె నెక్కుడు కోరినను యిచ్చుటకు నేను సంసిద్ధుడను. వారు మనపై దురంతములొనర్తురను భయము నాకులేదు. ఒకవేళ చేసిననుగూడ మన సోదరులేకదా వారు. చూతము!" అని వారపుడు నుడివియుండిరి.

హిందూమహమ్మదీయులలో పరస్పర వైరభావమేర్పడజేయుట కాంగ్లేయులుచేసిన ప్రయత్న మల్పముగాదు. కాని పరియవసానమున వారి భేదనీతివలననే యిరుజాతులయం దైక్యత దృఢమగుచున్నది. ఆంగ్లేయులు హిందువుల నడచిపట్టుటయేగాక మహమ్మదీయులనుగూడ మోసగించిరి. ఇందువలన హిందూమహమ్మదీయు లిరువురును మహావిపత్తొకటి తమపై నొదవ నుండుట వీక్షించి యైకమత్యము నొందిరి. ఖిలాఫతులేక స్వరాజ్యముగాని, స్వరాజ్యములేక ఖిలాఫతుగాని లేదని యిరుజాతులవారును గ్రహించిరి.

హిందువులధికసంఖ్యాకులు. మహమ్మదీయుల స్వతంత్రరాజ్యము లిప్పటికిని భారతవర్షమునకు వెలుపలగలవు. కాన నుభయులును సమానబలయుతులే. పరస్పరైక్యత లేనిచో నిరువురయొక్కయు యధఃపతనము తప్పదు. వారిరువురును యోగ్యుగలిగి ప్రేమతో నొకరిపైనొకరు విశ్వాసముంచి నడువగలిగిరా యీప్రపంచమునందెవ్వరు వారి నదల్పజాలరు. అపుడు వా రజేయులు.

హిందూమహమ్మదీ యైక్యతయే స్వరాజ్యమునకు పునాది. ఈ యైక్యతయం దేయే సద్గుణవికాసమును మనము వెలిబుచ్చుదుమో దానివలననే భారతదేశములోని యితర చిన్నచిన్న జాతులన్నియు నిర్భయత్వము నందగలవు. భారతవర్షమును భగవాను డనేక జాతులతోగూడిన యొక కుటుంబముగా నొనర్చియున్నాడు. కుటుంబనియమముల ప్రేమ

పాలన జేసిననే మనము సుఖులమును, స్వతంత్రులమును కాగలము.

హిందూమహమ్మదీయు లేకమై యితర చిన్నజాతులపై దుండగముల గావించిన వారి యైక్యత దోపిడిగాండ్ర సంఘసదృశమగును. దోపిడీండ్రు దోచుట కేరునుదొరుకనపుడుతమకుదా దోచుకొనురీతి యటులొనర్చుచో నదేదశ మనకుకూడ సంప్రాప్తించును. మనము నిర్భయులమై యితరుల కభయప్రదాన మీయవలెను. భారతదేశమునకు నిర్భయత్వ మొదవినపుడే నది స్వరక్షితమై యుండగలదు.

స్వరాజ్యము

స్వరాజ్యముపొందుటకొరకేమేమి చేయవలయునో పాఠకులు క్రిందటి ప్రకరణములలో చదివి జ్ఞప్తియందుంచుకొనియే యుందురు. కాని స్వరాజ్యమన నేమియోగూడ తెలిసికొనవలెను. భారతవర్షమున దేశీయుల యిష్టము ననుసరించియే రాజ్యవ్యవస్థ యేర్పడవలెను. ఇదియే స్వరాజ్యము. ఈ వ్యవస్థను భారతీయులు నడపినను నడుపవచ్చును. ఆంగ్లేయులైనను నడుపవచ్చును. రాజ్యవ్యవస్థ నిర్వహించునతడు ప్రజలనౌకరుగా జెప్పబడుచున్నాడు. వాస్తవమునకతడు నౌకరుమాత్రమే కావలెను. స్వరాజ్యముయొక్క ముఖ్యవ్యాఖ్యానమిదియే. కాని యిప్పటి రాచకార్యనిర్వాహకు లధికారులై ప్రజాభిమతమును లెక్కజేయకున్నారు. ఈవిధమగు రాజ్యప్రబంధనిర్వాహన ముండరాదు.

స్వరాజ్యస్థాపనకొరకు ప్రస్తుతస్థితియం దేయే తారుమారుల నొనర్పవలెనో మనమిపుడు విచారింపవలసియున్నది. రాచకార్యనిర్వాహకులు ప్రజల యధికారులుగాక సేవకులై యుండవలెనని పైన జెప్పియుంటిమి. దేశీయులకు హితమొదవునట్లు దేశముయొక్క రాజ్యవ్యవస్థ యేర్పడవలెను. మన మే యితర దేశమునకును హానిచేయగోరము. కానియితరులు మన కొనర్చుచున్న హానిని తప్పకనిరోధింప గోరుచున్నాము. ఇప్పుడు జరుగుచున్న రాజ్యవ్యవస్థ ననుసరించి భారతీయులకంటె నన్యదేశీయులకు ముఖ్యముగా నాంగ్లేయుల కీదేశమున

వ్యాపారసౌకర్యములు మెండుగానున్నవి. దేశీయుల వ్యాపారముకంటెగూడ వారివ్యాపార మెక్కుడుగా సాగుచున్నది. మనదేశమున ధాన్య మధికముగా నుత్పత్తియగుచున్నను, అది యంతులేకుండ విదేశముల కంపబడుచుండుటచే నిచటి బీద జనులు ప్రియపుధరల భారమును సహింపవలసినవారగుచున్నారు. వలయునంత ప్రత్తి యుత్పత్తియగుచున్నను గుడ్డ కొరకన్యదేశములపై నాధారపడవలసి వచ్చుచున్నది. అగుగాక! మన స్వరాజ్యమునందీ వ్యాపారములు సాగనేరవు. స్వరాజ్యమునం దితరదేశములతో వ్యాపారము తప్పక జరుగునుగాని యది మనదేశమునకు లాభదాయకముగానుండును. మనదేశమునకు హానినొనగూర్చు వ్యాపారము సాగనేరదు. మన యవసరమునకుమించిన ధాన్యమును, ప్రత్తియును తప్పక విదేశములకంపెదము. మనకనవసరమగు వస్తువుల విదేశములందవసరమగుచో వానినిగూడ తప్పక యెగుమతి చేసెదము. మనకు వలయు పరికరముల విదేశములనుండి తెప్పించుకొందుముకూడను. మనకవసరములేని వస్తుజాలముతో విదేశీయులను మన బజారుల నింపనియము. అమాయకులగు దేశీయుల నీయనవసరవస్తు వ్యామోహమందు జిక్కనీయము. స్వరాజ్యమునందు ప్రజాభిమత విరుద్ధముగ నొక పైససాత్తు కూడ బయటకు పోజాలదు అటులనే దేశీయులకిష్టము లేనిచో నొక పైసవెలగల వస్తువుకూడ లోనికిసయితము రాజాలదు.

సైన్యవిషయమున సయితమీ స్థితియే యగును. భారతదేశ రక్షణకొఱకవసరమగు సేనకంటె యెక్కువసేనను యింగ్లండు తన స్వలాభముకొఱకేర్పరచి దానికగు ఖర్చంతయు భారతవర్షముపై రుద్దుచున్నది. ఇంగ్లండితరదేశముల జయించుటకును భారతదేశసేవకుల నడచిపట్టుటకును, యీసేన యుపయోగపడుచున్నది. స్వరాజ్యమునం దనవసర సైన్యవ్యయము కాజాలదు. భారతీయుల యిచ్ఛావిరుద్ధముగ నొక్క సిపాయికూడ దేశమును వదలి పోరాటమునకై బయటకి రుగజాలడు. సరిహద్దుప్రాంతమున దోపిడిగాండ్రనుండి దేశమును రక్షించుకొఱకై సేన యుపయోగపడును. సైనికభయము ప్రజలకుగాక దొంగలకును, దోపిడీండ్రకును, దుష్టులకును, నుండును. భారతీయులే తమ దేశరక్షణ గావించుకొనుట స్వాభావికమగుటచే సేనయందు వారేయుందురు. తమ రక్షణకొఱ కన్యసిపాయిలపై నాధారపడియుండు జనులు నిస్సహాయులును, పిరికిపందలును నగుదురు.

మన స్వరాజ్యమునందు భారతీయుల స్థితి కనుగుణ్యముగా భారతదేశమున సంస్కరణలయొక్కపూర్తియగు ప్రతిబింబ మేర్పడును. మనదేశమనేక శతాబ్దములనుండి దోచబడి కడుంగడు బీదయైపోయినది. కాన రాజ్యవ్యవస్థయందు సయితమీ బీదతనముయొక్క ప్రతిబింబ మేర్పడవలెను. ఇందువలన స్వరాజ్యమునందుద్యోగులకు పెద్దజీతము లుండకూడదు. కచేరీలకొఱకు తళతళమెరయు నున్నతప్రాసాదము లన

వసరము. ప్రజలకతిదూరముగ ప్రధానమంత్రి పంచముయంత స్థున పరివేష్టితుడై యుండకూడదు. భారతదేశ స్థితి, నియమములప్రకారము రాచకార్యనిర్వాహకులు శమదమాదిగుణయుతులును నిగ్రహముతోఁగూడిన సామాన్యజీవితమును గడపువారును యెల్లపుడును సార్వజనిక హితచింతనాలగ్న మానసులును నై యుండవలెను.

స్వరాజ్యమునందు విద్యావిధానము దేశీయపరిస్థితుల కనుకూలముగా నుండవలెనను విషయము "జాతీయవిద్య" యను ప్రకరణమున చదువరులు గ్రహించియే యుందురు. న్యాయస్వరూప నిర్ణయముగూడ దేశీయాచారములప్రకారము సామాన్యముగను చౌకగను యుండవలయును. దీనివర్ణనము "కోర్టులు, పంచాయతీదారులు" నను ప్రకరణమున విస్తృతముగా చేయబడును.

మొదటజెప్పినట్లిదంతయు నిర్వహించుటలో స్వప్రయత్నముమీఁదనే యాధారపడియుండవలయును.

గ్రామ పంచాయతి

ఏ రాజ్యమునందైనను ప్రజాహితముకొరకీ యేర్పాట్లవశ్యముగా నుండవలెను.

1. విదేశీయుల యాక్రమణల బారినుండి ప్రజలను రక్షించుట.

2. ప్రజలలో ప్రతివ్యక్తియొక్కయు జీవితమును, సంపత్తిని సురక్షితమొనర్చ ప్రయత్నము జేయుట. అనగా ప్రజల జీవితముగాని ధనముగాని యితరులెవరును సంగ్రహింపలేకుండునట్లుగా కట్టుదిట్టముల గావించుట.

3. వ్యాపారాదిక విషయములందుగాని మరేయితర కారణములవలనగాని జనులలో నొండొరులకు వివాదములగుచో నా వ్యాజ్యనివృత్తి జేయుట.

4. బాలురకు సరియగు విద్యనొసగుట.

5. బాటల నేర్పరచుట. వాటిని బాగుచేయించుచుండుట. వ్యవసాయమునకై కాలువల త్రవ్వించుట. మంచి నీటివసతి నేర్పరుచుట. ప్రజారోగ్యాభివృద్ధికవసరమగు శుభ్రతనొదవించి వ్యాధులంకురింపకుండ జేయు ప్రయత్నము గావించుట. ఒకవేళ రోగముత్పన్నము గావచ్చునుగాన దాని నివారణముకొరకౌషధాలయముంచుట. పెద్దకేక వట్టు

ణాములందును ప్రసిద్ధ తీర్థస్థానములను జనుల రాకపోక లెడ తెగకుండునుగాన నా ప్రదేశములలోను, అతిశయ జనాకీర్ణములగు యితర నెలవులను,ధర్మశాలలను, సత్రములను నిర్మింప జేయుట మున్నగు ప్రజాసుఖము నొడగూర్చు నన్ని యేర్పాట్లు గావించుట.

ఆంగ్లప్రభుత్వ మంకురించుటకుపూర్వము పై నుల్లేఖింపబడిన పనులలో చాల కొద్దిమాత్రమే రాజు చేయవలసి యుండెను. పరదేశీయ యాక్రమణముల బారినుండి ప్రజల సంరక్షించుటకును, వారిలో పరస్పరవైరమేదైన నేర్పడుచో దాని సమయించుకొరకును, రాజువద్ద సైన్యముండెడిది. అవసరమగు ముఖ్యప్రదేశములలో కోటలును, పెద్దపెద్దపట్టణముల కలయికమునకై రాచబాటలును ప్రభుత్వముచే నిర్మింపబడుచుండెను. మార్గస్థుల భద్రతకొరకన్ని యేర్పాట్లును గావింపబడుచుండెను. ఇవిమినహా నన్నిపనులను గ్రామస్థులును నగరవాసులును తామే జేసికొనుచుండిరి. ప్రత్యేకగ్రామీణ వ్యవస్థానిర్మాణ మచటి ముఖ్యుడగు నే జమిందారైనను చేయుచుండెను. ఈ పనులొనర్చునతడు ముఖ్యుడుగా నెన్నబడుచుండెను. గ్రామమునందేదైన తప్పిదముజరిగినపుడు దానిజాడదీసి అనుభవజ్ఞులును వృద్ధులును నైన యైదుగురు పెద్దమనుష్యుల సమ్ముఖమున యాత డపరాధులను హాజరొనర్చును. గ్రామ కాపుదల (పహరా) నేర్పరపవలసిన బరువాతనిపైననే యుండెడిది. ఈపనియందాతని సహాయముకొరకు గ్రామాదా

యము ననుసరించి నలుగురుగాని, యారుగురుగాని లేక నెన మందుగురుగాని పహారావారుంపబడుచుండిరి.

గ్రామమునందు ప్రతిరైతునకును స్వంతపొలముండెడిది. కొన్నిభూములందరకు వుమ్మడిగాకూడ నుండెడివి. ఆవుమ్మడిభూములు గ్రామమునందలి పశుగ్రాసమున కుపయోగపడుచుండెను. అవసరమైనపుడు గ్రామస్థులచటనుండి మంటిని దీసికొనిపోగలిగియుండిరి. గ్రామమునందలి రైతు లందరిభూములయు లెఖ్ఖలుంచబడుచుండెను. ఎవరెంత విస్తీర్ణముగల భూమిగలిగియున్నదీ, దానియందేపైరువేసినదీ, అందువలన సంవత్సరాదాయ మెంతవచ్చునదీ వివరముగా నొకపుస్తకమున వ్రాయబడుచుండెను. ఈ వివరములవ్రాయునాతని కరణమని చెప్పుచుండిరి. ముఖ్యముగా గ్రామమునందెక్కువమంది రైతులేయున్నను వారి కితరుల యావసరముకూడ కలుగునుగాన ప్రతిగ్రామమునందును జ్యోతిషులు, పురోహితులు, మంగలి, చాకలి, వైద్యుడు, కంసాలి, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మాల, మాదిగ మున్నగు పలుజాతులవారిచ్చట పిలిపింపబడి నివసింపజేయబడుచుండిరి. జ్యోతిష్కుడు వేళావిశేషములను తెలుపుచుండెను. పురోహితుడు ధార్మికక్రియల జేయించుచు గ్రామస్థబాలురను చదివించుచుండెను. మంగలి క్షౌరమొనర్చుచు చోరుల యడుగుజాడల కనుగొనుటకై కాగడావేసికొని పహరావానితోసహా కరణముచ కరుగుట, వివాహాది శుభకార్యములందు వాద్యమొ

నర్చుట మున్నగు పనుల జేయుచుండెను. చాకలి వస్త్రముల నుతికి శుభ్రపరచుచుండెను. మాదిగ చెప్పులుకుట్టెడివాడు. పాత్రల నిర్మాణమొనర్చువాడు కుమ్మరి. వడ్రంగి నాగలి వగైరా కృషిసంబంధ పరికరముల గావించెడివాడు. ఇనుప సామానుల జేయుచుండెడివాడు కమ్మరి. మాల గ్రామమును శుభ్రమొనర్చుచుండెను. ఈపనుల జేసినందుకు ప్రతిఫలము క్రింద వారికికొంత పొలమీయబడుచుండెను. చౌకీదారునకు కరణమునకుకూడ నీవిధముగా కొంతభూమి లభించుచుండెడిది. ఇవిగాక కళ్ళములలో కొంత ధాన్యమును శిశోదయ, వివాహాది శుభసందర్భముల నందరకును బహుమానములును దొరకుచుండెను.

అటుపైని గ్రామమందలి దేవాలయ నిర్వహణకొరకు కూడ భూమి ప్రత్యేకింపబడుచుండెడిది. దానియేర్పాట్లాల యార్చకు డొనర్చుచుండెను. అర్చకుడు విద్యావంతుడగుచో నూరిలోని పిల్లలకు చదువుకూడ చెప్పుచుండెను. గ్రామమునకు దొంగలుగాని దోపిడీండ్రుగాని వచ్చినపుడు గ్రామస్థులందరు ఆత్మరక్షణకొరకు కేకమగుచుండిరి. గ్రామములోని యుదారవంతులగు సంపన్నగృహస్థులు నూతులు, ధర్మసత్రములు మున్నగువానిని నిర్మింపించుచుండిరి. అంటువంటివారు లేనిచోట చందాలవల్లనే యెల్లరకుపయోగపడు నీ పనులు గావింపబడుచుండెను. దీనికగుఖర్చు గ్రామమున నుత్పత్తి యగు పంటనుండి యీయబడుచుండెను.

గ్రామమునందలి ప్రతి కుటుంబముయొక్క ముఖ్య మనుష్యులును గ్రామీణ మహాజనులని పిలువఁబడుచుండిరి. తరచుగా వారు గౌరవాన్వితులును వయోవృద్ధులును నైయుండెడివారు. గ్రామమునందేదైన కొట్లాటగాని జగడముగాని జరిగిన వారందరు కలసి న్యాయమొనర్చుచుండిరి.

ఈ విధముగ ప్రతి గ్రామమును స్వయముగ తన అవసరముల నన్నింటిని తీర్చుకొనగల సమర్థతగలదై యుండెను పరదేశ శత్రువుల యాక్రమణనుండి తప్పించుకొనుటకు గ్రామస్థులకు తమ రాజుతో సంబాధముండెడిది. సైనిక వ్యయముకొరకై గ్రామపక్షమున కొంతపన్నీయబడుచుండెను. గ్రామీణ మహాజనులనుండి యీ పన్నును రాజకీయోద్యోగులు వసూలుజేయుచుండిరి. వారికి ప్రతి రైతువద్దను పన్ను వసూలుచేయవలయునను చింతలేకుండెను. మహాజనులే రైతు వారిని వారి భాగానుసారముగా పన్ను వసూలుచేయుచుండిరి. ప్రతి గ్రామమును తనకుదా స్వీయవ్యవస్థా నిర్వాహణ మొనర్చుకొను పద్ధతిని "గ్రామపంచాయతీ" యందురు. దేశమునందరాజక మొదవినను లేక నొకప్రభుత్వమునకు బదులు వేరొక ప్రభుత్వము స్థాపింపబడిననుగూడ గ్రామపంచాయితీ నిర్మాణమునందే బాధయు కలుగకుండెను. హిందూదేశమునందనేక వైరములేర్పడి యెన్నియోమారులు ప్రభుత్వపరివర్తనము కలిగెను. కాని యీ విధానమునందుమాత్ర మేకొంచెపు మార్పుకూడ కలుగలేదు. ఈ గ్రామపంచాయతి విధాన

మెప్పటినుంచి యీయాచరణయందున్నదో చెప్పుటకుగూడ వీలులేనంత పురాతనమైనది. అతి ప్రాచీనకాలమునుండియు నీపద్ధతి యాంగ్లప్రభుత్వ మిట పాదుకొనువరకు నమలుజరుగుచు వచ్చెను.

ఆంగ్లప్రభుత్వ స్థాపనాసమయమునకు చిన్న చిన్న రాజ్యములుగా దేశము విభజింపబడి పరస్పర మొండొంటియందు కొట్లాటలు జరుగుచుండి బలీయమగు నేప్రభుత్వమును లేకపోవుటచే నలుదెసల నంధత్వము వ్యాపించి యశాంతి యేర్పడినందున ప్రజలు భీతచిత్తులై యుండిరి. ఆంగ్లేయులీ యశాంతిమయ వాతావరణమును తొలగించి శాంతి నెలకొల్పరనుట నేరును నంగీకరింపక పోరు గాని వా రధికారమంతయు తమకై వశమొనర్చుకొనిరి. ఈ పరదేశీయులు గ్రామపంచాయితీ రహస్యమును, దానివలన కలుగు లాభమును యింతవరకును గ్రహింపలేకపోయిరి. ఇందువలన వా రజ్ఞాతమనస్కులై ప్రపంచమునందలి పరమోత్కృష్టమగు నొక మహాసంస్థను నిర్మూలనమొనర్చిరి.

వర్తమానమున నయితము గ్రామమునందు మునసబు కరణములు కనబడుచున్నారు. కాని వారిపుడు ప్రజాసేవకులుగారు. ప్రభుత్వనౌకరులు. మునసబుగూడ తనను గ్రామనౌకరుగా దలపక ప్రభుత్వ పరిచారకునిగా నెంచుచున్నాడు. ఇపుడు ముఖ్యముగా మునసబు ప్రజలవ్యక్తిమైయుండి గ్రామమునందాతని కెక్కుడుగౌరవమున్నను గ్రామమునందలి

జగడముల నడచు గ్రామీణ మహాజనాధికార మంతరించినది. తెమకుదా మెరిగియున్న జనులనుండి యుచిత న్యాయమును బడయుటకంటె ప్రజ లధికధన వ్యయమొనర్చి తమ్మెరుఁగని మనుష్యులనుండి న్యాయమందుట మంచిదిగా నెంచుచున్నారు. మనుష్యునిదశ తొలగుచున్నకొలదియు నాతని మానసోన్నత్య మడుగంటుననుమాట సత్యము.

ఇపుడిపుడే కొంతమంది ప్రజల మైకముతొలఁగు చున్నది. అందుచే మహాజనపద్ధతి నుద్ధరించుట మనచేతి యందున్న కష్టంగను సులభమగు పనియైయున్నది. పంచపర మేశ్వరులను లోకోక్తిని మనమెరుగుదుము. ఇది యైదుగురి యుత్తమ న్యాయపద్ధతి కొక నిదర్శనము. విశుద్ధన్యాయ మొనర్చు యోగ్యత అయిదుగురియందు లేకున్నచో స్వరాజ్య మెట్లు లభింపగలదు?

స్వరాజ్యసంస్థాపనకుముందు మన ప్రాచీన గ్రామపం చాయతుల నెలకొల్పు టత్యవసరము. ప్రతియొక గ్రామమును పంచాయతులద్వారానే స్వకీయన్యాయ నిర్వచన మొనర్ప వలెను. బాలుర విద్యావిధానమును ప్రతిగ్రామమును తనకు దానే యైక్యతాశక్తిచే నిర్ణయించుకొనవలెను. గ్రామపారి శుధ్యమునకును దొంగభయము లేకుండుటకును వలయు నేర్పా ట్లన్నియు యేగ్రామమున కాగ్రామము స్వయముగా నేర్పరచు కొనవలెను. ప్రతిగ్రామమును తన యావశ్యకత ననుసరించి ధాన్యమును, వస్త్రములును, అచటనే యుత్పత్తి జేసుకొన వలయును. ఇదంతయు జరిగినపిమ్మట మనము స్వరాజ్య మునకు మూలకందమేర్పరచినట్లుగా చెప్పబడును.

O

పురపాలకసంఘములు, స్థానికసంస్థలు.

ఆంగ్లప్రభుత్వ మీదేశమున తమ రాజ్యత్వమును నెలకొల్పి పురాతన గ్రామపంచాయతీ పద్ధతుల విధ్వంసమొనర్చెను. కాని స్వయముగ నీదేశీయ వ్యవస్థానిర్మాణమొనర్చుట కష్టసాధ్యమని వారికి విదితమై యధికాంశముల దేశీయుల సహాయము కోరవలసిన యవసరముగూడ వారికి కలిగెను. ఇంగ్లండునందువలె హిందూదేశమునకూడ ప్రతినిధిసత్తాక రాజ్యపాలన మొనర్చుకొనగల తరిఫీయతు ప్రజలకు లభింపవలయునను నాశయముతో లార్డు రిప్పన్ అనునొక రాజప్రతినిధి శాసనమొకటి గావించి యెన్నియో పురపరిపాలన వ్యవస్థలను ప్రజల హస్తగతమొనర్చెను.

ఆ శాసనమువలన క్రిందటి ప్రకరణమున పేర్కొనబడిన దేశహితకార్యములలో నీ క్రిందిపనుల నిర్వహణమందు ప్రతియొకపట్టణమునకు స్వతంత్రమీయబడెను. "పట్టణ పారిశుధ్యమునకు సంబంధించిన పనులొనర్చుట. రాత్రులందు వీధులలో దీపములనుంచి వెలుతురును కలుగజేయుట. నగరవాసులు త్రాగుటకై హానియొదవింపని మంచినీటివసతి నేర్పరుచుట. ప్రజారోగ్యమునకై రోగనిరోధ విధానోపాయము నవలంబించుట. బాలురకు ప్రాథమిక విద్యగరపు యేర్పాట్లొనర్చుట." ఈ పనులజేయు సంస్థనే మ్యునిసిపాలిటీ లేక పురపాలకసంఘ మందురు.

ఈ పనినంతయు మ్యునిసిపాలిటీ సులభముగ నిర్వహింపగలుగుటకై దానిని లక్ష్యపెట్టనివారిని కఠినదండనలపాల్జేయు యధికారములెన్నియో నొసగబడెను. ఈపనులమలుజరుపుటకగు ఖర్చులనిమిత్తమెన్నెని పన్నుల వసూలుజేయు నధికారముసయితమీయబడెను.

ప్రతినిధి రాజ్యవిధానాదర్శకముతో మ్యునిసిపాలిటీ యేర్పడిపని జరుపబడుచో మంచిదేగాని హైందవులు ప్రతినిధి రాజ్యవిధానమున కనర్హులనియు, నగరవాసులైనను స్వీయకార్య నిర్వహణమాత్రమే బాగుగ జేసికొనగల్గుదురనియు, వారికి వ్యవస్థాసంబంధమగు అనుభవ మేమాత్రము లేదనియు, కార్యకుశలతగూడ వారికి తక్కువేననియు ప్రభుత్వమువారెంచిరి. అందుచే నీ పనులయందు సహాయముచేయుకొరకనుభవముగల కొంతమంది మనుష్యులనిచ్చిన బాగుండునని వారు తలచిరి. పట్టణములకు కొన్ని యధికారములొసగిన మాత్రమున పోవునదేమియు లేదుగాని ప్రభుత్వము తనయంకుశమును స్వబుద్ధిని వీడజాలకను, అట్లొనర్చుట సయితము, తెలివిలేమిని తెలుపుననియుగాబోలు, మ్యునిసిపాలిటీలయందు ప్రజాప్రతినిధులుగాక ప్రభుత్వపక్ష సదస్యులుగూడ కొందరుండునట్లేర్పరుపబడెను. మ్యునిసిపాలిటీయందెందరు ప్రజాప్రతినిధులున్నను ప్రభుత్వమువారిచే నెందరుంపబడినను దానికగు యేర్పాట్లన్నియు నాసంఘమే యొనర్పవలెను. ప్రభుత్వమువారిచే నియుక్తులగు సభ్యులలో జిల్లాయధికారులు కూడ కొందరుండవలెనను నియమముంపబడెను.

ప్రతినిధుల నెన్నుకొనుటకై పట్టణమున కొన్ని భాగములు [వార్డులు] గా జేయబడుచున్నది. ప్రత్యేక విభజితములైన నాయాభాగముల యాదాయము ననుసరించి యొకరిద్దరుగాని లేక ముగ్గురుగాని పురపాలకసంఘమునకు ప్రతినిధులుగా నెన్నుకొందురు. ప్రజలు వారు చెల్లించు సాంవత్సరిక రుసుము ననుసరించియు వారికిగల విద్య ననుసరించియు వోటుచేయు అధికారమును గలిగియుందురు. మ్యునిసిపల్ యెన్నికలకు ముందు వోటర్ల జాబితా తయారుగాబడి ప్రకటింపబడును. మ్యునిసిపల్ సంఘసభ్యులుగ నుండగోరువారు ముందు వోటుకొరకు ప్రార్థించుచు వోటర్ల యిండ్లచుట్టును తిరుగుచుందురు. వోటర్ల వశపరచుకొనుటకై వారు సర్వవిధముల శక్త్యానుసారముగ ప్రయత్నింతురు. అర్హతగలవారికే వోటు నొసంగవలయును గాని యర్హతకంటె యెరుకననుసరించియు, సన్నిహిత సంబంధముపైనను ప్రజలు ప్రతినిధులకు వోట్లిచ్చుచున్నారు. ఈరీతిని మ్యునిసిపల్ సంఘసభ్యులు గాబోవుచున్నవారు స్వీయప్రతిష్ఠా గౌరవముల నినుమడింపజేయుటకంటె తమ కర్తవ్య నిర్వహణమున నెక్కుడు ధ్యానముంచవలసియున్నను వారాత్మగౌరవ మతిశయింపజేయుటయందే విశేషధ్యాన ముంచుచున్నారు. ఎన్నికదినములలో పట్టణములందు సంరంభమెక్కుడుగ నుండును. సభ్యత్వ మాకాంక్షించువారు వోటర్లను తీసికొనివచ్చుటకు కిరాయిబండ్ల నుంచుదురు. తామెరిగియుండువారి నవసరమునకై ప్రోగుచేసియుంతురు. ఓటర్లను పిలిపించుట లధికమగుచుండును. ఈవిధ

మగు నెన్నికలం దోటర్లకు లంచమిచ్చుట, విందొనర్చుట మున్నగు విదేశీయాచారము లీ దేశమునగూడ వ్యాప్తినందు చున్నవి. కాని యిపుడు దేశమున నలుగెలంకుల కలిగిన సంచలనము దాని గుణప్రభావము మ్యునిసిపల్ యెన్నికలకు గూడ వర్తింపుచున్నది. ఈ యెన్నికలు సాధారణముగా మూడేండ్లకొకమారు జరుగుచుండును.

కాని మ్యునిసిపాలిటీ లన్నిటియధికారములు నొకేరీతి నుండవు. పట్టణములందు వ్యవస్థావిధాన మెరిగినవా రధికముగా నుందురు. కాన ప్రభుత్వోద్యోగుల సహాయ మెక్కువ యవసరముండదని తెలిసికొనుటచే ప్రజాప్రతినిధుల సంఖ్య హెచ్చింపబడియున్నది. చిన్ననగరములందు ప్రజాప్రతినిధుల సంఖ్య తక్కువగనుండును. ప్రథమమున పెద్ద పట్టణముల యందును చిన్న నగరములయందును ప్రజాప్రతినిధులసంఖ్య తక్కువగ నుండెడిది. ఒకవేళ నెచటనైన కొంచెమధికముగ నుండి యున్నను వారు ప్రభుత్వోద్యోగుల యధికారముచే యణగదొక్కబడి యేమియు చేయజాలకుండిరి. ఇందువల్ల మునిసిపాలిటీలుకూడ ప్రభుత్వసంబంధ సంస్థలవలె నుండెడివి. కాని వెనుకటి సంస్కరణములవలన మునిసిపాలిటీల యధికారములందు పెంపొదవెను. ఎన్నుకొనబడుచున్న ప్రజా ప్రతినిధులిపు డసలుసంఖ్యకు సగమునకు తక్కువగాకుండను, ముప్పావున కెక్కువలేకుండను నుందురు. తొలుత సమ్మతి దారుల (ఓటర్ల) సంఖ్య యత్యల్పముగ నుండెడిది. ఇపుడది హెచ్చింపబడినది. సాధారణముగా నిపుడు ప్రజాప్రతినిధుల

యొక్కయు ప్రభుత్వపక్ష సభ్యులయొక్కయు, యెన్నికవలన మ్యునిసిపల్ సంఘాధ్యక్షుడు నియుక్తము జేయబడు చున్నాడు.

ఇవిగాక మునిసిపాలిటీలకింకను యెక్కువ యధికారములు లభించియున్నవి. కాని లోకహితమును పిడికిట నుంచుకొనుటకు ప్రభుత్వమువారొక యధికారమునుమాత్రి మాణచియే యుంచిరి. మునిసిపల్ సంఘసభ్యులచే నామోదింపబడిన తీర్మానమును కలెక్టర్లుగాని, కమీషనర్లుగాని తలచిన నిరాకరించి యడ్డుపరుపగలరు. మునిసిపాలిటీ యిష్టమునకు విరుద్ధమగు నేపనినైనను గూడ పైన పేర్కొనబడిన ప్రభుత్వోద్యోగులు వానిచే జేయింపగలరు. సభ్యులు సరియగు నేర్పాట్లొనర్చనియెడల పై యుద్యోగస్థులకు మ్యునిసిపాలిటీని రద్దుజేయుటకును, సభ్యుల వెడలనడిపి తిరిగి యెన్నికల జరిపించుటకును లేనిచో స్వయముగా సభ్యుల నియమించి మ్యునిసిపాలిటీ పనుల నిర్వహింపజేయుటకును కూడ నధికారముగలదు.

ప్రభుత్వమువారీ హక్కులను తమయొద్ద నుంచుకొనినది లోకహితమునకు. కాని యవి దురుపయోగమెటుల నవగలుగుచున్నది అహమ్మదాబాదు, సూరతు, నడియాదు మున్నగువాని మునిసిపల్ సంఘముల సంబంధమున ప్రభుత్వమొనర్చిన కార్యనిదర్శనమువలన మనము దెలిసికొనగలము. సహాయనిరాకరణోద్యమము ప్రారంభమైనపిమ్మట

సీమూాడు మ్యునిసిపాలిటీలవారును తమ విద్యాలయములకై పరిభుత్వసహాయ మపేక్షింపకూడదనియు విద్యాలయములపై నున్న పరిభుత్వమువారి యధికారమును యంకుశమునుగూడ తొలగింపవలెననియు తీర్మానించుకొనిరి. సహాయముచేయ నక్కరలేనందుకు సర్కారునకేమియు దుఃఖములేదుగాని తమ యంకుశమును వీడుటకుమాత్రి మిష్టములేకుండెను. అందుచే వారు మునిసిపల్ స్కూళ్ళ భవనముల వశపరచుకొని వాటియందు తమ బడుల పారిరంభించిరి. కాని యిందువలన వారి కిసుమంతయు లాభ మొదవలేదు. పరిభుత్వపాఠశాలల యందు విద్యార్థులసంఖ్య పూర్ణానుస్వార సదృశమై జాతీయ కళాశాలలన్నియు చదువరులచే నిండిపోయెను. పరిభుత్వము వారు దీనిని సహింపజాలక సూరతు, అహమ్మదాబాదు మ్యునిసిపాలిటీలను రద్దుజేసిరి. ఇపుడు పరిభుత్వమువారిచే నియమింపబడిన సంఘమువారు వీని పనుల జూచుచున్నారు. సర్కారు మ్యునిసిపాలిటీల పక్షమున పాఠశాలలు స్థాపింపబడెను. కాని కొద్దిమంది విద్యార్థులుమాత్రిము వాని కరుగుచున్నారు. పరిజలు పాఠశాలల నేర్పరచి బాలుర విద్యా విధాన నిర్ణయాధికారము తమకై వశమొనర్చుకొనిరి. ఇవంతయు పట్టణసంబంధమైన విషయమై యున్నది. గారిమములలో స్థానికవసతి నిర్మాణముకొరకు వేరు యేర్పాటు గావింపబడినది. పరితి గారిమమునందును మ్యునిసిపాలిటీ యుండజాలదు. ఇందువలన తాలూకాయందధిక గారిమముల వసతి నిర్మాణముకొరకొక సభ స్థాపింపబడెను. దానిని తాలూకా

స్థానికమండలము లేక తాలూకాబోర్డు అందురు. ఈ తాలూ
కాబోర్డు గ్రామముయొక్క త్రోవలు, తటాకములు, నూతు
లు, విశ్రాంతిగృహములు, సత్రములు, పాఠశాలలు మున్న
గువాని పనుల నిర్వహించును. జిల్లానంతను సరియగు యేర్పా
ట్లొనర్చి సంభాళించుటకు మండల స్థానికసంఘము కలదు.
దీనినే జిల్లాబోర్డు అందురు. ఈ జిల్లాబోర్డు జిల్లాయందలి
తాలూకాబోర్డుల నన్నిటిని జాగ్రతగా పరిశీలన, చేయుచుం
డును. పెద్దదగు గ్రామమున ఆరోగ్యశాఖ నెలకొలుపబడు
చున్నది. ఈ యారోగ్యశాఖ గ్రామమునందలి చెత్త చెదార
ముల నూడ్చించి నూతులు, నీళ్ళకుండులు వగైరాల సయి
తము శుభ్రముగ నుంచును. స్మశానముల నియతమొన
ర్చును. గ్రామమునందలి బాటలయం దశుభ్రత నొదవకుండ
నీక్షించును. అనుదినమును విధిగా బజారుల నూడ్పించును.
ఒక్కొక గ్రామమున వెల్తురునకై కూడ నేర్పాట్లు
జేయును. ఆరోగ్యశాఖవ్యయమునకై యింటికి రెండణాలు
మొదలు వకరూపాయివరకును చందా తీసుకొనబడుచున్నది.
తక్కువైన మొత్తమును ప్రభుత్వమువారొసగి పూర్తి జేయు
చున్నారు. స్థానికమండల వ్యయమునకై సర్కారు పన్నుతో
బాటు రూపాయకు వక అణావంతున తీసికొనబడుచున్నది.
దానినుండి మూడింట రెండుభాగములు విద్యకొరకును, వక
భాగ మితరపనులకును ఖర్చుజేయబడుచున్నది. ఒకవేళ నది
ఖర్చునకు కొదువయగుచో సర్కారువారు తమ ఖజానా
నుండి యిచ్చి పూర్తిచేయుదురు. ప్రథమమున వకఅణా చం

దావలన వచ్చు రాబడిలో నాలుగవవంతు సర్కారువారిచ్చు చుండిరి. కాని యిపుడు గ్రామవిద్య, ఆరోగ్యస్థితి, సంస్కరించుటకొరకు యెక్కువ సహాయము చేయ నిశ్చయింపబడినది.

స్థానికమండల సంఘటన మీరీతిగనే యగుచున్నది. ప్రతి తాలూకాయును దాని విస్తీర్ణతను అందుగల గ్రామములనుబట్టి కొన్ని ఫిర్కాలు (భాగములు) గా విభజింపబడినది. ప్రతియొక ఫిర్కాయందును ప్రజలచే యెన్నుకొనబడిన ప్రతినిధి యొకడుండును. ఇతడుగాక ప్రభుత్వముచే నెన్నుకొనబడిన సభ్యులుకూడ నెందరేని యుందురు. ప్రభుత్వోద్యోగిమాత్రమే తాలూకా స్థానికమండలాధ్యక్షు (తాలూకాబోర్డు ప్రెసిడెంటు) డగుచున్నాడు. ఇంతవరకును జిల్లాస్థానిక సంఘాధ్యక్షునిగ (జిల్లాబోర్డుప్రెసిడెంటు) కలక్టరే యుండుచుండెను. కొన్ని జిల్లాలయందీ నియమము మారి ప్రభుత్వేతర సభ్యులనుండి సర్కారువారే యెవరినైన నొకరిని యెన్నుకొనవలెనను నియమమేర్పడనున్నది. కాని యిది సర్కారువారిదే ననునంతటి చొరవ ప్రభుత్వనౌకరుల క్రిందున్నందున దీనిని ప్రభుత్వవిభాగమనియే చెప్పవలసియుండును.

మనకు ప్రతినిధిసత్తాక రాజ్యశిక్షణ నొసగుటకు సర్కారువారు మ్యునిసిపాలిటీలను లోకలుబోర్డులను స్థాపించిరి. ఇవి స్థాపింపబడిన కొత్తలో నాంగ్లేయులు గొప్పయుదారవంతులని ప్రజలు ముగ్ధులైపోయిరి. ఈసంస్థల నపుడు స్వరా

జ్యముతో సమానము నాదరించి స్వాతంత్ర్యము లభించె నన్న యానంద మనుభవించిరి. కాని యీభ్రమ తొలగుట కెంతో కాలముపట్టలేదు. మ్యునిసిపాలిటీ యధికారము నామ మాత్రమునకే ప్రజల హస్తగత మొనర్పబడినది. మ్యునిసిపాలిటీ, లోకలుబోర్డులు రెండునుకూడ విశేషాంశమున ప్రభుత్వవిభాగ సదృశములై యుండెను. ప్రజలకు వానియందు స్వతంత్రతాచిహ్నములైనను కాన్పింపకపోవుటయుండ నీ సంస్కరణములకు ముందు తమకున్న విశేషస్వాధీనతనుకూడ వారు కోల్పోయి యిపుడు పరాశ్రయులైరి.

మ్యునిసిపాలిటీలు ప్రజలవని చెప్పబడుచున్న వేకాని ప్రభుత్వమువారు తలచినపుడెల్ల వీనిపై నధికారము చలాయించి జనుల నిబ్బందిపాల్జేయగలరు. అటులొనర్చుట కీ ప్రభుత్వ మేమాత్రమును వెనుకంజవేయదు. పంజాబునందు మార్షల్లా రోజులలో లాహోరు మంచినీళ్ళ కుండులపై నధికార మొనర్చి ప్రభుత్వము ప్రజల పీడించియుండెను. తాలూకాయందుగూడ లోకలుబోర్డు తలచిన ప్రజల ననేక విధముల నిబ్బందిపెట్టగలదు. దీనిని స్థానిక స్వపరిపాలనముగ మనమెంత చెప్పుకొనినను స్వరాజ్యగంధ మొకింతమాత్రమే యిందు గలదు. *

---

* ఈపై వ్యాసమున మ్యునిసిపాలిటీ లోకలుబోర్డులగురించి వ్రాయబడిన విధానము గుజరాతునకు సంబంధించినదై యున్నది. సంయుక్త ప్రాంతమందు నీ నిర్మాణవిధాన మొకింత భిన్నముగానున్నది.

పన్ను

రాజు ప్రజలకొనర్చు పనికగు వ్యయమునిమిత్తము వారివద్దనుండి పన్ను వసూలుచేయును. ప్రత్యక్షముగను, పరోక్షముగను ప్రభుత్వమిరుతెగల పన్ను వసూలుచేయుచున్నది. దేశములో తయారగు వస్తువులమీదను పరదేశములనుండి వచ్చు సరకులమీదను విధించు పన్ను పరోక్ష సుంకమని చెప్పబడుచున్నది. ప్రభుత్వమీపన్ను కార్ఖానాదారులనుండియు, వ్యాపారస్తులనుండియు వసూలుచేయుచున్నది. కాని వర్తకులు దామిచ్చిన పన్నునుగూడ వస్తువుల ఖరీదునకు కలిపి యమ్ముచుండుటచే నీ పన్నుభారమంతయు వస్తుఖరీదుదారులపై బడుచున్నది. ఎవరెంత యెక్కువసరకు నుపయోగింతురో వారిపై నంతియు దామాషాను సుంకపు భారము పడును. భాగ్యవంతులెక్కువ వస్త్రముల ధరింతురు. అందుచే వారు సుంకమందుసైతము మెక్కువభాగమును భరింపవలసి వచ్చుచున్నది. కాని ఖాద్యపదార్థములగు ధాన్యము, వుప్పు మున్నగునవి పేదవారు, భాగ్యవంతులు నను విచక్షణలేక నందరు నొకేరీతి నుపయోగించుచుండుటచే వీని పన్నుభార మందరపైనను సమముగా పడుచున్నది. ఇందువలన తినుబండారపు సరకులపై పన్ను విధింపకూడదను సిద్ధాంతమనుభవముగల యే ప్రభుత్వమైనను వప్పుకొనును. ఆంగ్లప్రభుత్వము మనపై నధికమగు నుప్పుపన్ను విధించియుంటచే దానినందరు ప్రతిఘటించియుండిరి.

ప్రత్యక్షముగ వసూలుజేయు పన్నులలో ముఖ్యమైనదియు అధికమగునదియు భూమిపన్ను. పురాతనకాలమునుండియు ప్రభుత్వాదాయ సాధనము భూమిపన్నే నని యెంచబడుచున్నది. ప్రాచీన హైందవరాజుల పరిపాలన కాలమునందు రైతుల ఖర్చులుపోను వ్యవసాయమున మిగిలిన నికరాదాయములో నారవవంతు రాజున దగుచుండెను. మహమ్మదీయు లరుదెంచినపిమ్మటకూడ నెక్కువకాల మావిధానమే యమలునందుండెను. ఉత్పత్తినుండి దామాషా ననుసరించి కొంతభాగమును పన్నుదీసికొనుటకు బదులుగా నాణ్యరొఖ్కమును గైకొనుపద్ధతిని సేర్ శాహ్సూరీ యనునతడు నిర్మాణమొనర్చి నడపెను అక్బరు దాని ననుసరించి యభివృద్ధిపరచెను. ఈకార్యమునందాతని మంత్రులలోనివాడగు రాజా తోడరమల్లనునత డారితేరినవాడై యుండెను. ఆయన రాజ్యమంతటి జమాబందిని యేర్పరుచుటయందు భారతవర్ష చారిత్రమున గణనకెక్కినవాడు. ప్రతియొక పొలమును నాతడు కొలపించెను. సర్వసాధారణరీతిని పొలమునం దేపంట యెంత యుత్పత్తియగునదీ పరీక్షించి దానిపై పన్ను నిర్ధారణ మొనర్చెను. దక్షిణదేశమున మాలికాంబరను నాతడుగూడ నీవిధమగు నేర్పాట్లనే జేసియుండెను.

ఆంగ్లప్రభుత్వముకూడ కొద్దిమార్పుల నొదవించి అక్బరుపద్ధతినే యవలంబించినది. కాని పన్నువసూలుజేయు పద్ధతిలోను, పన్నునందును, చాల వ్యత్యాసముకలదు. ప్రభుత్వము దేశమంతకును యజమానియగుటచే రైతుయొక్క

భూములకుకూడ యజమానియనునదే అన్నిటికంటె గొప్ప అంతరము. సామాన్య వ్యవహారణమున ఫలానాభూమికి స్వంతదారుడు ఫలానావాడనుటయేగాని చట్టప్రకారమతడు ప్రభుత్వబాడుగ మనుష్యుడై యున్నాడు. అతడు స్థిరమైన బాడుగ మనుష్యుడనునది రెండవవిషయము. బాడుగ నొసగు చున్నంతవర కతనిని ప్రభుత్వముతొలగింపకపోయినను నతడు బాడుగమనిషిమాత్రమే యగుచున్నాడు. పన్ను, నిజమైన సుంకము ప్రజలు తమ హితమునకై ప్రభుత్వమున కిచ్చుచు న్నారు. కాని యీసుంకమును ప్రభుత్వము పొలపుబాడుగ యనిమాత్రమే తలచుటచే పన్నీయని ప్రజల సంపత్తునుండి గాని, భూమినుండిగాని యీపన్నుకు తగినంతభాగము వసూ లుచేసికొనవలసియుండగా దానికి బదులు వారికిగల భూమి హక్కును తొలగజేయు నధికారమును ప్రభుత్వము వహిం చుచున్నది.

పురాతనకాలమునుండియు వంశపారంపర్యముగా నను భవించుచున్న భూభాగమును రెండువందలయేబది సంవ త్సరములక్రింద వచ్చిన యీ ప్రభుత్వము బాడుగవానినిగా చెప్పుచున్నది. ఇదికూడ దీనికొక మంచితనమేయగును. కాని భారతీయులీ ప్రభుత్వచట్టమును విలువగలదానినిగా నిసుమం తయు తలపరైరి. ఖేడాజిల్లా సత్యాగ్రహ సమరమునందిది యొక మహాత్వపూర్ణమగు ప్రశ్నమైయుండెను. అతివృష్టి వలన పైరులు పాడగుటచే నా సంవత్సరపు పన్ను నాపియుం చమని ప్రజలందరును కోరిరి. కాని ప్రభుత్వమంగీకరింపలేదు.

ప్రజలు పన్నియమనిరి. వారి యిష్టమునకు విరుద్ధముగ ప్రభుత్వము పన్నుగైకొన దలచుచో వారి హక్కుల రద్దొనర్చి తీసికొనగలదు. ప్రభుత్వమువారెంతోమంది భూములను లాగికొనిరి. ఈవిధముగా ప్రజల హక్కుల రద్దుజేసి స్వాధీనపరచుకొన్న భూములను ప్రభుత్వము చివరకు యెవరివారికి తిరిగి యీయవలసినదయ్యెను. కాని ప్రభుత్వచట్టమునమాత్రి మింతవరకును మార్పొదవలేదు. ప్రభుత్వము స్వాభిమానము నందు నిమగ్నమై యున్నది. రైతునకు తన యశోగర్వము కలదు. బొంబాయిలో కొన్ని సంవత్సరములక్రిందట పన్నుల చట్టమునందొక సంస్కరణము జరిగెను. అదికూడ గ్రహణ యోగ్యము. రైతు పొలమునకు హక్కుదారుడు కాడనియు బాడుగమనుష్యుడనియు ప్రభుత్వమొనరించిన ప్రథమసంస్కరణ మెరిగియేయున్నాము. చిరస్థాయిగా నుండు బాడుగ మనిషియనుటయే యిందు గణనీయమగు విషయము. పన్ను చెల్లించుచున్నంతవర కాతని నెవ్వరును తొలగింపజాలరు. అతడు పొలపు శాశ్వతబాడుగ నమ్మగలడు. తాకట్టుపెట్టగలడు. దానమొనర్పగలడు. కాని యీసంస్కరణవల్ల అమ్ముట, తాకట్టుపెట్టుట మున్నగు వానికిగల అధికారములు పోవుచున్నవి. ప్రథమమునుండియు రైతుల యధీనమునందున్న భూములను ప్రభుత్వమువా రటులనే యుంచిరి. కాని సర్కారువారు వ్యవసాయమునకై సాగుచేయని భూములను నిరధికారములగు పొలములను యీ నూతనచట్టప్రకారమే యే రైతునకైన నిచ్చుచుండిరి. ఈ చట్టము ననుసరించి యమ్ము

టకుగాని, తాకట్టుపెట్టుటకుగాని, దానమిచ్చుటకుగాని రైతున కధికారములేదు. ఇంకువల్ల నదికూడ నొక మామూలు కవులుదారువలె మాత్రిమే నైనది. ఈ చట్టము బొంబాయి వ్యవస్థాపక సభయందు ప్రవేశపెట్టబడినపుడు సర్ గోకులదాసు పారఖ్, సర్ ఫిరోజిశాహ మెహతా, గోపాలకృష్ణ గోఖలేగార్లు దానిని పూర్తిగా ప్రతిఘటించిరి. కాని దాని తరువాత వాదవివాదములచే నేమియు జరుగకుండుటయు శాసనము వ్యాసుచేయుటకు ప్రభుత్వము బహుజనాభిప్రాయముపై నాధారపడియుండుటయు చూచి వారీ యన్యాయపూర్ణమగు శాసనమున పాల్గొనకుండుటకై పై సభను వీడి, వారును ద్వితీయపక్ష సభ్యులు కొందరును లేచిపోయిరి.

1856 వ సంవత్సరమున దుర్భిక్షమొదవెను. పన్నునాపియుంచవలెననిగాని రద్దుచేయువలెననిగాని యెంతవరకును నియమము లేకుండెను. ప్రభుత్వము పన్ను వసూలుకొరకాసంవత్సరము పలువిధ యత్యాచారములఁ గావించెను. సూరత్, భడోచ్, జిల్లాలయందుమాత్రిము హద్దు నిర్ణయింపబడెను. పూజ్యులగు సర్ గోకులదాసు పారఖుగారా సమయమున రైతులకండయై చేయూతనొసగిరి. వారు ప్రభుత్వ నౌకరుల యత్యాచారముల బైటపెట్టి వాటిని పరీక్షించి నిర్ధారణమొనర్ప నొక కమిటీ నియుక్తముచేసిరి. ఆ కమిటీ యందు వారిచే నారోపింపబడిన యాపాదనలెన్నో సత్యములాయెను. నాలుగణాలకు తక్కువపంట వుత్పత్తియైన పాలున

పూర్తిగా పన్ను నాపుచేయవలెననియు, ఆరణాలకు తక్కువ వృత్పత్తిమైన సగముపన్ను నాపుజేయవలెననియు నొక చట్ట మేర్పడెను.

ఆపుచేయబడిన యీ పన్ను మరుసటి సాలున వసూలొనర్పవలెను. ఆ సంవత్సరముకూడ వంట సరిగా పండనిచో నామొత్తమును రద్దుచేయవలయును. ప్రస్తుతము దేశమునందంతటను జమాబంది నియమమొకేరీతి నమలుజరుగుట లేదు. బ్రిటిషు హిందూదేశమునందు (బ్రిటిషు యిండియా) ముఖ్యముగా జమాబంది నియమములు మూడువిధములుగ అమలుజరుగుచున్నవి.

I నిరంతరపు యేర్పాటు.
II గ్రామవారీ యేర్పాటు.
III రైతువారీ యేర్పాటు.

నిరంతరపు యేర్పాటు:— బెంగాలునం దాచరణలో నున్నది. ఇచట పెద్దపెద్ద జమీందారులతో తమ ధనము కొరకై సర్కారువారు స్థిరమగు సంధిజేసికొనిరి. పొలములో నెంతపంట వృత్పత్తిమైనను, యేమాత్రము గాకపోయినను, పన్నునందొకింతయైనను సంస్కరణ యుండజాలదు. ఈ యేర్పాటు 1793 వ సంవత్సరములో నప్పటి రాజప్రతినిధియగు కారన్‌వాలీసు చేసియుండెను. ప్రభుత్వమునకు జమీందారీయవలసిన రొఖము నిశ్చయింపబడెను. కాని రైతువద్ద

జమీందా రెంతపన్ను వసూలుచేయవలెనో స్థిరపరుపబడనం దున యెందరో జమీందారులు రైతులవద్ద చాల నధికముగ పన్ను వసూలు చేసుకొనుచుండిరి. ఇపుడందుచేత జమీందారు రైతువద్ద నెంతపన్ను వసూలు చేయవలసినదికూడ నిశ్చయింపబడెను. ఈ నిరంతరపు యేర్పాటువలన పన్ను మొత్త మితరప్రాంతము లందువలె ననుదినాభివృద్ధి నందినదిగాదు. అందుననే బెంగాలునందలి జమీందారుల స్థితి బాగుగానున్నది.

గ్రామవారీ యేర్పాటు:— దీని ననుసరించి గ్రామమునందలి జనులందరితోను యిరువది, ముప్పది యేండ్ల కొకే పర్యాయము పన్ను నిశ్చయింపబడును. దానియందు గ్రామమంతకును యెంత బాధ్యతగలదో రైతులకుగూడ నంతియు బాధ్యతగలదు. గ్రామమునసబును లంబరుదారుడనియు నంబరుదారనియు పిలుచుచుందురు. పన్నొసగు పత్రముపై నాతడే సంతకము చేయును. పన్ను మొత్తము గ్రామస్థులయొద్దనుండి వారివారి భాగముల ననుసరించి గైకొనబడును. వేర్వేర ప్రతియొక గ్రామము నుండియు ప్రత్యక్షముగా పన్ను వసూలు చేయుటకు బదులుగా కొన్ని గ్రామముల సముదాయమున కొక తాలూకాదారును నియోగించికూడ ప్రభుత్వము పన్నును వానియొద్ద చేరదీయుచున్నది. తాలూకాదారు తన యధీనమునన్ను గ్రామములలో వసూలుచేయు పన్నునుబట్టి సర్కారువారాతనినుండి రాబట్టుకొనవలసిన పన్ను నిశ్చయిం

చుకొనెదరు. అవధప్రాంతమందీ విధమగు తాలూకాదారు లున్నారు. కాని వారు బెంగాలు జమీందారులవలె స్థిరమైన వారు కారు. అందుచే జమీందారులతో సమమగు గౌరవ మును, బలమునుకూడ వారికి లేదు.

రైతువారీ:—ఈ విధానము ననుసరించి ప్రభుత్వము రైతులతో తిన్ననగు సంబంధ ముంచుకొన్నది. ప్రతిగ్రామపు పొలమును కొలతవేయబడును. సరిగా కొలతవేయ బడినపిమ్మట ప్రతి రైతుపొలమునకును నంబరు నియత మగును. పొలపురివాజు ననుసరించియు గత సాలుఉత్పత్తిని బట్టియు పన్ను నిశ్చయింపబడి రైతువద్ద వసూలుచేయబడును. ఈ పన్నిరువది లేక ముప్పది సంవత్సరముల కొకమారు నిర్ణ యింపబడి తిరిగి మధ్యలో నెప్పుడును తగ్గుటగాని హెచ్చుట గాని యుండదు. బొంబాయిప్రాంతమునందీ యాచారము గలదు.

నరవాదారీ:— గుజరాతునందు మరియొక భిన్న మగు జమాబంది విధానము పూర్వమునుండియు వ్యాపకము నందున్నది. గ్రామపు సమస్త శిస్తుదస్తులు ప్రభుత్వమువారికి ముట్టినతరువాత గ్రామముతో వారికేవిధమైన సంబంధమును వుండదు. ఈ పద్ధతినే "నరవాదారీ" యనియు యీ విధ మగు గ్రామములను నరవాదార్ గ్రామములనియు చెప్పు దురు. 'నరవా' యను నుడి నిర్వాహ శబ్దమున కపభ్రంశము.

నరవాదార్ గ్రామకర్షకులను భూఖామందులుగనే ప్రభుత్వ మువారుకూడ నెంచెదరు. ఈ విధానమున గ్రామపు భూము లపై గ్రామస్థులదే యధికారమని యొప్పుకొనబడుచున్నది. ప్రభుత్వమువారీ నరవాదారీని విచ్ఛేదమొనర్ప యత్నించు చున్నారు.

బెంగాలునందుతప్ప తక్కిన భారతదేశపు టన్నిప్రాంత ములయందును పన్నధికముగ నున్నది. బెంగాలులో పన్నుల పరిమాణము 11%. ఇతరప్రాంతములయందు 20% కు తక్కు వలేదు. ఇది మొత్తపు టుత్పత్తిమీదనై యున్నది. ఇతర ఖర్చులు, కూలి, కోత, పశువులు మున్నగువాటికగు వ్యయ ముపోను మిగిలిన పంటమీద నూటికి 50 కు తక్కువయుం డదు. ఈవిషయము ప్రభుత్వమువారు నయిత మెరుంగుదురు. కాని నెనోన్నస్థలములందు మొత్తపు పంటమీద నూటికి 33 చొప్పునను ఖర్చులుపోను మిగిలిన నికరవుపంటమీద నూటికి 80 వరకును పన్ను తీసికొనబడుచున్నది. దీనితరువాత ప్రత్యేక మిరువదియవ లేక ముప్పదియవ సంవత్సరమున నూతన యేర్పాటౌదవును. అపుడు భూములధర పెరిగినను లేదా రైతు కష్టపడి భూముల సారవంతమొనర్చుకొన్నను, ధాన్యపు ధర పెరిగినను, పన్నులుగూడ పెంచబడుచున్నవి. ఈ విషయ మున రైతులతో నేమియు సంప్రదించుటలేదు సరిగదా యీ ధరలు పెరుగుటలో దాదు ఫిర్యాదులుకూడ జరుగజాలవు. క్రొత్తయేర్పాటు ప్రారంభమగుటయే తడవుగ సర్వేవారి

సేనపాలములపై విడిచిపెట్టబడును. వారు పన్నులతో పరస్పర సంబంధముగలిగిన పనులలో ననగా బజారునకు వస్తువుల తీసికొనివెళ్ళుట, రైల్వేలు మున్నగు సౌకర్యములు బజారునందు గల వస్తువుల ధర, భూముల ధర, రాబడి, మొదలగువానిని మనమున నిడికొని పాలపుయేర్పాట్లొనర్తురు.

క్రొత్తయేర్పాట్లొనర్చు సమయమున ముఖ్యముగ భూమిపన్నును ప్రభుత్వమువారు కొంత హెచ్చింపుచునే యుందురు. రైతు పాలముల సారవంతముజేసికొన్నను ప్రభుత్వము భూమిపన్ను హెచ్చింపరాదనియే శాసనమందు కలదు. కాని యిది సరిగా నమలునందుంపబడుటలేదు. వస్తువులధరలు పెరిగినపుడు పన్ను హెచ్చించుట సరియైనదే గాని యితరకారణములవలన పన్నధికముజేయుట న్యాయముగాదు.

పూర్వకాలపు ప్రభువులు పండినపంటయందారవపాలు పన్ను తీసికొనుచుండిరని పైన చెప్పబడియేయున్నది. ఎంతో మంది రాజులు నాల్గవవంతుకూడ తీసికొనుచుండెడువారు కాని పంటలుపండి తయారయినపుడుమాత్రమే దీసికొనుచుండిరి. పంటలులేనపుడు వారికేమియు లభించెడిదిగాదు. ఇపుడు భూమిపన్ను పంటలపై నాధారపడియుండక యొక నిశ్చిత ధనరూపకముగా దీసికొనబడుచున్నది. ఇందువల్ల రైతుల భాగ్యదశ నానాటికి తలక్రిందగుచున్నది. వారు ఋణగ్రస్తులగుచున్నారు. నిజమగు రైతులయొద్దనుండి భూములు పెద్ద

మనుష్యులయొక్కయు, వ్యాపారస్థులయొక్కయు వశమై పోవుచున్నవి. అయినప్పటికిని యిరువది లేక ముప్పది సంవత్సరముల కొకతూరి పన్ను పెరుగుచునే యున్నది. ఇందుచే భూస్వాముల బలపరచుటకును, పెట్టుబడి పెట్టి భూమిని వృద్ధి చేయుటకును రైతున కుత్సాహము కలుగకున్నది. ప్రాచీన కాలమున పన్నులధికములుగాక నాంగ్లరాజ్యముతో పోల్చి సరిచూచుకొన్నచో నతి స్వల్పములై యుండెడివి. ఇచట నొక వుదాహరణ నిచ్చుచున్నాను. 1817-18 సంవత్సరములలో పశవాదేశము నాంగ్లప్రభుత్వమువారు జయించిరి. ఆపైన నాలుగు సంవత్సరములలోనే యాదేశపు పన్నును ద్విగుణీకృతమొనర్చిరి.

సంవత్సరము	పన్ను
1817–18	8,60,000
1818–19	11,44,000
1819–20	10,78,000
1820–21	18,28,000

ఈ విధముగనే యెల్లయెడల నైనది. మననాయకులిందుకై యత్నమై ప్రభుత్వమువారితో పూర్తిగ ప్రతిఘటించి పోరాడిరిగాని యెవరిమాటయు సాగలేదు. దేశములో నూటికి యెనుబదిమంది వ్యవసాయముపై నాధారపడియున్నారు. దానిదశ నానాటికి చెడుచుండుటచే దేశపు బీదతన మనుదినాభివృద్ధి నందుచున్నది. తిండిలేక మాడుచున్నవారు రోగా

క్రమణమును భరింపజాలరు. ఇందువలననే రోగము పెరిగి పోవుచున్నట్లు మనకు దోచుచున్నది. శరీరమందు దార్ఢ్యమున్నచో మనుష్యుడు రోగము నెడబాపుకొనగలడుకాని బలహీనశరీరమును రోగమే యణచిపట్టును. రోగమున పెరుగుతరుగులు లేకున్నను దాని నెదుర్కొనుటకు మనకుగల బలమినాశించుచున్నది. భారతదేశమునం దన్నిరోగములకు కారణ మాకలియై యున్నది. రైతులను పీడించుకొని తినుచున్న యీభూమిపన్నే యీయాకలికిగల ముఖ్యకారణము. దేశమున పలుమరు క్షామము లొదవుచుండుటవల్ల జను లనేకులు గతించుచున్నారు. వీనికన్నిటికిని కారణమారయుచో భూమిపన్నే ముఖ్యముగా తేలును. పన్నును కిస్తీల ప్రకారము వసూలు చేయుటవల్ల కూడ రైతులకు చాల కష్టములు కలుగుచున్నవి. వేరువేరు జిల్లాలలోను తాలూకాలలోను, కిస్తీలసమయము భిన్నముగ నేర్పరుపబడుచుగాని చాలచోట్ల కిస్తీలసమయము వచ్చుసరికి పంటలు తయారుగాకపోవుటయు నందుచే రైతు సాహుకారులవద్ద ధనము ఋణముదీసికొనుటయు దాని వడ్డీలు మున్నగునవన్నియు గలసి రైతు సంపాదనములో సగముగుటయు సంభవించుచున్నది. పంటలు తయారైన తరువాతకూడ కిస్తీల బాకీచెల్లించుటకు నగదుధనము కావలసివచ్చుటచే రైతు వెంటనే వచ్చినగల్లా నమ్మివేయవలసి వచ్చును. కిస్తీలసమయమున ధాన్యపుధర చాల తక్కువగ నుండును. ఇందువలన రైతు తన పరిశ్రమాఫలితమును పూర్ణముగ బొందజాలడు. పూర్వ

కాలమున గ్రామపు భూమిపన్నొకేసారి వసూలుచేయబడు చుండుటచే వీలుకలిగి రైతునకు సులభముగ నుండెడిది. ఆ కారణమున పరస్పర సహాయోగ మతిశయిల్లెడిది.

రైతులు వ్యవసాయముకొరకును, పంటలు బాగుగపండని సంవత్సరపు నిర్వాహణకొరకును, ప్రభుత్వమునుండి ధనము గొను నాచారముగలదు. దీనిని పెట్టుబడియని చెప్పుదురు. పెట్టుబడి మూలధనమును, వడ్డీయును కిస్తీలప్రకారము రైతు చెల్లింపవలయును. పంటమీద మొదటిహక్కు పన్ను రాబట్టుకొనుటయును, తదుపరి పెట్టుబడి వసూలు పెట్టుకొనుటయునుగా తలపబడుచున్నది. పెట్టుబడిపెట్టుటలో రైతును షాహుకార్ల ముష్టిఘాతమునుండి తప్పించుటయే ప్రభుత్వము వారికిగల యభిప్రాయము. కాని యిందువల్ల వారికి తగు సాఫల్యత యొదవలేదు. పెట్టుబడి యిచ్చుటయందుగాని యీయకపోవుటలోగాని గలయధికారము మునసబు, కోశాధ్యక్షుడు, సర్కిల్ యిన్‌స్పెక్టరు మొదలగువారి చేతిలో నుండును. అందుచే పెట్టుబడి తీసికొనుటకు తొలుత వారెని సంతృప్తిపరుపవలెను. పెట్టుబడి ప్రభుత్వమున కీయవలసిన ఋణముగాన నది త్వరలోనే వసూలై పోవును. షాహుకారు ఋణమునకై నిరీక్షించును గాని ప్రభుత్వమువారి యప్పుదీర్చుటలో యేమాత్రమును ఆగుటకు వీలులేదు. ఇందువల్ల నప్పుదీర్చుటలో రైతు చాల శ్రమనందవలసి వచ్చుచున్నది.

కోర్టులు పంచాయతీదారులు

ఏ సంఘమైనను దానియందు నివసించు మనుష్యునకు మరొకడు వచ్చి తన్ను కొట్టుననిగాని, తాను వెళ్ళగోరని ప్రదేశములకు బలిమినిబట్టి తీసికొని వెళ్ళుననిగాని, పోదలచిన తావులకు పోనీయడనిగాని, తన ధనధాన్య సంపత్తులకు హాని కలుగజేయుననిగాని భయములేనపుడే నాసంఘము సువ్యవస్థిత సంఘమని చెప్పబడును. సువ్యవస్థిత సంఘమున నేరును యెవరినిగాని యవమానముచేయజాలరు. తిట్టజాలరు. హత్యచేయను కొల్లగొట్టను లేరు. ఒకరిసొత్తు నొకరు హరింపజాలరు. ఒకరినొకరు పట్టుకొనిగాని, కైదొనర్చిగాని వుంచజాలరు. ఇదిగాక కొనుటలోను, అమ్ముటలోను, లావాదేవీలలోను, ధనమునకు బదులుగా పరిశ్రమచేయుటలోను నౌకరీ చేయుటయందును, వుమ్మడివ్యాపార మొనర్చుటయందును మృత్యువునకు పిమ్మటకూడ భూమి, సంపత్తి విభాగము చేయుటలోను యెవరికిని యేవిధమగు నన్యాయము జరుగని రీతిగ తగు యేర్పాట్లు గావింపబడవలెను. సువ్యవస్థిత సంఘములో నెవరైన సొత్తును దీసికొని మరల నీయకబోవుటయు ఋణముగైకొని మరల నొసగకుండుటయు కంట్రాక్టు ననుసరించి పనిచేయకపోవుటయు, వుద్యోగము చేయించుకొని జీతమీయకపోవుటయు, వుమ్మడివ్యాపారమున వచ్చిన లాభము పంచకపోవుటయు నష్టములో గలియకపోవుటయు మున్నగునవికూడ జరుగకూడదు. సంఘనీతిమార్గ మనుసరించువారి కేవిధమగు కొట్లాటల యవసరముండనేయుండదు.

కాని సంఘములోని మనుష్యులందరు నైతికబాటపై నడతు రనుట కష్టమేగాక నసంభవముకూడను. ఇందువలన యవినీతిపరులును, అప్రమాణికులును, అగు వారినుండి నీతి మార్గానుగాముల రక్షణకొరకు న్యాయశాఖ నేర్పరచుట రాజునకు కర్తవ్యము. రాజు పోలీసుశాఖను నియమించి యపరాధుల యస్తిత్వము నడగించును. అటుపైకూడ నెవ రైన యపరాధమొనర్చిన వారిని పట్టి యాతడు శిక్షించును. కాని నేరములన్నిటియందును పోలీసుశాఖ మధ్యస్థమై యుండజాలదు. ఎవరైన దొంగతనము చేసినపుడుగాని, కొల్ల గొట్టినపుడుగాని, ఇతరులఁదిట్టినగాని కొట్టినగాని పోలీసువారు వానిని పట్టుకొందురు. ఎవరివద్దగాని కొంతపైక మప్పుదీసి కొని ఋణదాత యడుగుచున్నను ఋణగ్రస్తుఁడీయనియెడల పోలీసువారాతని నేమియు చేయఁజాలరు. కొల్లగొట్టుట, చౌర్యమొనర్చుట, దెబ్బలాడుట, మోసముచేయుట మున్నగు ప్రథమమున వివరింపబడిన యపరాధములు సంఘవిరుద్ధము లుగా చెప్పబడుచున్నవి. ఎందుచేతనన దొంగయెవరో యొక ప్రత్యేకవ్యక్తియింటనే చౌర్యమొనరింపడు. వాని కెచట సందర్భపడునో యచటనెల్ల దొంగిలించును. అతడు కోరినదెల్ల కొల్లగొట్టును. ఇందుచే దొంగలవల్లను బంది పోటులవల్లను సంఘమంతకును భయముగలదు. కాని అప్పు తీసికొని యివ్వనివానియందును ముందుగా కూలితీసికొని పనిచేయనివానియందును సంఘమునకంత భయముండదు. వాడు తనకప్పునిచ్చినవానికి కంట్రాక్టునొసగినవానికి

మాత్రమే హానిచేయగలడు. ఈ విధమగు మాట దప్పనా తడు నైతికవీక్షణమున పాపము జేయుచున్నాడనుట వాస్తవమేగాని యాతనితో సంబంధముంచుకొను ప్రత్యేకవ్యక్తి స్వవశతగలవాడు. దొంగలయొక్కయు, బందిపోటులయొక్కయు వలలో పైరీతిగాక మనము మన యిచ్ఛావిరుద్ధము గనే తగుల్కొనుచున్నాము. వీరు దాగియుండిగాని లాగికొనిగాని, మనవస్తువుల నెత్తికొనిపోవుచున్నారు. మొదటి విధమగు దొంగతనము, దోపిడి మున్నగు యపరాధములను క్రిమినల్ కేసులందురు. రెండవరకపు ధనవు లావాదేవీలు వచనభంగమాదిగాగల అపరాధములను సివిల్ కేసులని చెప్పుదురు. ప్రతియొకరాజ్యమును యీ యపరాధ ద్వయమును తన రాజ్యమున తక్కువజేయు నుపాయ మొనర్చు చున్నది. పై రెండువిధములగు యపరాధముల గావించిన నేరస్థుల విచారించి న్యాయమొసగ కచ్చేరీలనుకూడ నుంచు చున్నది. క్రిమినలుకేసుల విచారించి న్యాయమొనర్చు కచ్చేరీలు క్రిమినలుకోర్టులనియు సివిల్ యపరాధముల విచారించి న్యాయమొసగు కచ్చేరీలు సివిల్కోర్టులనియు పిలువబడు చున్నవి. న్యాయమొనర్చు పని చాల పావనమైనది. న్యాయాధీశుడెక్కువ సాత్వికధర్మ పరాయణుడును, నిర్భయుడును నైయుండవలెను. తీర్పుజేయుకాలమున నాతడెవరిపక్షమును గైకొనకూడదు. త్రాసిపక్షమును దీసికొనక బరువున్న వైపునకే తాను వంగుచున్నట్లు న్యాయాధీశుడుగూడ సత్యమున్నయెడలనే మొగ్గవలెను. దీనినే "న్యాయతుల" యం

దును. ప్రథమమున రాజులే న్యాయనిర్ణయ కార్యనిర్వాహణ మొనర్చుచుండిరి. కాని తమ రాజ్యమున జరుగు నన్నితగాదాలకు ప్రత్యక్షముగ వారు తీర్పొసగజాలకుండిరి. అందు వలన విద్యావంతులు, ధర్మాత్ములు నైయుండి నిర్భయులగు వారిని న్యాయాధీశులుగ వారు నియుక్తపరచుచుండిరి. న్యాయాధీశుడు న్యాయమొనర్ప దొరకొనునపుడు యతడు రాజ సేవకుడుగాకూడ నెంచబడడు. రాజునుసయితే మాతడు శిక్షింపవచ్చును. ఈ విధమగు నుదాహారణములకు కొదువ లేదు.

ఇంగ్లండురాజైన నాల్గవ హెనరీ పుత్రుడగు హెనరీ రాకుమారుని దృష్టాంతము సుప్రసిద్ధము. వారి మిత్రులను దోషులుగా నెరిగి న్యాయాధీశుడు శిక్షించెను. అపుడు హేనరీ రాకుమారుడు కోపమునకరిగి తన మిత్రులను శిక్షింప వలదని న్యాయాధీశుని కోరెను. న్యాయస్థానముతో నిటుల నగౌరవ ప్రవర్తన మొనర్చినందులకు న్యాయాధీశుడు రాజ కుమారునికూడశిక్షించెను. రాజగు నాల్గవహెనరీ యిందుకై న్యాయాధీశు నభినందించెను.

రాజు న్యాయాసన మధిష్ఠించి స్వభార్యా పుత్రులకు సైతము శిక్ష విధించిన యుదాహరణలుకూడ నెన్నియో గలవు.

జహంగీరుని బేగమగు నూర్జహా నొకప్పు డొక పక్షి మీద తుపాకి విడువగా నది గురితప్పి యొక బీద రైతునకు

తగిలెననియు, అందుపై నాతని భార్య జహంగీరుతో ఫిరియా దొనర్పగా నాత డొక మందుతో నింపినతుపాకిని యారైతు పత్ని కొసగి దానిచే నూర్జహాను ప్రాణముల గైకొన వలసిన దిగ తన యాజ్ఞయైన ట్లామెతోఁ జెప్పెననియు జహంగీరుని విషయమై చెప్పబడు చున్నది.

మహమ్మదీయ రాజ్యమునందుకూడ నీ విధానమే యుండెను. ఖాజీ న్యాయపుతీర్పొసగు చుండెను. న్యాయ సంబంధమున నాతడు చక్రవర్తినుండి స్వతంత్రుడగుచుండెను. చక్రవర్తి యాజ్ఞానువర్తిగాక నతడు ధర్మముయొక్క యాజ్ఞా ధీనుడైయుండెడివాడు. ఎన్నోమారులు తన యిష్టానుసారము న్యాయమొనర్పింప చక్రవర్తి తలచెనుగాని యపుడు ఖాజీ (మహమ్మదీయుల న్యాయకర్త) తన తల పోవునను భీతిసైత మందక చక్రవర్తి యాజ్ఞను నిరాకరించెను. మహమ్మదీయుల చరిత్రయందు దీని కెన్నేని యుదాహరణలు దొరకుచున్నవి.

న్యాయము సరియైన పద్ధతులపై నడుపుటకు ప్రత్యేక రాజ్య చట్టములందుకూడ భేదముండును. దొంగతనముచేయు వాడును, కల్లలాడి మోసమొనర్చునతడును, రాజ్యచట్టముల నుల్లంఘించిన రీతినే యీశ్వర శాసనోల్లంఘనకూడ చేసినవా డగుచున్నాడు. కాని పట్టణమందెవరైన బండి నెడమవైపున నుండి తోలనియెడల నత డీశ్వర శాసనమునుగాక రాజ్యచట్ట మును మాత్రమే యుల్లంఘించు చున్నాడు. బండివాడు తన యిచ్ఛవచ్చిన తెరగున బండితోలుచో నిరుకైన పథసంకీర్ణత

యొదవునను భయ ముండును. కనుక సౌలభ్యముకొరకై శాసన నిర్మాణావశ్యకత కలుగుచున్నది. ఎల్లప్పుడును యీవిధమగు శాసనముల నమలొనర్చుట ముఖ్యతగలదై యుండవలెను. కాని యే సౌలభ్యమునకైనను చట్ట మేర్పరుపబడి యుండి దాని ననుసరించుటకంటె నతిక్రమించుటయందే యెక్కువ క్షేమ ముండుచో నద్దాని నుల్లంఘించుటలో నే బాధయు లేదు. న్యాయాధీశుడు చట్టముయొక్క శబ్దార్థము మీదనే న్యాయ మొనర్ప గడంగిన నెన్నియోమారు లన్యాయము కూడ నగుచున్నది. ఇందువలన న్యాయనిర్వచనసమయమందు కేవలము శాసనసహాయము దీసికొనుటయేగాక న్యాయాధీశుడు సతర్కుడై ఫలానివిషయము సత్యము ఫలాని దసత్యమని తెలిసికొను వివేక మొనర్పవలెను. రాజ్యాధికారము, ఆ యధికార ప్రతినిధియగు న్యాయాధీశుడు యీ వివేకశార్యాచరణయందెపుడు మెలగరో నపుడొకవేళ ప్రజలు శాసనోల్లంఘన గావించినను చెడుగేమియు లేదు. ఈ విధమగు శాసనాతిక్రమణ స్వార్థమునకై చేయబడక సంపూర్ణ శాంతియుతమై యుండుచో నది సవినయ శాసనోల్లంఘనమని చెప్పబడుచున్నది.

తరచు ప్రతిదేశపు సదాచార సంబంధ శాసనములు నొకే విధముగ నుండును గాని సంఘసౌలభ్యతకొరకు నిర్మింపబడు చట్టములు తమతమ వీలుననుసరించి ప్రతియొక దేశీయులును యేర్పరుచుకొందురు. మన హితాహితములను కష్టసుఖములను యితరులకంటె మనమే యెక్కువ తెలిసి

కొనగలము. ఇందువల్ల మనదేశ చట్టములు మనచే చేయ బడినవై మాత్రమే నుండవలెను. ఎంత కఠినమగు నియమ మైనను తనకొరకై ప్రతియొక వ్యక్తియు యిష్టము మీాద నేర్పరచుకొనగలడు. అది స్వతంత్రతను నిర్మింపబడినదగుటచే నెవరికిని దుఃఖయుతముగా తోపదు. దానియందు మానవ స్వాతంత్ర్యము కలదు. అందుచే నిరంతర మాత్మోన్నతి యగుచుండును. కాని మనకై నితరులెంత స్వల్పశాసనముల గావించినను నవి శృంఖలములవలె గోచరించును. దాని యందు పారతంత్ర్య మనుభవింపవలసి యుండుటచే నాత్మో న్నతి యరికట్టబడుచున్నది. దేశవిషయముకూడ నిట్లేయుం డును. దేశీయులే తమ దేశమునకై కఠినశాసనముల గావిం చుకొన్న నష్టమేమియు లేదు. కాని యేదేశమునకైనను పర దేశీయులు శాసననిర్మాణ మొనర్చునెడల నా దేశవాసుల కమితదుఃఖమును, పరతంత్రతయు నందు గలదు. వారి యాత్మోన్నతి కాజాలదు. మనదేశము ప్రస్తుతమీాస్థితియందే వున్నది. ఇచటి శాసననిర్మాణాధికారము పరదేశీయుల హస్తగతమై యున్నది. కేవల మాంగ్లేయాధికారులే హిందూ దేశ చట్టముల గావించుటలేదు. శాసననిర్మాణమొనర్ప హిందూదేశమునందలి ప్రతియొక ప్రాంతమునను ప్రత్యేక ప్రాంతీయసభ యొకటి కలదు. అందే చట్టనిర్మాణము జరు గును. ఈ సభనే "లెజిస్లేటివ్ కౌన్సిల్" అందురు. కాని ప్రాంతీయశాసనములన్నిటిని గావింప ప్రాంతీయ ప్రభుత్వ మున కధికార మీాయబడలేదు. భారత

ప్రభుత్వ మెన్నని శాసనము లొనర్పు చున్నది. ఈ శాసన ములచేయు సభను "కేంద్ర వ్యవస్థాపక సభ"యందురు. దీని యందు ప్రజా ప్రతినిధులుకూడ నుందురు. ప్రథమమున నీ ప్రతినిధులసంఖ్య స్వల్పమైయుండినను 1909వ సంవత్సరమున జరిగిన సంస్కరణములవలన వీరిసంఖ్య వృద్ధిజెందెను. 1919వ సంవత్సరపు సంస్కరణమున నీసంఖ్య మరియు నినుమడించెను. కాని చట్టము లన్నిటిని సిద్ధాంతీకరించి స్థిరపరచు నధికార మీ సభవారి హస్తగతమై లేదు. ప్రజా ప్రతినిధుల నావల నుంచి యాంగ్లేయాధికారులు తమ మనసొచ్చిన విషయమును నెగ్గింపగలట్లు యీసభ యేర్పరుపబడినది. ఇందువలననే వ్యవ స్థాపక సభ వుండియు లేనిదానియందే జమవచ్చుచున్నది. భారత ప్రభుత్వము ప్రజాభిప్రాయము ననుసరించియే చట్ట నిర్మాణ మొనర్చుచున్నదని ప్రపంచసముఖమున నుడువబడ వచ్చును. కాని దానియందు ప్రజాభాగము నామమాత్రము నకే కలదు. సిద్ధాంతీకరణమున ప్రజాభాగము బొత్తిగాసున్న యనుట యసత్యముకాదు. నామమాత్రపు ప్రజాభాగము కూడ లేనియెడల ప్రభుత్వముచాటుగ చట్టనిర్మాణ మొనర్చి నట్లగును. అందుచే కొందరు భారతీయులనుసైతము దొరతన మువారందు చేర్చుకొనిరి. కాని యిది యాశగొల్పి పిండు విధముగా నున్నది.

న్యాయమున కెక్కుడుపయుక్తమగు రెండవ సిద్ధాంత మేమన న్యాయ మొనర్పుటలో న్యాయకర్త కొంచెపు ధన

మునుపైతము గ్రహింపరాదు. ధరలేక నుచిత న్యాయము దొరుకగల యేర్పాట్లు ప్రభుత్వముచే గావింపబడ వలెను. తరచు న్యాయమునకై ప్రభుత్వదస కరుగు మనుష్యుడు బలహీనుడై యుండును. బలవంతున కన్యాయ సహానావకాశము చాల తక్కువ దొరకును. ఎప్పుడైన నా యవకాశ మేర్పడిననుకూడ నతడు బుద్ధిమంతుడగుచో క్షమావృత్తి నవలంబించి అన్యాయము సహించును. కాని న్యాయము ప్రియ మగుచో ధనహీనులును బలరహితులును న్యాయముబడయ జాలరు. కాన న్యాయము మమ్మబడగూడదు. క్రియమునకుగాక న్యాయ ముచితముగనే దొరకవలెను.

కాని మన దేశమున న్యాయమునుపొందగలుగుట చాల కష్టసాధ్యమగు పనిగానున్నది. కోర్టునకరిగి గెలిచినను, వోడినను, పర్యవసానమున రెండును అపజయ సదృశ ములుగా చెప్పబడు చున్నవి. ఏ వ్యక్తియైనను మరొకనిపై లావా దేవీల సంబంధమగు దావా వేయవలెనన్న నది యెన్నిరూపాయీల దావాయైన నంత మొత్తము పైనను యితరమగు నే వ్యాజ్యమునైనను ధనరూపమున దావామొత్త మెంతగా నెంచబడునో దానిమీదను 100 కి 7½ రూపాయలు కోర్టుఫీజు నొసగవలసి వచ్చుచున్నది. తిరిగి సాక్షుల భత్యఖర్చులు, ప్రయాణఖర్చులు, ప్లీడరుఫీజు మున్నగు నితరఖర్చులెన్నో యింకను వేరె గలవు. ఇందుచే పేదవారు కచ్చేరీ కరుగజాలని స్థితి యేర్పడుచున్నది. కోర్టువిషయములు ప్లీడరుసహాయము లేకుండ యేమాత్రము ను

తెలియనంతటి గూఢముగు. ఈ చాతుర్యత కచ్చేరీల నిర్మా
ణమునందే గలదు. న్యాయమొనర్చుటయందు యుక్తాయుక్త
తలకంటె శాసనస్వరూపమున కెక్కువ ప్రాధాన్యత యీయ
బడి తెలివిగల వకీలుపక్షము నగ్గెలి సంభావనయధికముగుం
డును. ఇందుచే జయాపజయములు న్యాయాన్యాయముల పై
గాక ప్లీడరు తెలివితేటలపైనను శక్తియుక్తులపైనను నాధార
పడియుండును. క్రిమినలుదావాలలో కోర్టుఫీజు మున్నగున
వేమియు నీయనక్కరలేదు. ఫిర్యాదిపక్షపు పని ప్రభుత్వము
తరపుననే చేయబడుచున్నది. కాని దానియందు రక్షణ
న్యాయవాది తెలివితేటలపైననే ఆధారపడి యుండుటచే
అభియుక్తులనుండి అతడు తనివితీర ధనము గైకొనును. ఇన్ని
యుండగా నాంగ్లప్రభుత్వ న్యాయవిభాగ వ్యవస్థవంటిది
మున్నెన్నడును లేనేలేదని మనకు చరిత్రి గరపబడుచున్నది.
వర్తమానమున న్యాయవిభాగములందున్న ఆడంబరము,
చిక్కు, ఖర్చులును, యివన్నియు సువ్యవస్థితమైనవిగా ప్రక
టింప సలుపు ప్రదర్శకతయు ప్రాచీనకాలమందెన్నడును లేకుం
డుటయేగాక ప్రజలకు చాల సౌకర్యత అపుడుండెను. ప్రస్థు
తమనభిజ్ఞములగు కోర్టునియమముల హేతువుచే పని యెం
తేని మందగించుచున్నది. పదిరూపాయల నెవరివల్లనైన
పొందవలసియుండిన వసూలునకై కోర్టున దావా దాఖలు
చేయుచో దాని తీర్పగుసరికి కనీస మారుమాసములగును.
తీర్పొందినపిమ్మటకూడ నది కోర్టువారి సహాయమున వసూ
లొనర్చుకొనగలుగునప్పటికి పైన మూడుమాసము లెగిరిపో

శ్రీ వేమన గ్రంథాలయము
తేలప్రోలు

వును. ఈ యెనిమిది తొమ్మిది నెలలలో నైదారుగోజులైనను సుమారు వుదయము 11 గంటలు మొదలు సాయంత్రము 5 గంటల వరకును పనిపాటల పరిత్యజించి సమయము వ్యర్థముగా పోగొట్టుకొనవలసి యుండును. ఈ విధముగ పదిరూపాయిల దావా కరిగిన యిరువది ముప్పదిరూపాయిల దెబ్బ నాదుకొనవలసి వచ్చును. ఇది కొద్దిపాటి వ్యాజ్యముల కుదాహరణము. పెద్ద దావాలగుచో పదిహేను, యిరువదిసంవత్సరములవరకుకూడ తెంపులేకుండును. అందుచే న్యాయమునకై దొరుకవలసిన విశ్రాంతి యటుండ దానికి బదులుగా కేవలము బెడిదముల భరింపవలసి వచ్చుచున్నది.

ఈ కోర్టులయొక్క రెండవదోష మేదన న్యాయకర్త తన యెదుట నేచట్టపు లాసెక్ష నారోపింపబడునో దానిపై మాత్రమే నిర్ణయమొసగ గలడు. ప్రతి దావాయును శాసన సంబంధ ప్రమాణములచే నతడు నిరూపణచేసి దృఢపరుపవలసి యుండును. నే నొకనియొద్ద నప్పుదీసుకొనుట కరుగునపుడు నతడేసాక్షిని యచటికి కొనివచ్చి యుంచడు. కాని నేనాతని యప్పు తీర్పకపోయిన నతడు కచ్చేరీలో ఫిర్యాదు చేయదలచి వెళ్ళుచో రుణమొసగునపుడుగల యొకరిద్దరు సాక్షుల నతడు కచ్చేరీయం దుపస్థిత మొనర్పవలెను. పైక మెచటినుంచి తెచ్చి యిచ్చె ననియు, యిచ్చిన మొత్తము నోట్లా, భరణములా, నగదా యనియు, ఆ సమయమున నేమి సంభాషణజరిగెను? ఎందుకొరకప్పుతీసుకొనబడెను? అనియు నీవిధమగు నొడుదుడుకుల నొదవించు పది పన్నెండు ప్రశ్నల ప్రతిపక్షపు

పీడరవుగును. కాన పర్యవసానమున నొక్కొకపుడు నిజమగు దావాను శాసనానుగుణ్యముగ నిరూపణ జేయుకొనుటకు తప్పుడు సాక్ష్యముల నల్లవలసి వచ్చుచున్నది. ఎన్నోమారులు నిజమగు దావా నిరూపణ జేయుసాక్షి తన వ్యాజ్య కారణము సత్యబద్ధమని నిరూపణయగు కొరకు అసత్యము సైతము పలుకవలసి వచ్చుచున్నది. సాక్ష్యము నిజమైయత డెరిగియున్నంతవరకే చెప్పుచున్నను యేదైన విషయ మాతడు మరచియుండి తనకు జ్ఞప్తిలేనట్లుగాని, కోర్టునకు శంకయొదవునట్లుగాని చెప్పుచు ప్రమాణశృంఖలా బద్ధులై యెవరేని సరిగా మెలగ నశక్తులగు నెడల ప్లీడరు కల్పనాశక్తిచే దానిని పూర్తి యొనర్చును. ఈ విధముగ కోర్టుకరీతి నసత్యములాడ నేర్పెడి పాఠశాల యగుచున్నది. నిజమగు దావాయందు సైతమబద్ధములేక పనిజరుగనపు డసత్యవిషయమై జెప్పవలసిన దేమున్నది? కచేరీల వాతావరణము కుతంత్రములతోను, పేచీలతోను, అసత్యములతోను నిండియుండును.

బ్రిటిషు న్యాయమున కాంగ్లేయులు మిక్కిలి గర్వించుచున్నారు. కాని హిందూదేశ స్థితినరసి వారుదానికై సిగ్గిలవలసి యుందురు. భారతీయుల యొండొరులమధ్యను పక్షరహితమై చట్టప్రయోగ మొనర్చుచున్నను, హైందవులకును, ఆంగ్లేయులకును మధ్య న్యాయముజేయవలసిన యెడ నరుదెంచినపుడు బ్రిటిషు న్యాయమునకు నిదురేతెంచుచున్నది. ఎన్నో యపరాధములు రాజ్య విరుద్ధములుగా నెంచబడు

చున్నవి. వాని సంబంధమునకూడ నీ న్యాయము ముందుంచుకొనియే పని జరుపబడుచున్నది. ప్రతిరాజ్యమునను రాజ్యమునకువిరుద్ధముగా ప్రజలలో నసంతోషము వ్యాప్తిజేయుట ప్రజాదృష్టినికూడ అపరాధముగనే యెంచబడుచున్నది. కాని యెప్పుడు? ఆ రాజ్యము ప్రజలదైనప్పుడును, ప్రజాహితము కొరకగునప్పుడునుమాత్రము. కాని రాజ్యము ప్రజల లాభమునకుగాక పాలకుల లాభమునకగునప్పుడు ప్రజలను దాని యదార్థస్థితితో మేల్కొల్పుకార్యము ప్రజానాయకులొనర్పవలసి యుందురు. ఇటుల చేయుటలో రాజ్యమునందున్న దోషముల చూపించవలసియే యుండును. రాజ్యమునందు ప్రజలకు ప్రీతి గౌరవములు తొలగుటకు నాయకులు దండన స్వీకరించవలసి యుందురు. రాజ్యమును ప్రజాహితమును వేర్వేరగునపుడు రాజ్యమునకు విరుద్ధమగు పని అపరాధముగ నెన్నబడుచున్నను ప్రజలలో ప్రత్యేకగణ్యతగల మనుష్యుడు చేయవలసియేయుండును. ఈ విధమగు మనుష్యులు చెప్పునది రాజ్యము వినసంసిద్ధముకానియెడల పాలకులు తాము న్యాయముపైగాక దౌర్జన్యముపైననే రాజ్యమొనర్ప గోరుచున్నట్లొప్పుకొనవలసి యుందురు.

లోకమాన్యతిలకు, మహాత్మా గాంధిగార్లను రాజద్రోహులుగ నెంచిన ప్రభుత్వకచ్చేరీలు, చట్టములు న్యాయయుతములని చెప్పఁబడునెట్లు?

మహాత్మా గాంధిగారు స్వలిఖిత వర్ణనమున రాజ్యము యొక్క యే చిత్రమును కచ్చేరీల సమ్ముఖమున నుంచిరో నది ప్రాముఖ్యతగలదై యుంటచే నిచట దాని నుదహరించుటుచితముగ పొడగట్టుచున్నది. ఈ దేశమున శాసనములుకూడ భారతవర్షమును పీల్చి పిప్పిజేయుచున్న పరదేశీయుల సేవజేయుకొరకే పనికివచ్చుచున్నవని వారు కచ్చేరీయందనిరి. "పంజాబు మార్షల్లా వ్యవహారములయొక్క నా తటస్థ పరీక్షాఫలితమువలన నూటికి తొంబదియైదు శిక్షలు కేవల మాజ్ఞాపనలే యైనట్లు నాకు పొడగట్టెను. భారతవర్షమున రాజనైతిక వ్యవహారములలో శిక్షితులైనవారు నూటికి తొంబదిమంది బొత్తిగా నిర్దోషులగుట నా స్వానుభవము. కేవల స్వదేశప్రేమయే వారి అపరాధము. హిందూదేశపు కచ్చేరీలయందు యూరపియనులకు ప్రతికక్షిని న్యాయమునుగోరు భారతీయులకు న్యాయము దొరకుచుండనే లేదు." ఈవ్రాతలో నతిశయోక్తిగాని కల్పనగాని యొకించుకైన లేదు. ఈవిధమగు వ్యాజ్యములలో నే యే భారతీయులకు పనిపడెనో వానిలో ప్రతి యొకదానియొక్కయు ననుభవ మీరీతిగనే యున్నదనికూడ వారనిరి.

సహాయనిరాకరణ సమరమున కచ్చేరీల బహిష్కరింపవలసిన యావశ్యకతను పైన నిరూపించియే యుంటిమి. కాని అటుగాకున్నను యీ కచ్చేరీలు పరిత్యాగ యోగ్యములే నై యున్నవి. న్యాయమునుపొంద కచ్చేరీల కరుగుచుంటిమిగాని దానికొరకెన్నియో నీతి, సదాచారసంబంధములగు నియమ

ముల నుల్లంఘింపవలసి వచ్చుచున్నది. కచ్చేరీలస్థితి యీ విధముగనే యున్నది.

ఇపుడు కచ్చేరీల బహిష్కరింపుచో వానికి ప్రతిగా న్యాయవిచారణాలయములు మనకేవిగలవను ప్రశ్న యేర్పడును.

ఎవరైన మనల గొట్టినగాని, మన వస్తువుల నపహరించినగాని లేక మనసొమ్ము నెగవేసినగాని కచ్చేరీల కరుగుట మినహా మరొకవుపాయ మేమికలదు? సాధువృత్తిచే క్షమ కలిగి సహించి యూరకుండుటయే వుపాయము. ఎవరైన మనకు హానియొదవించినపక్షమున క్షమచే దానిని సహించి వూరకుండు నుపాయ ముత్తమమైనదే గాని చాలమంది జనులు క్షమకలిగియుండజాలరు. కాన వారిపట్ల సహనోపాయ ముపకరింపజాలదు. ఇందుచేతనే సంఘనిర్మాణావశ్యకత కలుగుచున్నది. ఈ కారణమున సర్వసాధారణ వ్యక్తులకొరకు న్యాయస్థానమేదేని యుండవలెను. అందుచే మనము తిరిగి పంచాయతుల నెలకొల్పి మున్నొనర్చుచువచ్చిన రీతినే కార్య కలాపమును జరుప నారంభించునెడల కచ్చేరీల యావశ్యకత మనకు చాలతక్కువగును. "గ్రామపంచాయతి" అను ప్రకరణమున పూర్వము గ్రామములలో నేవైన కొట్లాటలు జరిగిన గ్రామమండలి యైదుగురు పెద్ద లాతగాదాల పరిష్కరింపుచుండిరని చెప్పియున్నాము. ఇదిగాక ప్రత్యేకవృత్తి ననుసరించికూడ వారివారికి వేర్వేరు కులపంచాయతు లుండెను.

ఇప్పటికికూడ నీవిధమగు కులపంచాయతులు కొన్ని నిలచియే యున్నవి. ఏమనుష్యుడైన తనవృత్తికమర్యాద నొదవించుచు దగాచేసినను లేక సరుకునిచ్చి పుచ్చుకొనుటలలో చేసికొన్న వొడంబడిక నతిక్రమించినను పంచాయతీ పెద్దలందరును కూడి వానిని దండింతురు. ప్రస్తుత మీ పంచాయతుల ప్రభావ మీనడించినది. కాని వానిని తిరిగి స్థాపించినయెడల కచ్చేరీల కరుగవలసిన యదనే తెంచనేరదు. గ్రామములలో పంచాయతులును, పట్టణములలో మహాజనసంస్థలును జగడముల పరిష్కరించునెడల దొంగలు, దోపిడీండ్రు, హంతకులు మున్నగు నితరదుష్టులను శిక్షించు పనిమాత్రమే ప్రభుత్వముపై నుండును. గ్రామపంచాయతులుకూడ నీవిధమగు నేరములపై నంకుశముంపగలవు. వానిపై తగు చర్యనుకూడ నవి తీసుకొనుచున్నవి.

పంచాయతులవల్లను, మహాజనులవల్లను న్యాయము నొందుచో కచ్చేరీలయందగుచున్న వ్యయము తప్పును. వ్యర్థమగుచున్న సమయమెంతేని కలిసివచ్చును. న్యాయాధీశుడు న్యాయవాది మొదలుకొని కోర్టు బంట్రౌతువరకు చేయు నవమానములను సహింపవలసిన సమయమే రాదు. తప్పుడు సాక్ష్య మల్లుటయందుగల వొడుదుడు కిందుండనేరదు. అందుచే ననేకవిధముల సౌమ్యత యేర్పడును. తనతో సరిసమాన స్థితిగల మనుష్యునిద్వారా తనకు న్యాయమొదవుచుండుటయే యిందన్నిటికన్న మిన్నయగు లాభము. కచ్చేరీల

యందు న్యాయకర్త వాది ప్రతివాదుల నెరుఁగడు. వారి స్థితిగతుల బొత్తిగా నాయన యెరుఁగడు. మన యాచార వ్యవహారములను, స్వభావమును తెలుసుకొనలేని విదేశీయ న్యాయకర్త లున్నతన్యాయస్థానము (హైకోర్టు) లందెక్కువ యుందురు. దీనికి వ్యతిరిక్తముగ పంచాయతీదారులుగాని, మహాజనులు (పెద్దమనుష్యులు) గాని యిరుపక్షములవారిని (వాది ప్రతివాదులను) సరిగ నెరిఁగియుండుటేగాక సాక్షి నికూడ సరిగ నెరిఁగియుందురు. ఏమనుష్యుడెంత తప్పుచేసి నదికూడ వారికి తెలిసియుండుటచే వాది ప్రతివాదులుగాని సాక్షిగాని వారల మోసగింపఁజాలరు. అసత్యపక్ష మనుష్యు నికి తన రహస్యము వెల్లడియైన సమాజమున తన కగౌరవ మొదవునను భయమిందుండును. ఒకసారి కచ్చేరితో సంబం ధముంచుకొన్నవానికి కోర్టుతీర్పుతో నెన్నడు, యేమాత్రపు సంతోషమును కలుగకుండుట ప్రజలకు ప్రత్యక్షానుభవమై యున్నది. వాడుకూడ తనకు కచ్చేరీయందు న్యాయము లభింపలేదని యొప్పుకొనును. ఆ కారణముచే నతనికి ప్రతి కక్షులతో వైర మినుమడించుచునే యుండును. కోర్టులందు కొట్లాడుకొనువా రాజన్మశత్రువులగుచున్నారు. ఇంతకన్న పంచాయతీ పరిష్కారమునగల యన్నిటికంటె నెక్కుడు ఘనత వారు కేవలము వైరభావ విచ్ఛేదన మొనర్చుటయే గాక నిరుపక్షములయందు మైత్రినొదవించి శత్రుభావమును మరపింపజేయుచున్నారు. ఈవిధముగ పిమ్మట వారెల్లపుడును మిత్రులైయుందురు.

ఇందువలన జాతీయమహాసభతరఫున ప్రతి గ్రామము నను గ్రామసభలు గ్రామ పంచాయతులు తెరువబడు సంచలనము జరుగుచున్నది. పెద్దపట్టణములలో కూడ పంచాయతుల స్థాపించు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇందువల్ల రెండు లాభములు కలుగును. దేశీయసోదరులవల్లనే న్యాయము లభించుటొకటి. ప్రభుత్వకచ్చేరీల జంఝాటమునుండి వెలువడుట రెండవది. జనులీపంచాయతుల నాదరించి యెంత తోడ్పాటొనర్తురో, వీని నెంత వుపయోగమునకు దెత్తురో నంతే విజయము వారికి లభించును. దీనివలననే శీఘ్రముగ మన స్వరాజ్యస్థాపన యగును.

భారతదేశ దుర్దశకు హేతువేమి?

మిస్టరు మాన్టుగోమరీమార్టి నను నాతడిట్లు చెప్పియు న్నాడు. "గత యిరువదిమైదు సంవత్సరములలో నన్ని వస్తువులమీద కొంచెమైన నెగుమతి పన్నియకయే దూదిసరు కులపైనను, యితరమగు సరుకులపైనను 2½% మాత్రము పన్నొసగి మనసరుకును బలవంతముగా భారతదేశపుమెడ నంటగట్టియుంటిమి. ఈ లోపల హిందూదేశమునుండి యిచ టికివచ్చు హిందూస్థానపు సరుకుల నిరోధించుటకై వాని మీద విపరీతమగు దిగుమతిపన్నును విధించియున్నాము.

"అందుచేత మనము హిందూదేశముతో నేయాటంక రహిత వ్యాపారాడంబర మొనర్చుచుంటిమో నది కేవలము మనదేశమునుండి యెగుమతియగు సరుకుకొరకు మాత్రమే గాని హిందూదేశమునుండి వచ్చు సరుకునిమిత్తము కాదు. సూరతు, ఢకా, మూర్షిదాబాదు మున్నగు ముఖ్య నేత కేంద్రస్థానముల నాశనచరిత్ర చెప్పజాలనంతటి దుఃఖదా యకము. ఇదంతయు నీతిపూర్ణ వ్యవహారముచే నైనదని నే నొప్పుకొనను. బలమెచటనో న్యాయమచట నన్నట్లున్నదీ వ్యవహారము."

మిస్టర్ బ్రైకల్ హార్స్టు—కాని ప్రస్తుత సమస్య యిది. ఈ దేశము (యింగ్లండు) యొక్కగాని హిందూదేశ ముయొక్కగాని రెంటిలో నేదేని యొకదేశపు నేతగాండ్రకు

హాని యొదవకుండజాలను. హిందూదేశపు నేతగాండ్రు నశింపనేనశించిరి. (వారు నశించుటకు మిగిలియున్నదిమాత్రమేమికలదు?) ఇపుడు మీరు మనదేశమును బలిదానమొనర్చి వారిని పునరుజ్జీవింపఁ జేయగోరుచున్నారా?

మిస్టర్ మార్టిన్—నేను వారిని జీవింపఁజేయగోరుటలేదు. కేవలము వారికొదవు హానినిమాత్రమే నిరోధింపగోరుచున్నాను. భారతీయులను పరదేశీయులతో స్వేచ్ఛగా పోటీవ్యాపారము చేయనిచ్చినయడల నీదేశపు నేతగాండ్రు రక్షణలేనివారగుదురనుట సహేతుకముకాదు. ఎందుచేతనన హిందూదేశమున యంత్రపుమగ్గములు లేవు. గ్లాసుగో, మేంచెస్టరు నేతగాండ్రకు తమ పెట్టుబడిని, శక్తిని ప్రయోగించుకొనుటకున్న వీళ్ళు సౌలభ్యములుకూడ వారికి లేవు.

మిస్టర్ బ్రికల్ హార్స్టు—మిమ్ముల నడుగబడిన ప్రశ్న యంత్రపుమగ్గములపై తయారు కానటువంటి వుత్పత్తి సరుకువిషయమై యున్నది. హిందూదేశపు టుత్పత్తి సరుకు నిటకు రానిచ్చి మనమీదేశమున వానిని తయారుచేయుట మానవలెనా? యనునదే ప్రశ్న.

మిస్టర్ మార్టిన్—హిందూదేశముపై నన్యాయమొనర్చిననే మనమీ నేతపరిశ్రమను నిలువబెట్టగలుగుదో మన నేతపరిశ్రమ యడుగంటిననుకూడ నింగ్లండు న్యాయమార్గ మవలంబించుటే యుత్తమము. ఇంగ్లండు తానుజయిం

చిన దేశప్రజలను తన స్వార్థముకొరకు, తనయందలి యొక చిన్న జనసమూహమునకై నాశనమొనర్చుటకు దానికేవిధ మగు నధికారమును లేదు.

మిస్టర్ బ్రైకల్ హార్స్టు—1833 వ సంవత్సరమున హిందూదేశ పరిపాలనాధికారమీ రాజ్యకర్తల వశమైనపుడే భారతవర్షపు నేతపరిశ్రమ యంతరించెను. అందుచే నిపుడు దానిని నాశనమొనర్చుట యను ప్రశ్నయేలేదు. కావలసిన దేదియోనైనది. హిందూదేశము వ్యవసాయముచేయు దేశ ముగాని వస్తూత్పత్తిచేయు దేశముకాదను ప్రమాణము మనకు కలదు. ప్రథమమున నది వస్తూత్పత్తి చేయుచుండెను. కాని యిపుడది వ్యవసాయమొనర్చు దేశమైనది. ఈదేశమున వస్తూత్పత్తి యంతమొందుచో నిచటి ప్రజలు తిరిగి వ్యవ సాయమొనర్ప ప్రారంభింతురని తలచుచున్నారా?

మిస్టర్ మార్టిన్— హిందూదేశము వ్యవసాయదేశ మని యొక క్షణకాలమైన నే నంగీకరింపను. హిందూదేశ మెంత వ్యవసాయముచేయు దేశమో నంతేవస్తువులను తయా రుచేయు దేశముకూడ నైయున్నది. హిందూదేశమును కేవ లము వ్యవసాయమొనర్చునదిగా చేయగోరు దేశము దాని ననాగరిక శ్రేణియందు పడవేయగోరుచున్నది. ఇంగ్లండు తాను కోరినంత ముడిసరుకు నుత్పత్తిచేసుకొనుటకు భారత వర్ష మింగ్లండుయొక్క పొలముకాదు. అది వస్తూత్పత్తిజేయు పారిశ్రామిక దేశముకూడ నైయున్నది. హిందూదేశమున

నానారీతుల నొకప్పుడు తయారగుచుండెడి వస్తువులు మిగుల ప్రసిద్ధినందినవి. న్యాయముగ చెప్పవలెనన్న యేదేశపుప్రజలును వస్తునిర్మాణమున హిందూదేశముతో పోటీచేయ సాహసింపజాలరు. దాని ఢక్కామల్లులను, కాశ్మీరశాలువలను గురించి నేనిప్పుడు ముచ్చటించుటలేదు. అవియటుండ నితర పరిశ్రమల గురించియే మాట్లాడుచున్నాను. దానితో సమమగు వస్తువులు ప్రపంచమున మరియే యితరభాగమునందును తయారుకాలేదు. ఇటువంటిదేశమును కేవలము వ్యవసాయదేశముగా నొనర్చుట మిగుల నన్యాయము.”

హిందూదేశపు వస్త్రపరిశ్రమ యించుమించుగా నశించినప్పుడు 1840 వ సంవత్సరమున యీస్టిండియా కంపెనీవారు హిందూదేశ సరుకులపై నింగ్లండునందు తీసుకొనబడుచున్న దిగుమతి సుంకము నాపివేయవలెనని కోరిరి. దానిపై నాలోచించుటకు నియతమైన సెలక్టుకమిటీలో నాంగ్లేయమిల్లు యజమానుల తరఫున బ్రైకల్ హార్ స్టను నొక యాంగ్లసజ్జనుడుండెను. ఈ కమిటీచేసిన పరీక్షయొక్క నివేదికనుండి పై యవతరణము తీసికొనబడినది. ఈ ప్రశ్నోత్తరములు జరిగి యెనుబది సంవత్సరములైనది. కాని యిప్పటికిని యిది క్రొత్తదిగనే తోచుచున్నది. ఇంగ్లండుయొక్క స్వార్థమయమగు నీతియే హిందూదేశపు నేతగాండ్రి నాశనమొనర్చెనను నపరాధముయొక్క నిజమగు స్వీకృతి యిందుకలదు. ఇంతియగాక యీ జరిగిన యపరాధ ముచితమైనదిగా (వాద వివాదముకూడ జరిగి) నిశ్చయముసైతం మిందీ ఱబడెను.

"హిందూదేశముతో పాపాచరణమొనర్చియే మనము బ్రతుకగలుగుదు" మను విస్పష్ట స్వీకరణామిందు చేయబడినది.

ఈ వాదవివాదమే పదిసంవత్సరములపిమ్మట నొక దఫా తిరిగి జరుపబడుచున్నది. 80 సంవత్సరములకిందట భరింపరాని దనిపించిన గాయమిపుడు మానియుండునని తలచుటచే నేడీ వాదవివాదము విశేష నిర్లజ్జతా పూర్వకముగ జరుపబడుచున్నట్లు గోచరించుచున్నది. గాంధిగారి విదేశవస్త్ర బహిష్కార కార్యక్రమముపై "టైమ్సు" అను పత్రిక యీ క్రిందరీతి నెన్నో వ్యాఖ్యల గావించుచున్నది. "గాంధిగారు తమ యాందోళనమును పరిశుద్ధత గలదిగను సక్రమమైనదిగను చెప్పుచున్నారు. కాని యది వారి మిత్రులను, అవిధముగనే యితరులను దండించుటకై జరుపబడుచున్నట్లు తోచుచున్నది. గాంధిగారి మిత్రులీ దేశవ్యాపారస్తుల విషయమున ప్రకటించిన విచార మసత్యమగుట మిక్కిలి యదార్థము." దేశమునకు ప్రత్యక్షముగా నేదేశమెగ్గొనరించినదో విచారణీయాంశమై యున్నది. ఇంగ్లండు యొక్క ప్రస్తుతవ్యాపారమను భవనము మనదేశీయులగు యెంతమంది పారిశ్రామికుల శిరములపై నిలువపెట్టబడినదో విచారించినదే యీ విషయనిర్ణయము కాజాలదు. ఈ రుధిర సిక్త వ్యాపారభవన నిర్మాణమెటులయ్యెనో కీర్తిశేషులగు రమేశచంద్రదత్తుగారి యమూల్యపుస్తకములందు హృదయ విదారకమగు వర్ణనగలదు. తన పునరుద్ధరణకొరకు పాటుబడు

చున్న భారతవర్షము నేడు వారల నీ వర్ణనలను చదువుట యత్యావశ్యకము. దీనిసంబంధమున నెంత పాపము జరిగినదో, మన మం దెరిగియు యెరుగకయు నెంతవరకు పాల్గొనియుంటిమో మున్ముందు తెలిసికొనిననే యీ పాపపు ప్రాయశ్చిత్తమును నిర్ణయించుకొనగలుగుదుము.

ఇంగ్లండొనర్చిన అన్యాయచరిత్రను చెప్పుటకుముందు తన హితముకొర కాదేశమెంత పనిచేయుచుండెడిదో విచారింతము. ఈస్టు యిండియా కంపెనీనుంచి హిందూదేశపు రాజకీయములను తన స్వాధీనమొనర్చుకొనుటకు ముందు యింగ్లండు తనవద్దకు విదేశసరుకులు రాకుండుటకై యెన్ని యడ్డుపెట్టియుండెనో "లేకీ" యను చరిత్రకారుని యీ క్రింది మాటలవలన తెల్లమగును.

"16 వ శతాబ్దాంతమున చౌకైన సుందరమగు క్యాలికోలు- సన్నని వస్త్రములు, అద్దకపుబట్టలు హిందూదేశమునుంచి యింగ్లండునకు వచ్చుచుండెడివి. అవి ప్రజల హృదయాకర్షకములగుచు వున్ని, పట్టు, వస్త్రములు తయారు చేయువారినికూడ విభ్రాంతపరచుచుండెను. అందుచే వారు వెరగందుటేగాక వ్యాకులచిత్తులైరి. ఈ కారణమున పార్లమెంటువారు, 1700, 1721 వ సంవత్సరములలో కొన్ని వస్తువులుతప్ప నద్దించినటువంటివియును, రంగువేయబడినవియు నగు సన్నని క్యాలికోలును, రంగునూలు సరుకులును ధరించుటకుపయోగపడునవియు వడ్రంగములో పనికివచ్చు

నటువంటియు వస్తువుల నింగ్లండులో నుపయోగించుటను గట్టిగా నిరోధించు చట్టమొకదాని నొనర్చిరి.

హిందూదేశపు క్యాలికో చే తయారుచేయబడిన యేదైన వస్త్రము నేస్త్రీయైన ధరించినయెడల నది యింగ్లండునం దపరాధముగ నెంచబడుచుండెను. 1766 వ సంవత్సరమున నొకస్త్రీ ఫ్రెంచి కేమ్బ్రియను నొకరకపు రుమాలు నుపయోగించినందువల్ల గిల్డుహాలులో నామెకు 200 పౌనులు (రు 3000 లు) జరిమానా విధింపబడెను.

ఇది కంపెనీకి రాజకీయాధికారము చేకూరుటకు పూర్వపుచరిత్రియై యున్నది. దీని నెవరును కాదనజాలరు. ఇంగ్లండు విదేశవస్త్ర బహిష్కారమొనర్చి స్వదేశీధర్మమును పాలించినది. ఈ స్వదేశీధర్మమును పాలింపుడనియే నేడు గాంధిగారుపదేశించుచున్నారు. కాని ధర్మమును విడచి స్వార్థముకొరకై హిందూదేశపు వస్త్రపరిశ్రిమల ముంచి వేయుటయందు యింగ్లండుచేసిన ఘోరాపరాధమును వర్ణించుటకొక కారణముకలదు. స్వదేశీధర్మము నవలంబించి యింగ్లండు యెవరిని దండనచేసి యుండలేదుకాని తనకు రాజకీయాధికారము లభించినప్పటినుండియు నది దండించుటలో ధర్మోల్లంఘనము చేయ మొదలిడినది.

ఈ పాపాచారములు ప్రారంభమై యిప్పటికి సుమారు 285 సంవత్సరములైనది. ప్రిథమమున హిందూదేశపు పని

వాంఛ్రిచే బలపూర్వకముగా పని చేయింపబడుచుండెను. వారికి యీస్టు యుండియూ కంపెనీవారి కార్ఖానాలలోను, కొట్లలోను పనిచేయవలసి యుండెడిది. తరువాత కంపెనీవారి కమీషనర్లు గ్రామనివాసులగు పారిశ్రామికులమీదను, నేత గాండ్రమీదను నాగ్రహమును చూపసాగిరి. పైన చెప్పబడి నట్లు యింగ్లండునకుపోవు మన సరకులపై పన్నువిధించునాచా రమేర్పడెను. ఇంగ్లండునుండి వచ్చు సరకులచే హిందూదేశ మంతయు నింపబడెను. అంతే! దీనితో భారతీయులవృత్తులు సంపూర్ణ నాశనమునొందెనని చెప్పవచ్చును. కీర్తిశేషులగు రమేశచంద్రదత్తుగారు తమ యున్నతపద లభ్యమగు అపూర్వ స్వకీయానుభవమువల్లను, ప్రభుత్వ కచేరీల ననుసరించియు ఆంగ్లేయులచే నొసగబడిన వుదాహరణముల యాధారమునను యీ దుఃఖపూర్ణమగు చరిత్రను తమ పుస్తకమునందెంతో యుత్తేజన కరమగు భాషయందు లిఖించిరి.

కంపెనీ గుమాస్తాల పనులసంబంధమున నొకటిరెండు వుదాహరణములిచట నీయబడుచున్నవి. సార్జెంటువర్లింగా 1762 సంవత్సరం మే 26 వ తారీఖున తన లేఖయందీవిధ ముగ వ్రాసెను.

“ఏ మహాశయుడైనను తనకొరకై కొంత సరకును తీసికొనదలచినను తా నమ్మదలచినను తన గుమాస్తాలను పంపును. అతడాసమయముననే సరకు నంటగట్టుటకుగాని పుచ్చుకొనుటకుగాని యెవరినైన బాధ్యులనొనర్చ తనకధి

కారము దొరకినదని తలచును. తన ప్రారబ్ధము నెరుకపరచి సరకు తీసికొనుటకుగాని యిచ్చుటకుగాని యే వ్యక్తియైన యిష్టపడనిచో వానికి కొరడాదెబ్బలుగాని ఖైదుగాని భరింపవలసి వచ్చెడిది. సరకు తీసికొనుట కంగీకరింతు నన్నపిమ్మట కూడ సులభముగా నతడు విడుదల పొందజాలడు. ఎందుచేత నన గుమాస్తా తన వ్యాపారమునకు వలయునన్ని వస్తువుల నెవరిని కొననీయడు. అమ్మనీయడు. ఇట్లు చేయుటవల్ల మాత్రమే నతడు సఫలత్వమందగలడు. ఇతరవ్యాపారులే వస్తువున కెంతవిలువనిత్తురో ఆవస్తువున కతడెంతో తక్కువఖరీదు నిచ్చును. అప్పుడప్పుడసలేయివ్వడు. నేను మధ్యజోక్యము గలిగించుకొన్నయెడల ఫిరియాదగుచుండును. ఈవిధమగు దురంతములవలన "బాకరుగంజి" వంటి పెద్దజిల్లాసైతము నాశనమగుచున్నది. ప్రతిదినమును స్త్రీపురుషులు గుంపులు గుంపులుగ పట్టణములను విడచి సురక్షితస్థానముల వెదకుచున్నారు. వ్యాపారముచే పొంగి పొరలుచుండు బజారుల యం దిపుడేమాత్రమును నలజడి కన్పించుటలేదు. గుమాస్తాల సైనికులు ప్రజలపై దురంతములు గావించుచున్నారు. జమీందారొకవేళ మధ్య జోక్యము కలిగించుకున్నయెడల నీవిధమగు దుర్దశనే యాతడుసైతమనుభవింపవలసిన వాడగుచున్నాడు. ప్రథమమున బాహాటమున కోర్టులలో న్యాయమొనర్పబడుచుండెను. కాని యిపుడు గుమాస్తా న్యాయాధికారియును నతనియిల్లు కచేరీయు నైయున్నది. జమీందారునకు స్వయముగ తానుకూడ నమర్యాద పొంద

వలసి వచ్చుచున్నది. ఇంతియగాక సిపాయిలతో పోట్లాడుట యొక్కయు, దొంగతనముయొక్కయు నపరాధములు జమీందారుపై మోపబడి జరిమానా వసూలు చేయబడు చున్నది."

వంగదేశ (బెంగాలు) వ్యాపారమంతయు నన్ని జిల్లాలలోను కంపెనీనౌకర్లీవిధముగనే ధ్వంసముచేసిరి. ఉత్పత్తియైన సరకును హస్తగత మొనర్చుకొనుటయందుకూడ నీదురంతములు జరుపబడుచుండెను. విలియమ్ బోల్టస్ అనునొక ఆంగ్లవర్తకుడు 1772 వ సంవత్సరమున ప్రకటించిన గ్రంథమునం దీవిధముగ నప్పటి విచిత్రముల వర్ణించియున్నాడు.

"దేశమందు జరుగుచున్న వ్యాపారము, అందునుముఖ్యముగా వస్తువులను యూరపుదేశ కొనుబడికై చేయు వ్యాపారమతి ఘోరాత్యాచార పూర్ణమని చెప్పుటయం దేవిధముగు నన్సృతమును లేదు. దేశములోని ప్రతియొక నేతగాడును, పారిశ్రామికుడును, దాని దుష్టఫలితముల ననుభవించుచున్నాడు. ఉత్పత్తి సరకంతయు హస్తగత మొనర్చుకొనబడుచున్నది. ఆంగ్లేయులు, వారి కమీషనర్లు, భారతీయ గుమాస్తాలును తమ యభిప్రాయానుసారముగ ఫలాని పారిశ్రామికుడు ఫలానిసరుకెంత యుత్పత్తిచేయవలెనో నిశ్చయింతురు. గుమాస్తా పట్టణమునందొక గుడారమువై చికొని యది తన కచేరీయని చెప్పును. అచట నాతడు తన సైనికుల నంపి

నేతగాండ్రను, చిల్లరదుకాణదారులను, కమీషనర్లను పిలిపించును. అతడు నేతగానికి కొంతసొమ్ము బజానాయిచ్చి నీవింతకాలములో నింతసరకును తయారుచేయవలయునని చెప్పి యతనిని స్వీకరింపజేయును. సరకు తయారగునప్పటికి యజమానిపంపెడు ధనముకూడ చేరునని చెప్పును. పాప మానేతగాడతని పల్కుల కస్వీకారమును తెల్పినను స్వీకారమును వెలిబుచ్చినను వినువారెవరున్నారు? నేతగాడొకవేళ బజానా సొమ్ము గ్రైకొనుట కిష్టపడనిచో బలాత్కారముగా నా సొమ్మా తనికొంగున కట్టబడును.................. ఎంతో మంది నేతగాండ్ర పేర్లు కంపెనీవారి గుమాస్తాల రిజిష్టరులందుండును. కాన వారు మరల నింకొకనిపని చేయజాలరు. నేతగాండ్రు బానిసలవలె నొక గుమాస్తావద్దనుండి మరొకని వద్దకు మార్పబడుచుందురు. పాపము! వారొక గుమాస్తా పెట్టు కష్టముల సహించినపిమ్మట వేరొకని దుండగముల భరింపవలసి వచ్చుచున్నది. ఈ విభాగమునగల ప్రిచ్ఛన్నతా కల్పనముగూడ మనము చేసికొనజాలము. పరీక్ష చేయునతడును, గుమాస్తాయును, కలసి సరకుల వెల నిర్ణయింతురు. ఆ సరుకునే బహిరంగముగా బజారులో నమ్మిన వచ్చు ధనములో నూటికి 15 మొదలు 40 వరకు వారిచే విరుగకోసికొనబడుచున్నది. కంపెనీ కమీషనుదారులు నేతగాండ్రచే వ్రాయించుకున్న షరతుప్రకారము వారు సరకు నీయలేకపోయినయెడల తక్కువైన సరకుకొరకు నేతగాండ్ర ఆస్తి వేలమువేయబడి సరకుఖరీదు రాబట్టుకొనబడుచున్నది. ముడి

పట్టు వడకువారలపై నెన్నో దురంతము లొనర్పబడుటచే వారలీబాధనుండి తప్పించుకొనుటకై తమ బొటనవ్రేళ్ళను తెగకొట్టుకొనిరి." కీర్తిశేషులగు దత్తుగారు రచించినచొప్పున యీ దురంతముల ప్రభావము గ్రామగ్రామమునను వీధివీధికిని యింటింటికిని వ్యాపించియుండెను. వారి వృత్తులకును జీవితమునకును యీ విధముగ నెప్పుడును దెబ్బతగిలి యుండలేదు. తుదకు దీని పరిణామము వృత్తులు నశించుటయు భారతదేశపు భాగ్యదశ తొలగుటయు నైనది.

ఇంతమాత్రమే యథేష్టమని తలపబడనందున విదేశములో తయారైన సరకులకు ఆంగ్లేయు లేవిధమగు పన్నును యివ్వకపోగా దేశీయసరకులపై పన్నువిధించిరి. ఇందువల్ల యొదవిన బాధచే నప్పటి బంగాళానవాబగు మీర్ ఖాసిమ్ నకు చాల యిబ్బందికలిగి యతడీవిధమగు నన్నిపన్నులను రద్దు చేసెను. దీనికి ప్రతికక్షతను కలకత్తాకౌన్సిలు తీవ్రమగు యాందోళనమొనర్చి ఆంగ్లేయులపట్ల నిది స్వామిద్రోహమని వచించెను. ఇది సరిగా మనము స్వదేశీ వ్రతమును యింగ్లండు నిబ్బందిపెట్టవలయునను వుద్దేశ్యముతో పూనుచున్నామని "టైమ్సు" పత్రిక వ్రాసిన వ్రాతలవలె నున్నది. అప్పటిపరిస్థితుల మనకు తెలుపగల చరిత్రనువ్రాసిన "జేమ్సుమిల్" యిట్లు వ్రాయుచున్నాడు.

"కంపెనీనౌకరుల వర్తమాన వ్యవహారము లజ్జను సైతము మరపించు స్వార్థతాశక్తియొక్క తీవ్రరూపముగా

నున్నది.” కీర్తిశేషులగు దత్తుగారిట్లు వ్రాయుచున్నారు. “కంపెనీనౌకరులు కేవలము స్వల్పవ్యాపారమునే హస్తగత మొనర్చుకొన గోరుటలేదు. ప్రతియొక వ్యాపారమునందును దేశీయవ్యాపారులకును, తమకును సర్వసాధారణ హక్కులం దుగూడ నెంతో నంతరముండవలయునని కోరుచుండిరి. వంగీయులు తమ సహజమానవ స్వత్వములనుగూడ కోల్పోవవలయునని కంపెనీ యుద్యోగస్తుల కోర్కె. ఒక సుభిక్షమగు దేశపు వ్యాపారము నంతటిని హస్తగతము చేసికొనుటకై యస్త్రబలముపై నింతపెద్ద యధికారమును ప్రకటించు ప్రమాణములు చరిత్రలో నెచటనో యుండును.

చివరకు కొట్లాట జరిగెను. బలమున్నవానిది రాజ్యమనున ట్లాంగేయులు విజితులైరి. అన్యాయము వ్యాప్తియగుచునే యుండెను. కంపెనీడైరెక్టర్లు నీతిపథము త్యజించి యవినీతిమార్గము ననుసరించిరి. ఆంగ్లేయనేతగాండ్ర యీర్ష్య నుపెంపొందించుటయే వారి కర్తవ్యమయ్యెను. కంపెనీ తన రాజకీయాధికారమును దుర్వినియోగపరచి వంగ (బెంగాలు) దేశపు పరిశ్రమల నాశనమొనర్చెను. ముఖ్యముగా నింగ్లండుదేశీయులగు నేతగాండ్రకు దోహదమొనగ యత్నించెను. కంపెనీ 1768 వ సంవత్సరమున నన్నిప్రాంతాధికారులకును “వంగదేశమునందు ముడిపట్టు వృత్తి పెంపొందింపజేయవలయుననియు, పట్టుసరకులను తయారుజేయుట నాపివేయింపవలెననియు నొకలేఖ వ్రాసి తనకోరికను స్పష్టముగా

ప్రకటించెను. ఈ లేఖనుగూర్చి యోజనచేయుటకు నియుక్తముచేయబడిన సెలెక్టుకమెటీ యిట్లు వ్రాయుచున్నది.

"ఈ లేఖయందు బలముపయోగింపను, వుత్తేజితమొనర్పను విస్పష్టమైనట్టి బలయుతమగు నాజ్ఞాపనగలదు. ఇందువల్ల వంగదేశ పరిశ్రమలు నశింపకు డజాలవు. తుదకీ పారిశ్రామిక దేశరూపమే మారి యాంగ్లదేశ (Great Britain) నేతగాండ్రు అవసరమునకై ముడిసరకు నుత్పత్తిజేయు కృషిక దేశమైపోవును."

ఈ విధముగా దీనికి ముందు సుమారు 50 సంవత్సరములకై యీ లేఖయందు నీతివ్యాఖ్య చేయబడినది. ప్రథమావతరణమున జెప్పబడినట్లన్ని పరిశ్రమలు నశించుటయే దీని పరిణామమైనది.

వంగదేశమునందు మీర్ ఖాసిము నోడించియు కర్నాటక నవాబగు మహమ్మదాలీ మూర్ఖతవల్లను 1802 వ సంవత్సరమునకే వంగదేశమునందును మద్రాసురాజధానియందును అధికారాంశము కంపెనీవారు హస్తగత మొనర్చుకొనిరి. వంగదేశమున నేతగాండ్రు కావాసములగు ప్రదేశములనెల్ల కంపెనీవారాక్రమించుకొని ధ్వంసమొనర్చిరి. 1794 లో నింగ్లండునుంచి మనదేశమునకు వచ్చు వస్తువుల ఖరీదు 150 పౌనులైయుండగా 1813 లో 108000 పౌనులగుటయే పైనచెప్పబడిన నీతికి పరిణామమైనది.

ఈ సందర్భమునందే కంపెనీకి క్రొత్తపట్టా యివ్వబడి హిందూదేశపు ఏర్పాట్లు పరీక్షింపబడెను. ఆ పరీక్షలో గ్రహణయోగ్యములగు విషయములెన్నో తెలిసెను. "గ్రిమ్మర్ట్సు" అను నొక మహాశయుడు ప్రథమమున కంపెనీలో నౌకరుగ నుండెను. అతడీప్రకారము నుడివియున్నాడు. "నెలస్లీప్రభువు రోహిలఖండమునం దుత్సవముజరిపెయు హరిద్వారమున కుంభోత్సవము జరుగుచుండగా రెసిడెంటునంపియు విదేశసరకులు హిందూదేశమున సులభముగా నమ్మకము జరుగుటకై ప్రయత్నము జేసెను."

"జాన్ రెకింగు" అను నొక వ్యాపారితో జరిగిన ప్రశ్నోత్తరములనుబట్టి బ్రిటిషువస్తువుల ప్రోత్సహించుటకై దేశీయసరకులపై పన్ను విధింపవలెనని నిర్ధారణయగుచున్నది.

ఈస్టు యిండియా హౌసునందమ్మబడు గుడ్డలపై ఖరీదుననుసరించి పన్ను తీసికొనబడుచున్నది. క్యాలికోమీద 100కి 3 పౌ 6 షి 8 పె, పన్ను. అది దేశమునందే వ్యయపరచుటకగుచో 100కి 68 పౌ 6 షి. 8 పె, పన్ను గ్రహింపబడుచున్నది.

మిల్లుబట్టలపై నూటికి 10 రాబడిపన్ను తీసికొనబడుచున్నది. దేశమునందు ఖర్చగుటకగునెడల 100కి 27 పౌ 6 షి. 8 పె, పన్ను.

ఈసారి పార్లమెంటు సమావేశమున నూటికి 20 పన్ను వృద్ధిచేయబడినది. అనగా నిప్పటినుంచియు క్యాలికోమీద 100కి 78 పౌ 6 షి 8 పె, ను; మిల్లుగుడ్డలమీద 31 పౌ 6 షి 8 పె, ను; పన్ను విధింపబడినది. హిందూదేశమునుండి యింగ్లండునకుపోవు సరకుల నిరోధించుటకై యెన్నేని దుర్భర మగు పన్ను లింగ్లండునందు విధింపబడినవి.

దీనికి 10 సంవత్సరముల తరువాత నొక యనుభవజ్ఞు డగు నాంగ్లేయుడిట్లు వ్రాసెను. "ఈ పన్నులప్రభావము భారతవర్షమును కృషికదేశముగా చేయుచున్నది."

దీనికి విరుద్ధముగా ప్రసిద్ధ చరిత్రకారుడగు విల్సను ఒక చిరస్మరణీయమగు విషయమును ప్రకటించెను. ఈ విష యమనేకచోట్ల ప్రమాణముగా నుదహరింపబడినదిగాని యిది నిరతమును నవీనముగనే గాన్పించుచుండును.

1813 వ సంవత్సరమున చేయబడిన పరీక్షయందు హిందూదేశపు నూలు, పట్టుసరకు లింగ్లండుసరకులతో పోటీ చేసినయెడల నాంగ్లదేశపు బజారులలో నూటికి 50 లేక 60 తక్కువఖరీదున కమ్ముటకు యోగ్యముగనున్నవని తేలినది. ఇందుచే హిందూదేశపు సరకులపై నూటికి 60 లేక 80 వరకు పన్నుల హెచ్చించి యింగ్లండుసరకుల రక్షించుకొనిరి. ఒకవేళ నిట్లు గావింపకుండినయెడల "పేంజలీ" "మాంచెస్టరు" మిల్లులు ప్రారంభముననే కట్టివేయబడి యుండెడివి. ఒకవేళ

పిమ్మట నవి పనిచేయకూడదా యనునది వ్యాపారాత్మక విష యము. హిందూదేశ పరిశ్రమలు నశించుటవలననే యీ మిల్లులు స్థిరపడి పనిచేయగలిగినవి. హిందూదేశము స్వతంత్రముకలదగుచో విదేశ సరకులపై పన్ను విధించి తన పరిశ్రమల సంరక్షించుకొని యుండెడిది. స్వీయసంరక్షణార్థము దానికీమాత్రపు స్వతంత్రమైన లేకుండుటకు పరాధీనతయే కారణము. విదేశ సరకు లేవిధమగు పన్నును లేకుండగనే హిందూదేశమున నింపబడినవి. పరదేశ వ్యాపారులు న్యాయరీతి నీదేశపరిశ్రమలతో పోటీ చేయజాలక నన్యాయబలము నుపయోగించి వాటిని పాడుజేసిరి.

ఇన్ని యడ్డుబాట్లున్న మీదటగూడ హిందూదేశము నందుత్పత్తియగు సరకుయొక్క యేర్పాటును కంపెని చాల సులభముగ చేసికొనుచుండెను. ఈ సరకులు సాధ్యమైనంత వరకు దురంతములు జరిపియు యిష్టమువచ్చిన మరతులప్రకారము అనుకూలమగు ధరపై తీసికొనబడుచుండెడివి. యూరపుఖండమునందమ్ముడుకొరకై హిందూదేశము నుండి యింగ్లండునకు పంపబడు వస్తువుల వాడుట నింగ్లండునందు నిరోధింతురు. కాని యా వస్తువులపై లాభము రాబట్టుకొనుటలో వారికేయభ్యంతరమును లేదు కంపెనీవారివద్దనుండి సొమ్ము పుచ్చుకొన్న యే పారిశ్రామికుడును తన సరకును గాని, పరిశ్రమనుగాని యితరుల కెవ్వరికిని అమ్మకూడదను కఠిననియమమేర్పరుపబడెను. నియమానుసారముగ తానులను

తయారుచేసి యివ్వని సాలెవానిపై ప్రతియొకతానుధరమీాదను నూటికి 35 అపరాధశుల్కము వసూలు చేయబడుచుండెను. ఇందువల్ల నెక్కుడు దురంతములు అపరాధములు జరుగుచుండుటచే వానిని సమయించుకొరకై ప్రత్యేకచట్టముల నొనర్ప నావశ్యకత కలిగెను.

హిందూదేశమున బ్రిటిషుసరకు అమ్మకమెట్లభివృద్ధియగునను విషయనిర్ధారణకొరకే 1813 వ సంవత్సరమున పరీక్ష చేయబడెను. నెపోలియను బోనాపార్టు యూరపు ఓడరేవులనుండి బ్రిటిషువస్తువుల త్రిప్పివేసినందున నింగ్లండులోని కార్ఖానాదారులకును, వ్యాపారులకును చాల కష్టములు సంభవించెను. ఆ త్రిప్పివేయబడిన సరకుల అమ్మకమునకై వారికొక వర్తకస్థాన మవసరమయ్యెను. అందుచే కంపెనీవ్యాపారము నిరాటంకముగ సాగుటకొరకై 1813 వ సంవత్సరమున యివ్వబడిన పట్టా రద్దుచేయవలసివచ్చెను. నాటినుండియు ప్రతి ఆంగ్లేయవ్యాపారునకును భారతదేశమునందు వర్తకము చేసికొన స్వాతంత్ర్యము కలిగెను.

ఈ హానికరమగు నీతిపరిణామమువల్ల నెన్నో పరిశ్రమలును వృత్తులును నశించి జనులకు కూడు కరవయ్యెను. దీని సంబంధమున నాసనుయపు పారిశ్రామిక వర్ణనలను చూడనగును. దేశమునందెల్లెడలను రాట్నములును, మగ్గములును చాల ప్రచారముననుండెను. కీర్తిశేషులగు రమేశచంద్ర దత్తుగారిట్లు వ్రాయుచున్నారు. "హైందవ యౌవ్వన నారీమ

ములలో సగముమంది దారమునువడకి తమ కుటుంబాదాయ మును పెంపొందింపజేసెడివారు. ఇందతిశయోక్తి యినుమంతయు లేదు." 19 వ శతాబ్దారంభమున కోర్టు ఆఫ్ డైరెక్టర్సు (Court of directors) నేతుకీతనగ మధ్యస్థంబగు భారతవర్ష పారిశ్రామికస్థితిని పరీక్షించిరి. దానియందిక్రింద వ్రాయబడిన వృత్తాంతము లభించును.

పాట్నా— జిల్లాజనసంఖ్య సుమారు 33 లక్షలు. ఇచట 3 లక్షల 30 వేలమంది స్త్రీలు నూలువడకుచున్నారు. ఈలెక్క డాక్టరు బుకానన్ వేసియున్నాడు. దుప్పట్లను, పలుచని గుడ్డలను తయారుచేయు 750 మగ్గములున్నవి. వాటిమీద ప్రతివర్షమును 5 లక్షల 40 వేల రూపాయల గుడ్డ తయారగుచున్నది. ఖద్దరునేయు మగ్గము లసంఖ్యాకములు. ప్రతిసంవత్సరమును 2 లక్షల 40 వేల రూపాయల ఖద్దరుగుడ్డ తయారగుచున్నది. పట్టుమగ్గములు తక్కువగానున్నను ప్రతివత్సరమును 4 లక్షల 25 వేల రూపాయల పట్టుగుడ్డ తయారగుచున్నది.

శాహాబాదు— ఈ జిల్లాలో 14 లక్షల జనసంఖ్య కలదు. ఇచట 1 లక్ష 60 వేలమంది స్త్రీలు నూలువడకుచున్నారు. 7050 మగ్గములు పనిచేయుచున్నవి. 7025 నేతగాండ్ర గృహములున్నవి. ఇచటకూడ పట్టుపని తక్కువ.

భాగల్పూరు— ఈ జిల్లాలో సుమారు 20 లక్షల జనులున్నారు. 1 లక్ష 60 వేలమంది స్త్రీలు నూలువడకు

చున్నారు. పట్టు, పట్టుబట్టలు, తయారగుచున్నవి. 3275 పట్టు మగ్గములు పనిచేయుచున్నవి. 7229 నూలుమగ్గములున్నవి.

గోరఖ్‌పూరు — జిల్లాజనసంఖ్య సుమారు 23 లక్షలు 175000 మంది స్త్రీలు నూలువడకుచున్నారు. 6114 మగ్గములు పనిచేయుచున్నవి. ఇచట నద్దకపుబట్టలు, కంబళ్ళు తయారగుచున్నవి.

దినాజ్‌పూరు — ఈ జిల్లాలో 30 లక్షల జనులున్నారు. ఇచటి నూలువడకువారి సంఖ్య దొరకుటలేదు. కాని 2 లక్షల 50 వేల రూపాయల ప్రత్తి ప్రతిసంవత్సరము వడకబడుచున్నది. 4 వేల మగ్గములు పనిచేయుచున్నవి. ఇచట పట్టు పడుగు, నూలు పేకగల మాలాజిల్లాగుడ్డ తయారగుచున్నది. 800 మగ్గములు ముదుగుబట్టలను తయారుచేయుచున్నవి. 500 యిండ్లవారు కేవలము పట్టుపని చేయుచున్నారు. ప్రతివత్సరమును 16 లక్షల రూపాయల విలువగల నూలుబట్టలు తయారగుచున్నవి. హిందువులలో చాలమంది నిమ్నజాతులవారి యిండ్లయందు మగ్గములున్నవి. స్త్రీలలో నధికాంశము నూలువడకుచున్నారు.

పూర్ణియా — ఈ జిల్లాలో 29 లక్షలమంది జనులున్నారు. నూలు వడకువారిసంఖ్య జాడ తెలియకపోయినను వడకువారుమాత్రము చాలమంది కలరని డాక్టరు బుకానన్ గారు చెప్పుచున్నారు. 3 లక్షల రూపాయల ప్రత్తి వడక

బడుచున్నది. 12 లక్షల రూపాయల విలువగల దారము తయారగుచున్నది. 200 మగ్గములు కేవలము పట్టునేతకై యుండెను. పట్టును, నూలును కలిపినేయు నేతగాండ్రు దినాజ్‌పురముతో సమానముగానుండిరి. ముతకఖద్దరునేయు మగ్గములు సుమారు 10000 వున్నవి. సన్ననూలుమగ్గములు 3500 వున్నవి. ఇవికాక జంపఖానాలు, కంబళ్ళు తయారగుచున్నవి. రంగపూరు, అస్సాముజిల్లాల వర్ణనవివరము లేమియు లేవు.

ఈ విషయము కీ. శే. రమేశచంద్రదత్తుగారి పుస్తకమునుండి యెత్తి వ్రాయబడినది. ముఖ్యమైన పరదేశీయుల వర్ణనలనుండి కొన్ని పట్టణములయొక్కయు జిల్లాలయొక్కయు స్థితిగతుల నిచట సంక్షిప్తముగా నెత్తి చూపుచున్నాను. 1757 వ సంవత్సరమున క్లైవు మూర్షిదాబాదునకు వచ్చినపుడు దానినిగురించి యతడిట్లు వ్రాసెను.

"ఈ పట్టణము లండనునగరముతో సమానమగు వైశాల్యమును జనసంఖ్యయు కలిగియున్నది. ధనధాన్య సమృద్ధి కలది. లండను నగరమునకును దీనికిని గల భేదమెద్దియన లండనులో ప్రత్యేకవ్యక్తియొక్క దామాషా ఆదాయంకంటె మూర్షిదాబాదునందలి ప్రత్యేకమనుష్యుని దామాషా యెక్కువగానున్నది.

ఈవిభవాతిశయమునకు దాని వ్యాపారమే కారణము. హిందూదేశమునందుత్పత్తియై యితరదేశములకు పంపబడు

ముడిపట్టుగాని పట్టుసరకులుగాని, 4/5 (ఐదింట నాలుగువంతులు) 'రాజపరిపాలన'యే వుత్పత్తి చేయుచున్నది."

వాల్టరుహేమిల్టను యిట్లు వ్రాయుచున్నాడు. "పట్టుసరకులకై కాసిమ్‌బజారు చాలకాలమునుండి ప్రసిద్ధికెక్కియున్నది. ఇచటి మేజోళ్ళు బెంగాలునందంతటను పేరొందినవి. ఇచటి జనులు జంపఖానాలను తయారుచేయుటలోను యితరపనులందును పట్టునధికముగా నుపయోగించుచున్నారు. మిగిలినపట్టు హిందూదేశములోని యితరభాగములకును యూరపుఖండమునకును పంపబడుచున్నది. ప్రపంచమున చీనాదేశముతరువాత పట్టు నుత్పత్తిజేసి పట్టుసరకులను తయారుజేయు దేశము హిందూదేశమే!"

మూర్షిదాబాదు సమీపమున పట్టువ్యాపారము బాగుగానుండెను. కలకత్తాప్రాంతమున తయారగు నద్దకపుబట్టలవంటివి యూరపునందుకూడ తయారగుట యసంభవమైయుండెను.

"టిపరా" జిల్లా నేతపని యత్యద్భుతమైనది. ఈ జిల్లాలోని ముదుగునూలు గుడ్డ ప్రపంచవిఖ్యాతి నొంది యున్నది. మిక్కిలి సుందరమై మన్నికగల యీ గుడ్డను వర్తకసంఘములును, స్వతంత్రవ్యాపారులును పరదేశములకు పంపుచుండిరి.

టిపరాజిల్లాలోని లక్ష్మీపురము, జగదీయా, కాలిందా, అను పట్టణములు బట్టలకై మిక్కిలి ప్రసిద్ధములు. కాని

ఢక్కాలో తయారగు సన్నని వస్త్రములముందు పైయన్ని రకములును వెలవెల పోవుచుండెడివి. హేమిల్టను తన పుస్తకమునందు దీనిని బాగుగా వర్ణించియున్నాడు. ఈ సన్నని వస్త్రనిర్మాణమున కుపయోగపడు ప్రత్తి ఢక్కాజిల్లాలోనే తయారగుచుండెను. ఈ ప్రత్తి ఫూతీ, నరమా, వైరాయిల్ అను మూడురకములుగా నుండెను. ఇవి సంవత్సరమునకు రెండుపంటలు పండుచుండెను. మొదటిపంట ఏప్రిలు నెలయందును రెండవది సెప్టెంబరు నెలయందును కోయబడుచుండెను. ఈ ప్రత్తిమొక్క లొకసంవత్సరమువరకుండి 5 అడుగులకు పైగా పెరుగుచుండెను. "గారో" "టిపరా" జిల్లాల కొండలమీద భోగ్ అను ప్రత్తి వుత్పత్తియగుచుండెను. ఈ ప్రత్తి ముతకపనులం దుపయోగపడుచుండెను. 18 యేండ్లు మొదలు 30 యేండ్ల వరకు వయస్సుగల స్త్రీలు పలుచని వస్త్రములకొరకుకూడ నీ ప్రత్తినుండి నూలు వడకుచుండిరి. ఈ జిల్లాలోని సోనార్గీ, కపాసియా, టోక్, జంగల్‌బారీ గ్రామము లుత్తరీయవిభాగములో ప్రత్తి పండించుటకు ప్రశస్తములైనవి. నూర్జహానుసమయమునుండియు పలుచని ఢక్కా వస్త్రములు మిక్కిలి ప్రసిద్ధినొందినవి. 1839 వ సంవత్సరము వరకు బాగుగా నూలువడకువారు తుంముదూది పింజనుండి 7000 గజముల నూలు వడికెడివారు. అనగా నాలుగుమైళ్ళ పొడవుగల నూలు వడికెడివారు. డాక్టరు "యీరే" అను గ్రంథకారుడు 1836 వ సంవత్సరమున తాను ప్రకటించిన గ్రంథమున ఢక్కాలో తయారగు నూలుతోను వస్తువులతోను

యూరపుఖండముగూడ పోటీచేయలేదని వ్రాసెను. ఇంగ్లండు నందుత్పత్తియగు సన్నని నూలుకంటె యీనూలు (అనగా ఢక్కాలో తయారగునూలు) యింతసన్నగా యెట్లు వడకబడు చున్నదో తెలియకున్నదని ఒక శ్రోత్రపరీక్షకుడు నుడివెను.

వడుకుపని, నేతపని, తరువాత అద్దకపుపని యగ్రస్థానము వహించియున్నది. ఈ విషయమున డాక్టరు హైలరుఅనునతడు 1839 వ సంవత్సరమున తన పుస్తకమునందు ఢక్కాను వర్ణించుచు యీ విధముగా వ్రాసియున్నాడు.

"ఇచట నద్దకపుపని బాగుగా జరుగుచున్నది. వడకు నేత పరిశ్రమలలో హిందువు లద్వితీయులైనట్లు మహమ్మదీయు లద్దకపుపనియందు నిపుణులు."

ఈ చరిత్రకారుడే తిరిగి యిట్లు చెప్పియున్నాడు. "ఢక్కా-ఫ్యాక్టరీయందు కంపెనీవారు పలుచని వస్త్రములకై 22 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టియుండిరి. 1787 వ సంవత్సరమున మి. డె. కలెక్టరుగారి జిల్లావ్యాపారమొక కోటి రూపాయలవరకున్నదని అంచనావేసిరి. ఆ యంచనాయందు 30, 40 లక్షల రూపాయలు యూరపునకు వలయు గుడ్డ పంపుటకై యివ్వబడినవై యుండెను. యూరపుదేశ బజారులకు పంపుటకై తయారుగనున్న మొత్తం గుడ్డలఖరీదు 1807 వ సంవత్సరమున రు 861818-8-5 ఐయుండగా 1810 లో తగ్గి 338114 రూపాయలయ్యెను. 1817 వ సంవత్సరమున యూర

శ్రీ వేమన గ్రంథాలయము,
వేల్పూరు.

పునకు గుడ్డలనంపు కమీషనువ్యాపారస్థుల కొట్లు మూయబ డినప్పటినుంచియు యూరపునకు గుడ్డలు వెళ్ళుట ఆగిపో యెను.

1840 వ సంవత్సరమున కమెటీయందుసాక్ష్యమిచ్చుచు సర్ ఛార్లెసు ట్రివెల్యన్ యిట్లు చెప్పియున్నాడు.

"వంగదేశమునందు సుందరమగు పట్టువంటి ప్రత్తి యుత్పత్తి యగుచుండెడిది. దానినుంచియే పలుచని ఢక్కావస్త్ర ములు తయారగుచుండెను. ఇపుడాప్రత్తి చూతమన్నను కాన్పింపకున్నది. ఢక్కాజనసంఖ్య 1 లక్ష 50 వేలనుండి తగ్గి యిపుడు 30, 40 వేలుమాత్రమున్నది. ఐనను అడవి భయము మలేరియారోగభయము పెరిగిపోవుచున్నది. ఇపుడ చట కేవలము ముతకఖద్దరుమాత్రము తయారగుచున్నది. అచటి బీదజనులుకూడ విదేశీవస్త్రముల నుపయోగించుచు న్నారు. ఒకప్పుడు స్వర్ణనిధియై హిందూదేశపు మాంచెస్టరన దగిన ఢక్కా యిపుడు కేవలమొక చిన్నగ్రామముగానున్నది. దానికొదవిన యాపత్తు నుడువ నయోగ్యమైనది.

దక్షిణదేశ నేతపరిశ్రమల వివరములు తృప్తికరముగ లభించుటలేదు. బెంగుళూరు, మైసూరు, మలబారు మొదలగు ప్రాంతములలో రాట్నములయొక్కయు మగ్గములయొక్కయు ప్రచారముండెనని తెలియవచ్చుచున్నది. మహమ్మదాలీ మూర్ఖతవల్ల నాంగ్లేయులు కర్ణాటకమును పీల్చి పిప్పిచేసిరని

కీ. శే. రమేశచంద్ర దత్తుగారు వ్రాయుచున్నారు. మాంట్ గోమరీమార్టిన్ 1832 వ సంవత్సరపు పరీక్షతరువాత బ్రిటిషు పారిశ్రామిక రాజనీతియొక్క ఐదుసంవత్సరముల నిర్ణయము నందీ క్రిందివిధముగ వ్రాయుచున్నాడు.

"ప్రభుత్వమువారు డాక్టరు బుకానన్‌గారి రిపోర్టును తయారుగావించిరి. దాని పరిణామస్వరూపముగా నింగ్లండు నందుగాని హిందూదేశమునందుగాని మన నీచ, లోభ, స్వార్థాంధతలచే దుస్థితినందిన జనుల యభివృద్ధికై యేమైన ప్రయత్నములు జరిగినవా? యేమాత్రమును జరుగలేదు. విదేశ వ్యాపారుల హానికరమగు స్వార్థనీతికి లోనై భాగ్యహీనులను మరింత దరిద్రులుగా చేయు నుపాయమూహించుటలో మన మావంతయు కొఱంతచేయలేదు. ఈ రిపోర్టువల్ల నెంతమంది నేత మొదలగు పరిశ్రమలవల్ల జీవించెడివారో తెలియుచున్నది. కాని అనియమిత వ్యాపారమను నెపమున యింగ్లండు లాంకషైరు, యార్కుషైరు, గ్లాస్కో మిల్లుల సరకులు భారతీయుల మెడకంటగట్టెను. బెంగాలు, బీహారు, ప్రాంతములందుత్పత్తియైన హస్తపరిశ్రమానైపుణ్యతను తెలుపు నత్యంత సుందరమగు వస్త్రములు భరింపలేని పన్నులు పైబడుటచే తయారగుటాగిపోయినవి."

హృదయావేదనను కలిగించు యీ విధమగు విషయములతో నేను పాఠకుల మానసము నొప్పింపను. కేవలము కే విషయము చెప్పి యుత్తేజనకరమగు నీ చరిత్రను ముగింప

నెంచుచున్నాను. 1840 వ సంవత్సరమునుంచి విదేశవస్తువు లతో మనపోటీ లేకపోయినను మిగిలియున్న పరిశ్రమలను పాడుచేయుటకు పన్ను విధింపబడియుండెను. మిస్టరు మిల్ విలే (ఈస్టుయిండియా కంపెనీమంత్రి) యిట్లు చెప్పెను.

హిందూదేశమున కింగ్లండు యోడలమీద వచ్చు పట్టుసరకులకును నూలుసరకులకును నూటికి 3½ ను వున్నిసర కుల నూటికి 2 ను పన్ను విధింపబడుచున్నది. కాని హిందూదేశమునుండి యింగ్లండునకుపోవు నూలుసరకులమీద నూటికి 10ను పట్టుసరకులమీద నూటికి 20ను వున్నిసరకులపై నూటికి 30 ను పన్ను విధింపబడుచున్నది. నూలుసరకులు హిందూదేశమునుండి యింగ్లండునకు పోకుండ నాపివేయబడి నవి. ఇందుచే ప్రతివత్సరమును 93 లక్షల రతేలుల (ఒక నాణ్యప్రమాణము) ప్రత్తి హిందూదేశమునుండి యింగ్లండు నకు వెళ్ళుచుండెను. 1838 వ సంవత్సరమునకు ప్రత్తి మొగు మతి పెరిగి 4 కోట్ల 93 లక్షల రతేలులైనది.

యేమి? అపుడింగ్లండుసరకులు దేశీయసరకులను పడ ద్రోసెననియే చెప్పబడునుగాదా?

అవును నిశ్చయముగా.

యెప్పటినుంచి?

ముఖ్యముగా 1814 వ సంవత్సరమునుంచి.

(ఇంతటితో ప్రశ్నకారునికి తృప్తియొదవనందున నతడిట్లు తిరిగి యడుగుచున్నాడు)

"బ్రిటిషుసరకులు హిందూదేశము బట్టలకొరకుకూడ తనపై యాధారపడవలసినంత వ్యాప్తికి వచ్చినవా?"

"అవును. నేనట్లే తలచుచున్నాను."

"అపు డేవిధముగా వస్తువుల యుత్పత్తి తగ్గినదో నావిధముగా ముడిసరకుల వుత్పత్తి వృద్ధిచెంది యుండునుగదా?"

"తప్పక వృద్ధిచెందియుండును. కాని యెంతవృద్ధియైనదియు చెప్పజాలను."

ఈ విధముగా నిస్సారమగు దేశమును పరీక్షచేయించి యిది నిస్సారమైనదని గ్రహించి సంతోషించిరి.

మన రాట్నపరిశ్రమ బొత్తిగా నశించినను యితరపరిశ్రమలు పూర్తిగా నశించియుండలేదు. 1840 వ సంవత్సరమునకు తరువాతకూడ మంచినేతగాండ్రు స్వదేశీనూలుతోను విదేశీనూలుతోను రకరకములగు గుడ్డలు తయారుచేయుచుండిరి. ఇదిచూచి వాటిని నాశనముచేయుటకు మిగిలిన ప్రయత్నములన్నియు చేయబడెను. మిస్టర్ కీథ్ దానిని వర్ణించి నీతిసంబంధమున వ్యాఖ్యకూడ వ్రాసెను.

"హిందూదేశసరకుల దీసికొనుట కిష్టపడని యింగ్లండు నకు హిందూదేశ పరిశ్రమల విధానములను గ్రహించుట యందు సిగ్గులేకపోయెను." 1848 వ సంవత్సరమున మిస్టర్ కీథ్ పాయోనియర్ పత్రికలో నొక వ్యాసమునందట్లు వ్రాసెను.

"వ్యాపారరహస్యము హృదయమున దాచబడియుండు నను విషయ మందరకు తెలియును. ఆంగ్లేయులెవరికిని తమ వ్యాపారరహస్యము నెరిగింపరు. కాని పాపము భారతీయులు ప్రత్తి సాఫుచేయుట, రంగువేయుట మొదలగు వ్యాపారరహస్యములు మాంచెస్టరునకు బలవంతముగా చెప్పవలసినవారైరి. ఇండియా హౌసుతరపున నొక బహుమూల్య పుస్తకము తయారుచేయబడెను. దానిద్వారా హిందూదేశపు బీదలనేక కోట్ల రూపాయలు మాంచెస్టరు నిర్మాణమునకై యిచ్చిరి. ఆపుస్తకపుప్రతులు వ్యాపారసంస్థల కుచితముగా నివ్వబడెను. అచ్చునకగు ఖర్చంతయు హైందవులే భరింపవలసినవారైరి."

హిందూదేశపు సరకులు తమవద్దకు రాకుండ నాటంక పరచి యీదేశపు పరిశ్రమావిధానములను సంగ్రహించి పాశ్చాత్యులు వీని ననుకరించుచున్నారని పై సంగతులవల్ల బోధపడగలదు.

1840 వ సంవత్సరమునకు తరువాత జరిగిన చరిత్ర నిచట వ్రాయనవసరములేదు. హిందూదేశమునందుకూడ

యంత్రములేర్పాటుచేయబడినవి. వాటినిగూడ పోటీలోనికి దిగకుండ చేయుటకు వలయు ప్రయత్నములు నేటివరకును జరుగుచున్నవి. కాని యీ యంత్రములవల్ల బీదలకు కలిగిన యపారనష్టమునుగురించి యాలోచించువారెవరును లేకున్నారు. ఇచట వ్యాపార రాజకీయ విషయములుమాత్రమే చర్చింపబడవలెను. కాన హృదయవిదారకములగు నన్యవిషయముల చర్చించుటకిది యదనుకాదు. రత్నగర్భయని పేరుగాంచిన భారతదేశము నేడు కడుంగడు బీదయైనది. ఈశ్వరునికృపవల్ల మృతప్రాయమగు నీ దేశమునకు పునర్జీవిత యాశాకిరణములు కాన్పించుచున్నవి. యే పాపమునందనభిజ్ఞతచే యిచ్ఛావిరుద్ధముగ హిందూదేశము పాల్గొనెనో యాపాపపు ప్రాయశ్చిత్తముగ నేడది సకలనష్టముల ననుభవించుచున్నది. హిందూదేశము తన పాపవిముక్తికని యితరుల పాపమును తుడిచివేయుటకును స్వదేశీవ్రతధారణమొనర్చి స్వయముగ తయారొనర్చిన గుడ్డనే ధరింప నిశ్చయించినది. విదేశీయుల దండించుటకే యీ స్వదేశీవ్రత మవలంపబడినట్లు చెప్పుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. త్రాగుబోతు త్రాగుడుమానిన యెడల నది దుకాణదారుని దండించుటవంటిదే యగును. వేశ్య తన జారత్వమును విడనాడిన నది వేశ్యావృత్తికి హానికరమగునుకదా? ఇటులనే హిందూదేశము స్వదేశవ్రతమును స్వీకరించుట విదేశీయుల దండించుటకాదా?

ఇపుడు ప్రారంభమున చేయబడిన సంవాదముయొక్క యంతిమవిషయమునకు రండు. మిస్టర్ బ్రికల్‌హర్టు యిట్లనెను—"ఇచట వస్తువుల నుత్పత్తిచేయుట నాపివేసినచో జనులు తిరిగి వ్యవసాయవృత్తి నవలంబింతురా? లేదు. కాని స్వయముగ చేసికొన్న యస్వాభావికతకిది పరిణామము. ఇంగ్లండు బుద్ధిపూర్వకముగా తాను చేసిన పాపమునకు ప్రాయశ్చిత్తము చేసికొనవలెను. ఒకవేళ నది సంతోషపూర్వకముగా చేసికొననియెడల విధిలేక విచారముతోనైనను చేసికొనవలయును."

ఇంగ్లండు ప్రాయశ్చిత్తము చేసికొన్నను లేకున్నను మనమిపుడు ప్రాయశ్చిత్తము చేసికొననిదే మన వుద్ధరణ కాజాలదు. ఎందుచేతనన మనలో ననేకమందికి విదేశవస్త్రముల నుపయోగించు దురలవాటేర్పడినది. వారు విదేశవస్తు వ్యాపారమున నిమగ్నులై యున్నారు. విదేశవస్తు పోషకుడగు ఒక వర్తకశ్రేష్ఠుడు గాంధిగారివద్దకు వచ్చెను. అతడిట్లు చెప్పుచుండెడివాడు:— "వందలకొలది సంవత్సరములనుంచి యూరపియనులతో వ్యాపారముచేయుచు యిపుడు వారితో విశ్వాసఘాతుక మెట్లొనర్పగలము." ఈ విధముగ మన దేశీయులు తలపోయునంతవరకు దేశదుర్దశ తొలగజాలదు. శతాబ్దముల తరబడిగ నజ్ఞాతమనస్కులమై మన మొనర్చిన విషపానమువల్ల మన వివేకమును, శక్తియును నశించినవని తెలిసికొనవలెను. నేడీ విషపరిత్యాగమునే విశ్వాసఘాతుక మొనర్చుటగా నెంచుచున్నాము. 80 సంవత్సరములక్రిందట చరి

తరిను మరువక ధ్యానించుచు తిరిగి మనుష్యత్వము నందదల చినయెడల విదేశవస్తువుల నుపయోగించి మనము మన దేశ మున కెంత యపకార మొనర్చుచున్నామో తెలిసికొనుడు.

అనుబంధము.

భారత జాతీయ మహాసభ. 3

మనుష్య జీవితచరిత్ర సంవత్సరములపై నాధారపడి యుండునట్లు జాతీయజీవనేతిహాసము శతాబ్దములపై నాధారపడియుండును. ఒకానొక శతాబ్దముయొక్క చరిత్ర ప్రాముఖ్యత ఆ శతాబ్దమున నారంభమైన వుద్యమోత్కృష్టతనుబట్టి యేర్పడును.

ఈ యిరువదియవ శతాబ్దమున బయల్వెడలిన వుద్యమములందెల్ల నగ్రస్థానమువహించి పురాతన భారతీయాధ్యాత్మిక పటిమను, నూతన జాతీయతాశక్తిని ప్రపంచమునకు కెరుకపరచినది సత్యాగ్రహోద్యమము. ఇది యావద్విశ్వమునకొక దివ్యతమ నూతనశాంతి సందేశము నందిచ్చెను.

పురుషోత్తముడగు గాంధిమహాత్ముని యాధ్వర్యమున భారతజాతీయ మహాసభచే నీ యుద్యమము కొనసాగింపబడినది. ప్రపంచచరిత్రయందు మున్నెన్నడును కని విని యెరుంగని యీ యద్భుత మహిమాతిశయోద్యమము సువర్ణాక్షరముల లిఖింపబడదగి యున్నది. ఏదేని యొక విషయమును తెలుపబూనినపుడు దాని పూర్వాపరముల నొకింత చర్చించుట త్యావశ్యకము. వెనుకటి ప్రకరణములలో భారతజాతీయ మహాసభ యేసందర్భమున యే యాదర్శముతో నేర్పడి

నదియు తెలిసికొనుటేగాక సహాయ నిరాకరణమువరకు గల సంక్షిప్తచరిత్రను చదువుకుంటిమి. ఇపుడటుపిమ్మట జరిగిన కార్యక్రమమును గురించియు సత్యాగ్రహోద్యమ ప్రభావమును గూర్చియు నీ చిన్నవ్యాసమున తెలిసికొందము.

భారత జాతీయోద్యమాదర్శమునందు కొన్ని మార్పులుజరుగు టత్యావశ్యకమని తలంచి కీ. శే. దేశబంధు చిత్తరంజనదాసుగారు మోతీలాలు నెహ్రూగారి తోడ్పాటుతో స్వరాజ్యపక్షము నొండు స్థాపించిరి. జాతీయవాదులు శాసనసభలయందును, స్థానిక సంస్థలయందును సభ్యత్వమును వహించి స్వాతంత్ర్యమునకు ప్రతిబంధకారులగువారి వ్యూహములను లోలోపలనుండియే ఛేదింపదొడగిరి. ఈ రీతిని వారు జయముగాంచిరి. నిర్దిష్టమగు శాఖలకుమాత్రమే సర్వహక్కులును చెందియుండుటచే నిరుద్యోగసమస్యను పరిష్కరించి ప్రజాసౌఖ్యమునకు తోడ్పడుటలో మంత్రులయొక్క నిస్సహాయస్థితి తేటతెల్లమయ్యెను. సంస్కరణవిధానము ఫలప్రదముకాలేదు. అందువలన రాజకీయాందోళనమునకు మరింత బలము చేకూరెను.

1924 వ సంవత్సరమున ననారోగ్యస్థితియందుండుటచే మహాత్ముని జైలునుండి విడుదలగావించిరి. వారిని విడుదలజేయుటకు పూర్వమే ప్రారంభమైన హిందూమహమ్మదీయ కలహములు తదుపరి మరింత తీవ్రరూపమునుదాల్చెను. భావిభారతాదర్శమున కిదియొక దుశ్శకునముగా మహాత్మునకు

తోచెను. ఈ సందర్భమున మహాత్ము డిరువదియొక్క దిన ములు నిరాహారదీక్ష బూనెను. దేశమునందలి సర్వపక్షముల వారును సర్వమతస్థులును కలసి యొక సభ జరిపిరి. సమర్థు లగువారెల్ల రాసభకు విచ్చేసియుండిరి. అందు 1924 వ సంవ త్సరమున బెల్గాములో జరుగనున్న భారతజాతీయ మహాసభకు మహాత్ము డధ్యక్షత వహింపవలయునని యేకగ్రీవ ముగా తీర్మానింపబడెను. బెల్గాము నం దుపన్యసించుచు మహాత్ముడు అసహాయోద్యమమును తాత్కాలికముగా నాపి వేయవలయునని సూచించెను. చర్ఖా, అస్పృశ్యతానివార ణము, హిందూమహమ్మదీ యైక్యతలయందు తనకుగల విశ్వా సమును మరింత స్థిరపరచుచు పూర్వాచారపరులకును, స్వరా జ్యపార్టీవారికిని గల భిన్నాభిప్రాయములను తొలగింప నెంచెను. కీ. శే. లగు దేశబంధు దాసుగారి యధ్యక్షతను నిర్వహింపబడు స్వరాజ్యపక్షమువారి శాసనసభా ప్రవేశ తీర్మాన మాసమావేశమున బలపరుపబడెను. బెల్గాముకాంగ్రెసు ముగిసినవెంటనే గాంధిజీ దేశపర్యటనమున కారంభించి కాంగ్రెసు తీర్మానించిన విధమున నడచుకొనవలసిన దనియు, సాంఘిక రాజకీయ పునర్నిర్మాణ పద్ధతుల ననుసరింపవలెననియు జనులకు బోధింప నారంభించెను. తదుపరి నాలుగుసంవత్సరముల వరకును మహాత్ముడు ఖద్దరువిధానము, అస్పృశ్యతా నివారణములనుగూర్చియే కృషిసల్పుచు రాజకీయములందంతగా శ్రద్ధవహింపకుండెను. 1927 వ సంవత్సరములో జవ్వారిలాలుగారు మద్రాసు కాంగ్రెసున కధ్యక్షత

వహించిరి. సంపూర్ణ స్వరాజ్యమే భారతీయుల యాదర్శ
ముగా నిశ్చయింపబడెను. మహాత్ముడీ విషయమున నాదిన
ములలో నెట్టిసహకారమును చేయలేదు. కలకత్తా, లాహోరు
కరాచీ కాంగ్రెసు సభలలో కూడ సంపూర్ణ స్వరాజ్య తీర్మాన
మేకగ్రీవముగా నంగీకరింపబడెను. ప్రభుత్వమువారు భారతీ
యుల యాదర్శము నలక్ష్యముచేయుటచే మహాత్ముడు 1930
లో నుప్పుసత్యాగ్రహమును ప్రారంభించెను. బ్రిటిషు ప్రభు
త్వమువారు సర్ జాన్ సైమనుగారి నాయకత్వమున నొక
సంఘమును భారతదేశ రాజకీయ స్థితిగతులను పరిశీలించు
టకై పంపియుండిరి. అఖిలపక్షములవారును యీ విషయ
మున తమ యసమ్మతిని కనుపరచిరి. మితవాదులేనియు
నీ విషయమున సద్భావము జూపలేదు.

మదరాసులో తీర్మానింపబడిన సంపూర్ణ స్వరాజ్యాద
ర్శము నెడల మితవాదులు సానుభూతిని కనుపరుపరైరి. సైమ
నుకమిషను వ్యవహారముతో మితవాదుల భ్రమలెల్ల నమసి
పోయెను. సైమనుసంఘ మేదెసకరిగినను బహిష్కారమునే
బడయుచుండెను. దేశమునందెచ్చటజూచినను హర్తాలులే.
ఏదిశ బరికించినను నల్లజండాల యుత్సవములే. సర్. శంకరన్
నాయరుగారును మరెనిమిదిమందియు కలసి యొక సంఘ
ముగా నేర్పడి సైమనుసంఘమువారికి సాయపడిరి. సైమను
సంఘము పొందిన గౌరవమునే యీసంఘముకూడ బడసెను.
1928 లో నిండియాలో నడుగిడి సైమనుసంఘమువారు
పూనా, లాహోరు, లక్నో, ఢిల్లీ, మదరాసు, పాట్నా,

కలకత్తా మొదలగు ముఖ్య ప్రదేశములకరిగి యచ్చటచ్చట స్థితిగతులనెల్ల నవలోకించిరి. సైమన్ (Go Back) వెనుకకు దయచేయుడను ధ్వనుల కంతములేకుండెను. లజపతిరాయి గారీ సందర్భముననే నల్లజండాల యుత్సవమునకు నాయకుడై నడుపుచుండ లాటీచార్జీచేసిరి. వక్షస్థలమునందు తగిలిన దెబ్బలచే నా పంజాబుసింహము తరువాత పదునాలుగు రోజులకే పరలోకమునకేగెను.

సైమనుసంఘమువారు రెండుసంవత్సరముల కృషికి ఫలితముగా నొక నివేదికను ప్రచురించిరి. రక్షణలతో గూడిన రాష్ట్రప్రభుత్వము నొసగనగునని వారు స్థిరపరచిరి. కేంద్రప్రభుత్వవిషయమున చట్టనిర్మాతల కెట్టి హక్కులుండుటకును వారు సమ్మతింపరైరి. ఈ నివేదిక సర్వతోముఖముగా నెల్లరచే నిరసింపబడెను. 1927 వ సంవత్సరమున మితవాదులును, కాంగ్రెసువారును కలసి అఖిలపక్షములవారి సానుభూతితో నొకసభ నేర్పాటుగావించిరి. ఈ సభకే "అఖిల పక్ష మహాసభ" యనిపేరు. ఈ సభవారిచే తయారుచేయబడిన నివేదికయే "నెహ్రూనివేదిక" యన బరగెను. ఎల్లరకు నంగీకారమైన కనీసపు హక్కులుమాత్రమే యీ నివేదికయందు సూచింపబడెను. మహమ్మదీయులకు సంపూర్ణమగు సమ్మతములేకపోయినను యీ నివేదిక చాల న్యాయసమ్మతముగా నుండెను. 1928 లో జరిగిన కలకత్తా కాంగ్రెసునందీ నివేదిక నములులోనుంచు తీర్మానమును మోతీలాలు నెహ్రూగారుపపాదింపగా జవహరిలాల్, సుభాషుచంద్రబోసు వంటి

తీవ్రవాదులకు నచ్చకపోవుటచే నీ తీర్మానము వీగిపోయెను. తీవ్రవాదులకు సంపూర్ణ స్వరాజ్యమునకు కృషిచేయ నవకాశ మొసగుచు మహాత్ముడు 1929 వ సంవత్సరము 31 డిశంబరులోగా నధినివేశ స్వరాజ్య మొసంగబడునెడల బాగుండునని నుడివెను. ఇర్వినుప్రభువుగా రింగ్లాండునకేగి మాట్లాడి తిరిగి 1929 అక్టోబరు 31 వ తేదీన నిండియాకు వచ్చి బ్రిటీషువా రధినివేశ స్వరాజ్యమొసగుటకు సమ్మతించిరని వెల్లడించెను. మహాత్మునితోసహా నాయకమణులెల్లరు ప్రభుత్వమువారి నభినందించిరి. ఇర్వినుప్రభువుగారివలననే యిష్టార్థసిద్ధి యగునని యెంచి వివిధపక్షనాయకులగు గాంధిజీ, మోతీలాలు నెహ్రూ, వి.జె. పటేలు, సప్రూ, జిన్నా మున్నగువారు 23 డిశంబరు 1929 నాడు వైస్రాయిగారి భవనమున సమావేశమైరి. నాటి సమావేశ మాశల నినుమడింపజేసెను. కాని 3 గంటల చర్చపై నెల్లరకు నసంతృప్తియే కలిగెను.

లాహోరు కాంగ్రెసు.

లాహోరుకాంగ్రెసు ఆవేశపూరితమగు పరిస్థితులలో జరిగెను. అధ్యక్షులగు పండిత జవహర్లాలుగారి యుపన్యాస మతి సాహసపూరితమై సంధి కవకాశ మొసగనట్లుండెను. మహాత్ముడుసైతము పూర్ణస్వరాజ్యమే కాంగ్రెసు యొక్క గమ్యస్థానమని నిర్ణయించెను. వైస్రాయిగారి యుపన్యాసములను విమర్శించుచు మహాత్ముడు వైస్రాయిగారికిని

ప్రధానమంత్రిగారగు రామ్సే మాక్డనాల్డుగారికిని నొకతుది సందేశము నందజేసెను.

"1. తాగుడు పూర్తిగ నిషేధించుట.

2. రూపాయికి ఒకషిల్లింగు నాల్గు పెన్నీలుగ చలామణిని తగ్గించుట.

3. భూమిపన్నులను నూటికైదు రూపాయిలకు తగ్గించుట పన్నులను వృద్ధిచేయునధికారము శాసనసభలకిచ్చుట.

4. ఉప్పుపన్ను తీసివేయుట.

5. సైన్యముకొరకు చేయుచున్న దుర్వ్యయముతో వెంటనే సగము తగ్గించుట.

6. ప్రభుత్వోద్యోగుల వేతనములు సగమునకుగాని ఆదాయమునకు తగినట్లుగ ఇంకను తక్కువకుగాని తగ్గించుట.

7. విదేశవస్త్రములపైన పన్ను విధించుట.

8. భరతఖండముల తీరమునందలి నౌకావ్యాపారమును గూర్చి ప్రజాప్రతినిధులు చేసిన తీర్మాన మంగీకరించుట.

9. హత్య చేసినట్లుగాని చేయ ప్రయత్నించినట్లుగాని కోర్టు వారు తీర్మానించినవారినితప్ప తక్కిన రాజకీయ నిర్బంధితులను విడుదలచేసి ద్వీపాంతరముల నున్న వారిని రానిచ్చుట.

10. రహస్యరక్షక శాఖవారిని తీసివేయుట లేక ప్రజాప్రతినిధులకు లోబరచుట.

11. స్వసంరక్షణకొఱకు ఆయుధము లుంచుకొనుటకు ప్రజలకు అనుమతిపత్రముల నొసగుట."

వైస్రాయిగారీ షరతుల కంగీకరించినచో కాంగ్రెసు శాసనోల్లంఘనమును చేయమానును. వాక్స్వాతంత్ర్యముగల యెట్టి సభలలోనైనను పాల్గొనుటకు కాంగ్రెసు వెనుదీయదు. ప్రభుత్వమువారీ విషయమున నసమ్మతిని కనబరచుటచే శాసనోల్లంఘనము తప్పనిసరియయ్యెను.

శాసనోల్లంఘనోద్యమము.

లాహోరుకాంగ్రెసు హిందూదేశ రాజకీయ చరిత్రలో నత్యంత ప్రాముఖ్యమైనది. జాతీయమహాసభ "సంపూర్ణస్వరాజ్యమే భారతీయుల యాదర్శ" మని ప్రప్రథమమున ప్రకటించిన దిచటనే. దేశమునందంతటను జనవరి 26 వ తారీఖున చిరస్మరణీయమగు స్వాతంత్ర్యదినమును జరిపిరి. దేశమునందెల్లెడలను జాతీయపతాకమును ప్రతిష్ఠించి స్వాతంత్ర్య తీర్మానముల గావించిరి.

తదుపరి మహాత్ముడీ స్వాతంత్ర్యోద్యమమునకు నాయకుడుగా నెన్నుకొనబడెను. వైస్రాయిగారికి మహాత్ముడు కడపటి యుత్తరమును వ్రాసెను. వైస్రాయిగారి సమాధానము చాల స్వతంత్రముగను, అసంతృప్తికరముగను నుండుటచే కాంగ్రెసునకు సత్యాగ్రహము సల్పుటకంటె వేరుమార్గము లేకుండెను.

శాసనోల్లంఘనములో మొట్టమొదటివిషయ ముప్పు చట్టము నుల్లంఘించుట. (1) అవకాశమున్న తావులందెల్ల నుప్పును తయారుచేయుట. [2] పన్నులేకయే వీలున్నచోట నెల్ల నుప్పును సంగ్రహించుట. [3] ఉప్పును పంచిపెట్టుట.

సబర్మతి ఆశ్రమవాసులును, గుజరాతు విద్యాపీఠము వారును కలసి 79 మంది మొదటి వలంటీర్లు ఆశ్రమమునకు 100 మైళ్ళ దూరములోనున్న దండిగ్రామములో సముద్ర తీరమున నుప్పు తయారుచేయ సంకల్పించుకొనిరి. గాంధిజీ దండివరకును కాలినడకనే పోవ నిశ్చయించెను. రాత్రియైన చోటనెల్ల నాగుటకును, తెల్లవారినవెనుక తిరిగి ప్రయాణము సాగించుటకును నిశ్చయించుకొని 12 మార్చి 1930 వ తేదీన వుదయమూరుగంటలకు దైవప్రార్థనసలిపి యమితోత్సాహ ముతో దండియాత్రకు బయలుదేరిరి. ఆశ్రమమును దర్శింప వచ్చు జనసమూహమున కంతులేకుండెను. "చావో, జయమో" సిద్ధమని మహాత్ముడు నుడివెను. మహాత్ముని దండిమార్గమునుగూర్చి వర్ణింప శక్యముగాదు. ఇరుకెలంకుల జండాధారులగు వేనవేలు సత్యాగ్రహులు నడచుచుండ ప్రసాదములతో మంగళహారతుల చేబూని జనులానందపరవశులై వారిననుసరించుచుండిరి. మహాత్ముడు మార్గమున దగులు ప్రతి గ్రామమునందునను సత్యాగ్రహసందేశము నందిచ్చుచు సత్యాగ్రహులుగా చేరవలసినదని యెల్లరను ప్రోత్సహింప దొడగెను. "గాంధికీజై" యను ధ్వని మిన్నుముట్టుచుండెను. ఏప్రిలు 5 వ తేదీన వుదయము 6 గంటల 30 నిమిషములకు ప్రార్థనలు ముగించి వుప్పును తయారుచేసిరి. కలకత్తా, బొంబాయి మొదలగు మహానగరములందేగాక దేశమునందెల్ల

చోట్లను వేనకువేలు సత్యాగ్రహులు వుప్పు తయారుజేసిరి. వి.జె. పటేలుగారు శాసనసభాధ్యక్షతను వదలుకొని సత్యాగ్రహోద్యమములో చేరెను.

చర్ఖా, అస్పృశ్యతానివారణము లనుగూర్చి బోధించుచు, వుప్పుశాసనమును నిరోధించుడని పల్కుచు, ప్రజలకు దేశ్రికమును కలిగించు నీ తరుణమున గాంధిజీ నరెస్టుచేయుటవసరమని తలచి మహానాయకునకు తగినరీతిని సగౌరవముగా వారినరెస్టుచేసిరి. గాంధిగారి తరువాతి నాయకుడైన అబ్బాసుతయాబ్జీ గారినికూడ బంధించిరి. సరోజనీదేవి దర్శనకేగి తయాబ్జీగారిస్థాన మాక్రమించెను. జనసమ్మర్దన మెక్కువై దర్శనలో నుప్పు తయారుచేయుచుండుటచే లాటీప్రయోగముచే వారిని పోలీసులు చెదరగొట్టిరి. తరిమివేయబడినను తిరిగి తిరిగి హాజరగుచుండుట జరుగుచునే యుండెను. ఇమామ్ సాహెబుగారు, పియారిలాల్, మణిలాలుగాంధి, సరోజనిదేవి అరెస్టుకాబడిరి. ఈ సందర్భమున 290 మంది సత్యాగ్రహులు క్షతగాత్రులైరి. ఒకరు మరణించిరి. ఆనాటి వార్తాపత్రికలెల్ల పరిపాలనావిధానమును బాగుగా విమర్శించినవి.

సత్యాగ్రహము తీవ్రరూపము దాల్చినది. దానినెదుర్కొనుటకై ప్రభుత్వమువారు క్రొత్తఆర్డినెన్సుల నేర్పాటు జేసిరి. ప్రెస్ ఆర్డినెన్సు, బెంగాలుఆర్డినెన్సు, తగినంత కారణము లేకున్నను అనుమానముకలిగినంతనే యెవరినేని అరెస్టు చేయవచ్చును. పికెటు చేయరాదు. కాంగ్రెసుతీర్మానము లేవియు నెరవేరగూడదు. కాంగ్రెసుసంఘములు న్యాయ

సమ్మతములుకావని తీర్మానింపబడెను. అరెస్టులెక్కువయ్యెను. కారాగారములు చాలవయ్యెను. నూతనకారాగార నిర్మాణావశ్యకత కలిగెను. సుమారు లక్షమంది జైళ్ళలో నుంపబడిరి.

ప్రాంతము	అరెస్టయిన వారి సంఖ్య	ప్రాంతము	అరెస్టయిన వారి సంఖ్య
అజ్మీరు	150	గుజరాతు	3549
ఆంధ్ర	2878	కర్ణాటకము	1900
అస్సాము	1459	కేరళము	450
బీహారు	14251	మహారాష్ట్రము	4000
బెంగాలు	15000	పంజాబు	12000
బీరారు	1750	సింధు	724
బొంబై సిటి	4700	తమిళనాడు	2991
C.P హిందూస్థాని	2255	సంయుక్త రాష్ట్రములు	12651
C.P. మరాటీ	4500	ఉత్కళము [ఒరిస్సా]	1009

నిర్బంధితుల సంఖ్య మొత్తము 86217

అంతకంత కాందోళన హెచ్చగుచుండెను. వైస్రాయిగారు నిర్విణ్ణులైరి. ఏమిచేయుటకును తోచక యిర్వినుప్రభువు మితవాద ప్రముఖులలోనివారగు సప్రూ, జయకరులను గాంధి, మోతీలాలు, జవహరిలాలు గార్లతో మాట్లాడి రాజీ కొఱకు యత్నములు సలుపవలసినదిగా వారిని కోరెను. సప్రూ, జయకరు రాయబారముతో నొకవిధముగా సంధి

జరిగెను. రౌండు టేబిల్ (గుండ్రబల్ల) సమావేశము త్వరలో నేర్పాటు చేయబడవలెను. మహాత్ముని 11 షరతుల నంగీక రించుచు బాధ్యతాయుత పరిపాలనకు తావొసగవలెను. విదేశవస్త్ర దుకాణములవద్దను, కల్లు, బీరు, సారా దుకాణ ములవద్దను శాంతియుతముగా పికెటింగు చేయుట కనుమతింప వలెను. శాసనోల్లంఘనోద్యమ సందర్భమున సత్యాగ్రహు లపై విధింపబడిన జరిమానాలను తిరిగి యిచ్చివేయవలెను.

ఈ విధముగా శాసనోల్లంఘనోద్యమమునకు నూతన బలము చేకూరెను. ప్రభుత్వమువారు కాంగ్రెసుతో నొడంబడిక చేసుకొనవలసియున్నారని జనులెల్లరు నెంచిరి. కాంగ్రెసు బలమధికమయ్యెను.

నవంబరు 12 వ తేదీన శైంటుజేమ్సు భవనమున రౌండుటేబిల్ సమావేశము జరిగెను. చక్రవర్తిగారు మొదటిదినమున నధ్యక్షతవహించిరి. ఈ సమావేశము 9 వారములవరకు జరిగెను. మహాత్ముడింకను జైలునందేయుండెను. ప్రజాభిప్రాయమును విశదీకరించి చెప్ప సమర్థులెవరును హాజరుకాలేదు. రౌండుటేబిలు సమావేశమునకు హాజరైనవారిలో సమర్థులు లేకపోలేదు. కాని వారు పాక్షికత్వమునే ప్రదర్శించిరి. సమగ్ర భారతదేశమునుగూర్చి మాట్లాడువారొక్కరును లేరైరి. కేవలము ప్రభుత్వనౌకరులు గాకున్నను వారికే సాయమొనర్పగోరువారు కొందరుండిరి. బ్రిటిషు రాజకీయవేత్తలలో త్రిపక్షములవారి యుద్దేశ్యములును చరమసిద్ధాంతములో నేకమే. లేబరుపార్టీవారి మహిమ వాగాడంబరమునకేగాని శక్తియందుకాదు. కన్సర్వేటివులు దుర్జయులు. బెన్

మహాశయుడు 1917 వ సంవత్సరపు వాగ్దానమునకు సరియగు నధినివేశ స్వరాజ్య మీవరకే యిండియాలో నమలునందున్న దనెను. "హిందూదేశమున కింగ్లండే టృస్టీగానుండును. అని వార్యములగు నాటంకములు కలిగినప్పుడే చూచెదముగాక!" యని చర్చిలుగారనిరి. హైందవుల స్థితి విషాదకరమయ్యెను. కాంగ్రెసు సమ్మతముగాని రాజీనామా యేర్పడినను దేశమును తృప్తిపరుపలేదని వారెంచిరి. ప్రజాభిప్రాయము కాంగ్రెసునకే చెందియుండుటచే వారేమియు చేయజాలరైరి. ఏపక్షమువా రాపక్షముయొక్క హక్కులకై వివాదపడిరి. మహమ్మదీయులకు హిందువులకు, హిందువులలో నగ్రజాతివారికి నంత్యజాతివారికి సభ్యత్వసమస్యయందు సామరస్యము కుదురదయ్యెను.

ఏవిధముగజూచినను ప్రభువులకును ప్రజలకును నభిప్రాయభేదములు కలుగుచుండెను. ఎంత యత్నించినను న్యాయసమ్మతమగు రాజీనామా కాంగ్రెసుసభ్యులు లేక జరుగునట్లగుపడలేదు. ఈవిధముగా మొదటి రౌండుటేబిలు సమావేశమువలన చెప్పుకొనవలసిన ఫలమేమియు చేకూరలేదు. ఆ కారణమున ప్రభుత్వమువారికిని, భారతదేశమునుండి ప్రభుత్వమువారి కోర్కెపై దేశప్రతినిధులమని వెళ్ళిన హైందవులకును కాంగ్రెసుతో సంధిచేసుకొనవలసిన యావశ్యకత బోధపడెను.

Sowbhagya Press, Bezwada.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B113
పుస్తకం పేరు	రాజ్యాంగకరదీపిక
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	181
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	IV, 2A, 2D, 14,
లేని పేజీలు	NO
తయారు చేసినది	Sowmya
పేజీలు విడదీసినది	Sowmya
స్కాన్ చేసినది	HASEEMA
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good